

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




## తల్లిదండ్రుల చెంతకు క్షేమంగా...

బాలుడు రామయ్య ఆచూకీ లభ్యం

ఎక్స్ వేదికగా వెల్లడించిన లోకేష్

- వివరాలు 6 లో..

# సీమలో ఉద్యాన విప్లవం

- రాయలసీమ దశ దిశ మార్చేలా గ్లోబల్ హార్టికల్చర్ హబ్
- నేడు మదనపల్లెలో రూ.లక్ష కోట్లతో ప్రాజెక్టుకు శ్రీకారం
- ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు శంకుస్థాపన
- ఫ్రూట్ బౌల్‌గా మార్చేలా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు
- పాల్గొననున్న సీఎం చంద్రబాబు, కేంద్ర ఆర్థికమంత్రి
- నిర్మలా సీతారామన్, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్

3



రాయలసీమ ప్రాంతాన్ని ఫ్రూట్ బౌల్‌గా తీర్చిదిద్దేలా గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో కేంద్రమంత్రి నిర్మలా సీతా రామన్‌తో కలిసి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లు హార్టీకల్చర్ హబ్‌కు శ్రీకారం చుట్టనున్నారు. రూ.లక్ష కోట్ల వ్యయంతో మూడు దశల్లో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ఆవిష్కృతమయ్యేలా పనులు చేపట్టనున్నారు. 10 జిల్లాల పరిధి లోని మొత్తం 303 మండలాలు, 5,869 గ్రామాల్లో 201 క్లస్టర్ల ద్వారా అభివృద్ధి పనులు జరిగేలా ప్రణాళికలను సిద్ధం చేశారు. వ్యవసాయ, అనుబంధ రంగాలను లాభసాటిగా తీర్చిదిద్దేందుకు మదనపల్లెలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నారు. పారిశ్రామికాభివృద్ధికి ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ తరహాలో వ్యవసాయాభివృద్ధికి ఈ సంస్థ ఏర్పాటు కానుంది. సీఎం చంద్రబాబు సూచనలతో ఈ స్కూల్ ఏర్పాటు, నిర్వహణకు ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు రిల యన్స్ సంస్థ ముందుకు వచ్చింది.

## నెలరోజుల్లో డీఎస్సీ 2.0



- నోటిఫికేషన్ విడుదల చేయడానికి ఏర్పాట్లు చేయాలి
- ప్రతి దశలోనూ పారదర్శకంగా ప్రక్రియ చేపట్టాలి
- టెన్త్‌లో అత్యుత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా
- 'మిషన్ మార్చ్'ను తప్పక అమలు చేయండి
- వర్సిటీలో అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు
- విద్యాశాఖ సమీక్షలో మంత్రి లోకేష్ ఆదేశం

6

నెలరోజుల్లో డీఎస్సీ 2.0 నోటిఫికేషన్ విడుదల చేయడానికి ఏర్పాట్లు చేయాలని మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదే శించారు. ఉండవల్లి నివాసంలో విద్యాశాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. నోటిఫికేషన్ విడుదల నుంచి అభ్యర్థులకు పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చే వరకు ప్రతి దశలోనూ పూర్తి పారదర్శకంగా ప్రక్రియ చేపట్టాలని స్పష్టం చేశారు. దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ రిక్రూట్‌మెంట్ మోడల్‌ను ఆసక్తిగా గమనిస్తోందని తెలిపారు. యూనివర్సిటీల పరిధిలో 1,523 అధ్యాపక పోస్టుల భర్తీకి పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# బీసీ రిజర్వేషన్లపై తగ్గేది లేదు..

- 34 శాతానికి కట్టుబడి ఉన్నాం.. సుప్రీంకోర్టులో సవాల్ చేస్తాం
- కోర్టుల్లో అడ్డుకునేలా గొడ్డలి పార్టీ పిటిషన్లు వేసింది
- నాడు 24 శాతానికి కుదించి పదవుల్లో గండికొట్టారు
- రాజకీయంగా ఎన్టీఆర్ బీసీలకు గుర్తింపు తెచ్చారు..
- 1995లోనే మేం 34 శాతం రిజర్వేషన్లు అమలు చేశాం
- రాష్ట్రంలో ఆర్థిక సవాళ్లు అధిగమించి సంక్షేమం ఇస్తున్నాం
- అట్టడుగు వారిలో జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యం
- ఏపీ బ్రాండ్ పునరుద్ధరణతో పారిశ్రామికవేత్తలు వస్తున్నారు
- రాయలసీమలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం
- అడ్డంకులకు ఆగిపోను..అభివృద్ధిలో రాజీ పడను
- రేపల్లె ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

2





బాపట్ల జిల్లా రేపల్లెలో పేదల సేవలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. అనం తరం ప్రజావేదిక సభలో ప్రసంగించారు. నాడు బీసీలకు రాజకీ యంగా ఎన్టీఆర్ గుర్తింపు తెచ్చారు..తాను అండగా నిలబడి ప్రోత్సహించా. 1995లో స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు తెచ్చాం. గొడ్డలి పార్టీ అధికారంలోకి వచ్చాక రిజర్వే షన్లను 24 శాతానికి కుదించింది. దాంతో 16,800 మంది పదవీ అవకాశాలు కోల్పోయారు. ఇప్పుడు మళ్లీ మేం అధికా రంలోకి వచ్చాక బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తే గొడ్డలి పార్టీ కోర్టుకు వెళ్లడంతో ఆ జీవోలను కొట్టేసింది. దీనిపై సుప్రీంకోర్టులో అప్పీలుకు వెళుతున్నాం. బీసీలకు సామాజి కంగా, రాజకీయంగా, ఆర్థికంగా అండగా నిలిచింది... నిలిచేది తామేనని స్పష్టం చేశారు. గొడ్డలిపార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించి నా అభివృద్ధిలో రాజీ పడబోమని తెలిపారు.





## అరకు కాఫీతోనే దినచర్య ప్రారంభం

అరకు కాఫీతోనే తనకు రోజు మొదలవుతుందని ముఖ్య మంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ గొప్ప వారసత్వానికి అరకు కాఫీ ప్రతీకగా నిలుస్తోందన్నారు. అంతర్జాతీయ కాఫీ దినోత్సవం సందర్భంగా అరకు కాఫీ ప్రయాణాన్ని పరిచయం చేశారు. రాష్ట్రంలోని కొండ ప్రాంతాల నుంచి ప్రపంచవ్యాప్తంగా కాఫీ కప్పుల్లోకి చేరుతోందని తెలిపారు. అరకు ప్రాంతాన్ని అంతర్జాతీయ స్థాయి కాఫీ గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు ప్రభు త్వం పెట్టుబడులు పెడుతోందని వివరించారు. స్థానిక కాఫీ రైతులకు మరింత సాధికారత కల్పించడంతో పాటు.. ప్రపంచ కాఫీ పటంలో ఆంధ్రప్రదేశ్‌కు సముచిత స్థానం కల్పించడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

## 'సంజీవని'పై 1.02 లక్షల మందికి శిక్షణ

SANJEEVANI HEALTH PROJECT

రాష్ట్రంలో 'సంజీవని' ప్రాజెక్టు కింద వైద్యసేవలను జనవరి 1 నుంచి ప్రారంభించేందుకు వైద్య ఆరోగ్య శాఖ యంత్రాంగం సిద్ధమవుతోంది. వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే అన్ని స్థాయిల లోని వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది, అధికారులు కలిపి 1.02 లక్షల మందికి శిక్షణ ఇవ్వనున్నారు. డిసెంబరు 10న సంజీవని సేవలను ట్రయల్ రన్ కింద ప్రారంభించనున్నారు. 2027 జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయిలో అమలుకు చర్యలు తీసుకుంటున్నారు.

# బీసీలకు అండగా నిలిచింది... నిలిచేది మేమే

- 34 శాతం రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తాం
- ద్వేషంతో అడ్డుకునేలా కోర్టుల్లో గొడ్డలి పార్టీ పిటిషన్లు
- నాడు 24 శాతానికి కుదించి పదవుల్లో గండికొట్టారు
- రాజకీయంగా ఎన్టీఆర్ బీసీలకు గుర్తింపు తెచ్చారు..
- 1995లోనే మేం 34 శాతం రిజర్వేషన్లు కల్పించాం
- రాష్ట్రంలో ఆర్థిక సవాళ్లు అధిగమించి సంక్షేమం ఇస్తున్నాం
- అట్టడుగు వారిలో జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యం
- ఏపీ బ్రాండ్ పునరుద్ధరణతో పారిశ్రామికవేత్తలు వస్తున్నారు
- రాయలసీమలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం
- అడ్డంకులకు ఆగిపోను.. అభివృద్ధిలో రాజీ పడను
- రేపల్లె ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ




రేపల్లె(చైతన్యరథం): బీసీలకు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అండగా నిలిచింది... నిలిచేది తామేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. బీసీలకు చేయూతను అందించే విషయంలో ఎక్కడా రాజీ పడబోమని తేల్చిచెప్పారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో అప్పీలుకు వెళ్లనున్నట్లు తెలిపారు. బాపట్ల జిల్లా రేపల్లెలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రజావేదికలో సీఎం ప్రసంగించారు. నాడు బీసీలకు రాజకీయంగా ఎన్టీఆర్ గుర్తింపు తెచ్చారు.. తాను వారికి అండగా నిలబడి ప్రోత్సహించానని పేర్కొన్నారు. 1995లో స్థానిక సంస్థల్లో బీసీల కు 34 శాతం రిజర్వేషన్లు తెచ్చామని వెల్లడించారు. గొడ్డలి పార్టీ అధికారంలోకి వచ్చాక రిజర్వేషన్లను 24 శాతానికి కుదించింద న్నారు. తద్వారా 16,800 మంది పదవీ అవకాశాలు కోల్పోయా రని చెప్పారు. ఇప్పుడు మళ్లీ మేం అధికారంలోకి వచ్చాక బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తే గొడ్డలి పార్టీ కోర్టుకు వెళ్లింది. హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసింది. 50 శాతం కంటే రిజర్వేష న్లు పెరగకూడదని కోర్టులో వాదించారు. కోర్టు ఆ జీవోలను కొట్టేసింది. దీనిపై శుక్రవారమే ఈ సుప్రీంకోర్టులో అప్పీలుకు వెళుతున్నాం. వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా రాజకీయంగా పైకి తీసుకురావటమే ధ్యేయంగా కూటమి ప్రభు త్వం పనిచేస్తోంది. ఒక్క టీచర్ ఉద్యోగం కూడా ఇవ్వని వ్యక్తులు.. మేం మెగా డీఎస్సీతో ఉద్యోగాలు ఇస్తే ఆరోపణలు చేస్తున్నారు. 350 కేసులు కోర్టుల్లో వేసి నియామక ప్రక్రియను అడ్డుకునే ప్రయత్నం చేశారు. వెనుకబడిన వర్గాలపై ద్వేషంతో కోర్టులకు వెళ్లి అడ్డంకులు సృష్టించే రిజర్వేషన్లు రాకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఏది ఏమైనా బీసీలను రాజకీయంగా అండగా నిలబడే బాధ్యతను మేం తీసుకుంటాం. ఈ ప్రాంతంలో బీసీ బిడ్డ అనగాని భగవంతరావు చక్కగా పనిచేశారు. ఇప్పుడు మంత్రిగా అనగాని సత్యప్రసాద్ ప్రజల కోసం పనిచేస్తు న్నారు. బీసీలుగా నాయకులు రాజకీయంగా ఎదిగే అవకాశాలు కల్పించేది కూటమి ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.

## జీవన ప్రమాణాలు పెంచటమే లక్ష్యం

గడచిన 28 నెలలుగా ప్రతీ నెలా మొదటి తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో పాల్గొంటున్నా ను. చీఫ్ మినిస్టర్ అంటే కామన్ మ్యాన్ అని నేను విశ్వసిస్తున్నాను. ప్రజల కష్టాలు, సమస్యలు తెలుసు కుంటూ పనిచేస్తున్నాను. పేదలకు న్యాయం చేయాల న్న బాధ్యతతో మేం పనిచేస్తున్నాం. ప్రతినెలా నాలుగు మార్లు ప్రజల ముందుకు వస్తున్నాం. ప్రతీ నెలా 1 తేదీన పేదలకు ఆర్థిక భద్రత కల్పించే పెన్షన్ల కార్య క్రమం, 9 తేదీన మీ భూమి-మీహక్కు కార్యక్రమంలో పాల్గొంటున్నాం. గత పాలకులు సృష్టించిన భూ వివాదాలను పరిష్కరిస్తూ ముందుకువెళ్తున్నాం. ఇక ప్రతిమూడో శనివారం పర్యావరణాన్ని కాపాడే స్వచ్ఛాంధ్ర కార్యక్రమం, 4వ శనివారం సంజీవని కార్యక్రమానికి హాజరవుతున్నాను. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని బాధ్యతగా తీసుకుని నిత్యం ప్రజా సేవ కులుగా పనిచేస్తున్నాం.గడచిన రెండేళ్లుగా ప్రతీవ్యక్తికి, ప్రతీ కుటుంబానికి సాధికారిత తీసుకువస్తున్నాం. రాష్ట్రంలో ఆ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. గొడ్డలి పార్టీ నేతలు ప్రజలు కొట్టిన దెబ్బకు అలిగి అసెంబ్లీకి కూడా రాకుండా ముఖం చాటేస్తున్నారు. గత పాల కులు అన్ని వ్యవస్థల్నీ భ్రష్టు పట్టించారు. రాష్ట్రాన్ని విధ్వంసం సృష్టించారు. కష్టంతో సంకల్పంతో ఒక్కో మెట్టూ ఎక్కుతూ ఒక్కో ఇటుకా పేరుస్తూ రాష్ట్ర పునర్ని ర్మాణం చేస్తున్నాం. ఆర్థిక సవాళ్లు అధిగమించి సంక్షే మం అందిస్తున్నాం. పెన్షన్లకే ఇప్పటికి రూ.76 వేల కోట్లు ఖర్చు చేశాం. వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవ స్థను కేంద్ర సహకారంతో ఆక్సిజన్ ఇచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నాం. కేంద్రం, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు బుల్లెట్ స్పీడ్‌తో సుపరిపాలన అందిస్తు న్నాం. పేదరికాన్ని ఆర్థిక కోణంలో కాదు మానవీయ కోణంలో ఆలోచించి జీవన ప్రమాణాలు పెంచడానికి చూస్తున్నాం. సంక్షే మంతో పాటు పీ4 కార్యక్రమం ద్వారా అట్టడుగున 20 స్థాయి మందికి చేయూత అందించేలా చర్యలు చేపట్టాం. బంగారు కుటుంబాలను ఎంపిక చేసి వారి జీవన ప్రమాణాలు పెంచేలా చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు.

## సంపద సృష్టికి మూలధన వ్యయం పెంచాం

రాష్ట్రవ్యాప్తంగా విశాఖ, విజయవాడ, మంగళగిరి తదితర ప్రాంతాల్లో నివాస స్థలాల్లో పేదలకు పట్టాలు ఇచ్చాం. రూ.52 వేల కోట్ల విలువైన నివాస స్థలాలకు పట్టాలు ఇచ్చి వారి సమస్య లు పరిష్కరించాం. పేదల కుటుంబాలకు చేయుతను ఇచ్చే అంశాన్ని ఆర్థిక కోణంలో చూడటం లేదు. పేద కుటుంబాల్లో 3-4 పథకాల ద్వారా ఆర్థిక సహకారం చేయూత అందుతోంది. స్త్రీశక్తి, తల్లికి వందనం, దీపం, మత్స్యకార సేవలో, ఆటోడ్రైవర్ల సేవలో ఇలా వేర్వేరు పథకాలు అందుతున్నాయి. రాష్ట్రంలో ప్రతీ వర్గాన్ని ఆదుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రం లో లక్ష మంది డ్వాక్రా మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చాం. మరో 5 లక్షల మందిని కూడా వ్యాపారవేత్తలుగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రతీ నెలా డబ్బులు ఇచ్చేసి వెళ్లడానికి రాలేదు. ప్రజలను కలిసి వారి బాగోగులు తెలుసుకోడానికి వస్తు న్నాను. అట్టడుగుస్థాయి వ్యక్తికి ఆర్థిక స్థోమత ఇచ్చి జీవన ప్రమాణాలు పెంచినప్పుడే అభివృద్ధి అన్నది నా సిద్ధాంతం. సంక్షే మాన్ని, అభివృద్ధిని సమానంగా చేపడుతున్నాం. పట్టణ ప్రాంతాల్లో రూ.50 వేల కోట్లు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.11 వేల కోట్ల పనులు చేపడుతున్నాం. గత పాలనలో రోడ్లన్నీ గోతులు తవ్వేశారు. గడచిన రెండేళ్లుగా వాటిని పూడ్చి రోడ్లు బాగు చేశాం. సంజీవని కార్యక్రమం ద్వారా ప్రతీ పౌరుడి ఆరోగ్య రికార్డులను డిజిటల్‌గా పర్యవేక్షిస్తాం. ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించటం ద్వారా పారిశ్రామిక వేత్తలు రాష్ట్రానికి క్యూ కడుతున్నారు. రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల మందికి ఉద్యోగాలు గడచిన రెండేళ్లలో వచ్చాయి. సంపద సృష్టించేలా క్యాపిటల్ ఎక్స్ పెండిచర్ పెంచాం. రోడ్లు, రైల్వే, పోర్టులు, ఎయిర్ పోర్టులు పూర్తి చేస్తున్నాం.రాయలసీమ జీవనాడి హంద్రీనీవా మొదటి దశ పనులు పూర్తి అయ్యాయి. వంద రోజుల్లో రూ.3,500 కోట్ల ఖర్చు చేసి చిట్టచివరి ప్రాంతమైన కుప్పం వరకూ నీళ్లు తీసుకెళ్లాం. వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ పూర్తి చేసి మార్కాపురం వరకూ నీళ్లు తీసుకువచ్చాం. శ్రీశైలం మల్లన్న పాదాల నుంచి మార్కాపురం చెన్నకేశవ స్వామి చెంతకు కృష్ణమ్మ నీళ్లు తీసుకెళ్లాం. పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి వరకూ గోదావరి నీళ్లు తీసుకువెళ్లాం. ఎల్ నినో కారణంగా వర్షాలు పడక రాష్ట్రంలో కరవు వచ్చింది. డ్రామాలు ఆడటానికి గొడ్డలి పార్టీ బయల్దేరింది. వరుణ దేవుడి కృపవల్ల మనకు సరైన సమయంలో కాస్త వర్షాలు పడ్డాయి. కృష్ణానదిలో నీళ్లు రాకపోయినా గోదావరి నీళ్లు పట్టిసీమ ద్వారా డెల్టాకు తెచ్చాం. గతంలో కేవలం 13 నెలల్లోనే పట్టిసీమ పూర్తి చేసి కృష్ణా డెల్టాకు నీళ్లు తెచ్చాం.పోలవరం పూర్తి అయితే కృష్ణా, గోదావరి డెల్టాలకూ నీటి సమస్యే ఉండదు. పట్టిసీమ అనే నిర్ణయం ఇక్కడి రైతుల జీవితాల్లో వెలుగులు తీసుకువచ్చింది. గొడ్డలి పార్టీ విమర్శలకు భయపడితే కృష్ణాడెల్టాకు నీళ్లు వచ్చేవి కావు. ప్రతిపక్ష పార్టీ అంటే పోటీ తత్వం ఉండాలి. కాని గొడ్డలి పార్టీకి కుట్రతత్వం ఉంది. అభివృద్ధికి ఆటంకాలు కలిగించటమే గొడ్డలి పార్టీ పని అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

## పర్యాటక ల్యాండ్ మార్క్‌గా సూర్యలంక

వచ్చే మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. అభివృద్ధితోపాటు పర్యావరణాన్ని కూడా మనం కాపాడు కోవాల్సి ఉంది. అన్ని ప్రాంతాల్లోనూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలి. రాయలసీమ ప్రాంతాన్ని గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్‌గా మారుస్తున్నాం. రూ. లక్ష కోట్లతో ప్రకాశం జిల్లాతో కలిపి 10 జిల్లాలను గ్లోబల్ హార్టీకల్చర్ హబ్‌గా అభివృద్ధి చేస్తాం. ఉద్యాన పంటలతో పాటు లాజిస్టిక్స్, పర్యాటకం ఇలా అన్ని రంగాల్లో పెట్టుబడులు వస్తాయి. బాపట్లలోని సూర్యలంక బీచ్ దీనిని గోవా తరహాలో అభివృద్ధి చేస్తాం. పర్యాటకుల్ని ఆకర్షించేలా దీనిని తీర్చిదిద్దాలని ప్రణాళికలు చేస్తున్నాం. ఆ పర్యాటకులను ఆకర్షించటం ద్వారా సూర్యలంక దేశ చిత్రపటంలో ఓ ల్యాండ్ మార్క్‌గా మారాలి. వాన్‌పిక్ ప్రాంతాన్ని గొడ్డలి పార్టీ అధినేత సర్వనాశనం చేశారు. అభివృద్ధే రాకుండా పోయింది. ఇష్టాను సారం అవినీతి చేసి సీబీఐ, ఈడీ కేసుల్లో ఇరుక్కున్నాడు. వాన్‌పిక్ ద్వారా అద్భుతమైన పారిశ్రామిక టౌన్‌షిప్ తయారు కావాల్సిన ప్రాంతాన్ని నాశనం చేశారు. ప్రజలకు జవాబుదారీ పరిపాలన ఇవ్వాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వ ఉద్యోగులకు నైపు ణ్యాలు కల్పించి మెరుగైన పౌరసేవలు అందించేలా చర్యలు చేపడుతున్నాం. ఐగాట్- మిషన్ కర్మయోగి కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఈ నైపుణ్యాలను పెంచుతోంది. మన ఉద్యోగులు 2.2 కోట్ల కోర్సులు చేసి దేశంలోనే ఏపిని అగ్రస్థానంలో నిలిపారు. ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఓ ఉపాధ్యాయురాలు 4 వేల పైచికులు కోర్సులు చేసి నైపుణ్యాలు సాధించింది. ఇప్పుడు తన విద్యార్థులకు ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా విద్యను అందిం చేందుకు ఆ నైపుణ్యాలు ఆమెకు ఉపయోగ పడుతున్నాయి. వ్యక్తిగతంగా మనం కూడా మనమన రోజువారీ కార్యక్రమాలను మరింత మెరుగ్గా నిర్వహించుకోవాలంటే నైపుణ్యాలు పెంచుకో వాలి. సామాజిక మాధ్యమాల్లో రీల్స్ చూడటం కాకుండా నైపు ణ్యాలు పెంచుకునే అంశంపై సమయం కేటాయించాలని కోరుతు న్నానని సూచించారు.

## అభివృద్ధి అంశంలో రాజీలేదు

గత పాలకులు పట్టాదారు పాస్ పుస్తకాలు, సర్వేరాళ్లపై బొమ్మలు వేసుకోడానికి రూ.800 కోట్లు ఖర్చు పెట్టారు. రీసర్వే 2.0ద్వారా భూవివాదాలు పరిష్కరించి రాజముద్రతో కూడిన పట్టాదా రు పాస్ పుస్తకాలు జారీ చేస్తున్నాం. శెట్టిపల్లి, కంగుమంది, అమలాపురం తదితర ప్రాంతాల్లో దశాబ్దాలుగా ఉన్న భూ సమస్యలు పరిష్కరించాం. బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా రెవెన్యూ రికార్డులను భద్రంగా పెడుతున్నాం. ఇప్పటికే 5.5లక్షల ఇళ్లను పూర్తి చేసి పేదలకు అందించాం. మరో 5.5 లక్షల ఇళ్లను త్వరలోనే నిర్మించి ఇస్తాం. పౌరసేవలు ప్రజలకు దగ్గర చేసేలా వాట్సప్ గవర్నెన్సు ద్వారా సేవలు అందిస్తున్నాం. డీప్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చాక రోజులు, నెలలు పట్టాల్సిన పనులు ఇప్పుడు నిముషాల్లోనే పూర్తి అవుతోంది. ప్రధాని మోదీ నాయక త్వంలో భారత్ వివిధ రంగాల్లో అభివృద్ధి సాధిస్తోంది. రాష్ట్రంగా మనం అవకాశాలను అందిపుచ్చుకోవాలి. విశాఖకు డేటా సెంట ర్లు తీసుకువస్తే గొడ్డలి పార్టీ నీటి సమస్య అంటూ అడ్డుపడు తోంది. అమరావతి అంటే ఎడారి అని, శ్మశానమని, మావిగన్ అంటున్నారు. అడ్డంకులకు ఆగిపోను, అభివృద్ధి విషయంలో రాజీ పడను. నాయకుడంటే ప్రజల రేపటి భవిష్యత్ గురించి ఆలోచన చేయాలి. అందుకే 2047 స్వర్ణాంధ్ర లక్ష్యంతో పనిచేస్తున్నాను. సమాజంలో చిట్టచివరి వ్యక్తి జీవన ప్రమాణాలు పెంచేలా చర్యలు చేపట్టాం. ఆదాయం, ఆరోగ్యం, ఆనందం అనే విధానంతో ముం దుకువెళుతున్నామని స్పష్టం చేశారు. ఈ సభకు మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎంపీ కృష్ణప్రసాద్, నేతలు మోపిదేవి వెంకటరమణ తదితరులు హాజరయ్యారు.

# సీమలో ఉద్యాన విప్లవం

- రాయలసీమ దశ దిశ మార్చేలా గ్లోబల్ హార్టికల్చర్ హబ్
- నేడు మదనపల్లెలో రూ.లక్ష కోట్లతో ప్రాజెక్టుకు శ్రీకారం
- ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు శంకుస్థాపన
- ఫ్రూట్ బౌల్‌గా మార్చేలా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు
- పాల్గొననున్న సీఎం చంద్రబాబు, కేంద్ర ఆర్థికమంత్రి
- నిర్మలా సీతారామన్, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్



అమరావతి(చైతన్యరథం): రాయలసీమ ప్రాంతాన్ని ఫ్రూట్ బౌల్‌గా తీర్చిదిద్దేలా గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు కూటమి ప్రభు త్వం శ్రీకారం చుట్టనుంది. విత్తనం నుంచి విదేశాలకు ఉద్యాన ఉత్పత్తులు ఎగుమతి చేసే వరకు రైతులకు అండగా నిలిచేలా ప్రణాళికాబద్ధంగా గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టుకు కూటమి ప్రభుత్వం రూపకల్పన చేసింది. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లు హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం చుట్టనున్నారు. రూ.లక్ష కోట్ల వ్యయంతో మూడు దశల్లో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ఆవిష్కృతమయ్యేలా పనులు చేపట్టనున్నారు. ఇందులో ఎన్డీఏ ప్రభుత్వం రూ.40,352 కోట్లు సమకూరుస్తుండగా, ప్రైవేట్ రంగం నుంచి రూ.60,000 కోట్లు పెట్టుబడులు రాబట్టేలా ప్రణాళికలు రూపొందించారు. అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు, కర్నూలు, నంద్యాల, సత్యసాయి, తిరుపతి, కడప, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో ఈ ప్రాజెక్టు కింద వివిధ పనులను చేపట్టనున్నారు. 10 జిల్లాల పరిధిలోని మొత్తం 303 మండలాలు, 5,869 గ్రామాల్లో 201 క్లస్టర్ల ద్వారా అభివృద్ధి పనులు జరిగేలా ప్రణాళికలను సిద్ధం చేశారు. ప్రస్తుతం 8.41 లక్షల హెక్టార్లలో ఉన్న ఉద్యాన సాగును మరో 6 లక్షల హెక్టార్లు విస్తరించి 14.41 లక్షల హెక్టార్లకు చేర్చనున్నారు. ఉత్పత్తి సామర్థ్యాన్ని ప్రస్తుతం 222 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 435 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రాజెక్టు కోసం పని చేయనున్నారు దీని ద్వారా సుమారు 9.6 లక్షల మంది రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరనుంది. కొత్తగా 9 లక్షల ఎకరాల ఆయకట్టును సాగులోకి తీసుకురావటంతో పాటు , 4.3 లక్షల ఎకరాలను స్థిరీకరించనున్నారు. ప్రభుత్వం వెచ్చించే రూ.40,352 కోట్లలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.20,884 కోట్లు, ఉద్యాన అభివృద్ధికి రూ.15వేల కోట్లు, రహదారులకు రూ.4,562 కోట్లుగా విభజించుకుని ప్రణాళిక బద్ధంగా ప్రాజెక్టు ను అమలు చేయనున్నారు. దీంట్లో భాగంగా భారీఎత్తున ఇరిగేష న్ ప్రాజెక్టులు, డ్రిప్ ఇరిగేషన్, రహదారులు, లాజిస్టిక్స్ వంటి అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. రైస్ బౌల్‌గా పేరొందిన ఆంధ్రప్రదేశ్‌కు ఫ్రూట్ బౌల్ కీర్తి సాధించేలా గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రణాళిక రూపొందింది. మామిడి, అరటి, టమాటా, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, అవకాడో, బెర్రీలు వంటి పంటలకు ప్రోత్సాహం ఇస్తూ ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు, ఎగుమతులకు ప్రైవేట్ రంగంలో పెట్టుబడులు రాబట్టేలా చర్యలు చేపట్టను న్నారు. గ్లోబల్ హార్టికల్చర్ హబ్ అమలు కోసం దాదాపు ఆరు నెలలుగా పెద్దఎత్తున కసరత్తు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ..వ్యవసాయ, ఉద్యాన, ఆర్థిక, ఇరిగేషన్ శాఖలతో నిరంతరం సమీక్షలు నిర్వహించారు. కేంద్రంతో సంప్రదింపులు జరిపి ఈ ప్రాజెక్టును సాకారం చేసుకున్నారు. రాయలసీమ రైజింగ్‌లో భాగంగా ఉద్యాన వెలుగులు నింపేలా గ్లోబల్ హార్టికల్చర్ హబ్ రూపుదిద్దుకుంటోంది.

### మదనపల్లెలో తొలి ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్

వ్యవసాయ, అనుబంధ రంగాలను లాభసాటిగా తీర్చిదిద్దేందు కు సరికొత్త వ్యవస్థ ఏర్పాటుకు వేదిక కానున్న ఆంధ్రప్రదేశ్. మదనపల్లెలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నారు. పారిశ్రామికాభివృద్ధికి ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ తరహాలో వ్యవసాయాభివృద్ధికి ఈ సంస్థ ఏర్పాటు కానుంది. సీఎం చంద్రబాబు సూచనలతో ఈ స్కూల్ ఏర్పాటు, నిర్వహణకు ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు రిల యన్స్ సంస్థ ముందుకు వచ్చింది. వ్యవసాయ రంగంలోని సవాళ్లకు పరిష్కారం చూపేలా రైతులకు టెక్నాలజీ ఆధారిత సలహాలు అందించనున్న ఈ స్కూల్...ఆధునిక సాంకేతికత, శాస్త్రీయ అధ్యయనం, డిజిటల్ అగ్రికల్చర్, ప్రెసిషన్ ఫార్మింగ్, క్రాప్ మానిటరింగ్, స్మార్ట్ ఇరిగేషన్, మార్కెట్ ఇంటెలిజెన్స్ వంటి అంశాలపై దృష్టి సారించనుంది. అగ్రిసైన్స్, డిజిటిల్ టెక్నాలజీ, ఏఐ, క్లైమేట్ సైన్స్, అగ్రిబిజినెస్, ప్రాసెసింగ్, మార్కెట్ ఇంటెలి జెన్స్ సహా వివిధ అంశాల్లో ఐఎస్ఏ ద్వారా సేవలు అందుతాయి. డేటా డ్రివెన్ ప్రిడిక్టివ్ అగ్రికల్చర్ ద్వారా సంప్రదాయ వ్యవసా యాన్ని ఆధునికీకరించేలా ఐఎస్ఏ సేవలు అందించనుంది. ఉద్యాన, వ్యవసాయ రంగాల్లో డిమాండ్ ఆధారిత పంటలను సాగు చేసేలా రైతులకు ఐఎస్ఏ నుంచి ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ అందిస్తుంది. వ్యాల్యూచైన్, ధరలు, కార్పోరేట్ సంస్థలు, వ్యవస్థీకృత మార్కెట్లకు రైతులను, ఎఫ్ పీఓలను అనుసంధానించేలా ఐఎస్ఏ సేవలు అందిస్తుంది. వ్యవసాయరంగంలో స్టార్టప్‌లకు ప్రోత్సాహంతో పాటు ఇంక్యుబేష న్ సెంటర్లను ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ అభివృద్ధి చేస్తుంది.

# 'స్క్రిప్ట్‌లు లేవు.. షరతులు లేవు'

- ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో మంత్రి నారా లోకేష్ తీరుపై సీనియర్ జర్నలిస్ట్ రాజ్‌దీప్ సర్దేశాయ్ ప్రశంసలు
- ఉడుక్కున్న తాడేపల్లి ప్యాలెస్, ట్వీట్లతో సెల్ఫ్‌గోల్
- వైసీపీని ఎందుకు పిలవలేదని ట్వీట్
- పిలిచినా మీరే రాలేదని ఇండియా టుడే జవాబు
- 'ప్రశ్నలు ముందే లీక్ చేయలేదని' ముఖం చాటేశారంటూ పోస్టులతో ఆడుకున్న నెటిజన్లు
- అది వారికి బాగా అలవాటైన ఆట.. వారి తీరు ఇక మారదంటూ లోకేష్ కౌంటర్



అమరావతి (చైతన్యరథం): కేరళలో జరిగిన ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో జాతీయస్థాయిలో ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ రాజ్ దీప్ సర్దేశాయ్ అడిగిన క్లిష్టమైన ప్రశ్నలకు ఏపీ ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ఏ మాత్రం తడుముకోకుండా టకటకా సమాధానాలు చెప్పడంతో మొదలైన రాజకీయం.. ఇప్పుడు సోషల్ మీడియాలో 'ట్వీట్లు – పరువు తీసే కౌంటర్లు'గా మారి గొడ్డలిపార్టీకి మిగిలిన కొద్దిపాటి పరువును కూడా తీసేసి నెట్టింట్లో నవ్వులపాలు చేసింది.

ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో మంత్రి లోకేష్ వ్యవహార శైలిపై రాజ్ దీప్ సర్దేశాయ్ ప్రశంసల వర్షం కురిపించారు. రాజకీయ నాయకులు సాధార ణంగా మీడియా ఇంటర్వ్యూలను ఎదుర్కొనే తీరుకు భిన్నంగా లోకేష్ వ్యవహరించిన తీరును ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. అడిగే ప్రశ్నలను ముందు గానే చెప్పాలనే ముందస్తు షరతులు లేకుండా, ఎలాంటి నిబంధనలు విధించకుండా స్వేచ్ఛగా ప్రశ్నలను అడిగే వెసులుబాటు కల్పించారంటూ సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్ట్ జాతీయ, ప్రాంతీయ రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది.

సాధారణంగా నేటి రాజకీయాలలో ఇంటర్వ్యూలకు అంగీకరించే ముందు చాలా మంది నాయకులు మమ్మల్ని ఏ ప్రశ్నలు అడుగుతారు? అంటూ ప్రశ్నల జాబితాను ముందే ఇవ్వాలని కోరు తుంటారు. అలానే క్లిష్టమైన ప్రశ్నలను దాటవేయడం చూస్తుంటాం. అయితే నారా లోకేష్ మాత్రం ఏ అంశంపైనైనా నిర్భయంగా ప్రశ్నలు సంధించేందుకు పూర్తి స్వేచ్ఛనిచ్చారని రాజ్ దీప్ సర్దేశాయ్ పేర్కొన్నా రు. నాయకులు ఇలా ఓపెన్‌గా వ్యవహరించినప్పుడు జర్నలిస్టులకు ఇంటర్వ్యూ చేయడం చాలా సులభతరం అవుతుందని ఆయన వివరించారు.

ఒకప్పుడు జర్నలిజంలో, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలా ఎలాంటి ఆంక్షలు లేకుండా ముఖాముఖిలు సాగడం అత్యంత సహజమైన పద్ధతిగా ఉండేదని, కానీ కాలక్రమేణా ప్రస్తుత రాజకీయాల్లో ఇదొక అరుదైన విషయంగా మారిపోవడం విచారకరమని రాజ్ దీప్ సర్దేశాయ్ గుర్తుచేశారు. ప్రశ్నలకు సమాధానం ఇచ్చేందుకు ముందే సిద్ధం కావడం కాకుండా, జవాబుదారీతనంతో నేరుగా ఎదుర్కొనే ధైర్యాన్ని చూపించడంలో నారా లోకేష్ ఆదర్శంగా నిలిచారని ఆయన స్పష్టం చేశారు. పరిపాలన, విద్యారంగ సంస్కరణలు, రాజకీయ పరిణామాలపై లోకేష్ వ్యక్తం చేసిన దృక్పథం, సూటి సమాధానాలు రాజ్ దీప్ సర్దేశాయ్‌ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇతర రాజకీయ ప్రముఖులు కూడా నారా లోకేష్ నుంచి ప్రేరణ పొంది, మీడియాను ఎలాంటి భయా లు, ముందస్తు షరతులు లేకుండా ముఖాముఖిగా ఎదుర్కొనే సంస్కృతిని అలవర్చుకోవాలని రాజ్‌దీప్ సర్దేశాయ్ ఆకాంక్షించారు.

దీనికి నారా లోకేష్ బదులిస్తూ... జర్నలిజంలో అత్యంత కఠినమైన ప్రశ్నలు అడిగే రాజ్‌దీప్ సర్దేశాయ్ నుండి ఎదురైన ప్రశ్నలు నిజంగానే సవాలుతో కూడుకున్నవి. ముందస్తు స్క్రిప్ట్‌లు లేవు, సులువైన ప్రశ్నలు లేవు! ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, భారత్, రాజకీయాల పై ఓ ముక్కుసూటి సంభాషణ జరిగిందని పేర్కొన్నారు.

సవాలుతో కూడిన ప్రశ్నలను ఎదుర్కోవడానికి వెనుకాడకపోవడమే నిజమైన నాయకత్వ లక్షణమని ఈ సంభాషణ నిరూపిస్తోంది. మరోవైపు స్క్రిప్ట్ సిద్ధం చేసి, ప్రశ్నలు.. సమాధానాలు ఇచ్చినా మీడియా ముందుకు వచ్చిన ప్రతిసారీ నవ్వులపాలయ్యే జగన్ తాడేపల్లి ప్యాలెస్‌లో ఈ చర్చ మీద ఉడుక్కుంటున్నా రని సమాచారం. ఇలాఉంటే ఈ వ్యవహారంలో వైసీపీ జోక్యం చేసుకుని నవ్వులపాలయింది. లోకేష్ ధైర్యాన్ని మెచ్చుకుంటూ రాజ్‌దీప్ సర్దేశాయ్ పోస్ట్ చేస్తే, "మమ్మల్ని అసలు ఎందుకు పిలవలేదు?" అంటూ వైసీపీ యూరోప్ వింగ్ సోషల్ మీడియాలో విమర్శలు గుప్పించింది.

వైసీపీ ఆరోపణలను తిప్పికొడుతూ ఇండియా టుడే జర్నలిస్ట్ అక్షిత నందగోపాల్ నేరుగా ఒక బాంబు పేల్చారు. అయ్యా స్వామి.. మిమ్మల్ని ప్రత్యేకంగా ఆహ్వానించాం, మాట్లాడటానికి లూప్‌లో కూడా ఉంచాం. కానీ మీరే రాలేకపోయారు.. అని క్లారిటీ ఇవ్వడంతో వైసీపీ ఆరోపణలు 'సెల్ఫ్ గోల్'గా మారాయి. నెటిజన్లు ఊరుకుంటారా? అయ్యో పాపం! జగన్ గారు బహుశా ముందే ప్రశ్నల పేపర్ లీక్ అవుతుందని ఆశించి ఉంటారు, కానీ ఇండియా టుడే వారు లీక్ చేయకపోవడంతో పారిపోయి ఉంటారు" అంటూ సెటైర్లతో పండగ చేసుకున్నారు.

ఈ వ్యవహారంపై స్పందించిన నారా లోకేష్... ముందు అబద్ధాలు చెప్పడం, ఆపై ప్రశ్నలకు భయ పడి పారిపోవడం, ఆ తర్వాత నిజం చెప్పిన మీడియా పైనే రివర్స్‌లో దాడిచేయడం...ఇది వైసీపీకి అలవా టైన పాత ప్లేబుక్కే! అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా వీరి తీరుమారదు..అంటూ ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. "పిలవలేదు బాబోయ్" అని గగ్గోలు పెట్టి, తీరా ఆహ్వానించారని నిజం బయటపడటంతో... 'ప్రశ్నలకు భయపడి పారిపోయి, మీడియాకే రివర్స్ క్లాస్ పీకే వైసీపీ నయా స్ట్రాటజీ ఇప్పుడు నెట్టింట బాగా ట్రోల్ అవుతోంది!

# వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ స్ఫూర్తి

- డ్వాక్రా రుణంతో వ్యాపారం చేస్తూ నిలదొక్కుకున్నాం
- రేపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో ముఖాముఖిలో
- డ్వాక్రా మహిళ జేజమ్మ, భర్త శ్రీనివాసరావు ఆనందం
- లబ్ధిదారు ఇంటికి వెళ్లి పింఛన్ అందజేసిన సీఎం



రేపల్లె(చైతన్యరథం): స్వయం సహాయక సంఘాల ద్వారా అందుతున్న రుణాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా ఎదగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు.డ్వాక్రా రుణాలు, ప్రభుత్వ ప్రోత్సాహంతో చిన్న వ్యాపారాలను ప్రారంభించి వాటిని క్రమంగా విస్తరించుకోవచ్చని సూచించారు.బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. రేపల్లెలోని 4వ వార్డులో శ్రీలక్ష్మి కిరాణా జనరల్ స్టోర్ ను సందర్శించి దుకాణా యజమాని జి.జేజమ్మతో పాటు స్వయం సహాయక సంఘాల మహిళలతో ముఖాముఖి మాట్లాడారు. డ్వాక్రా రుణంతో కిరాణా దుకాణాన్ని ఏర్పాటు చేసుకుని నిర్వహిస్తున్నామని జి.శ్రీనివాసరావు,జి.జేజమ్మ దంపతులు వివరించారు. 2003 నుంచి పెయింటర్‌గా పనిచేస్తున్నానని శ్రీనివాసరావు వివరించారు. 2025 ఫిబ్ర వరిలో రూ.లక్ష పెట్టుబడితో చిన్న దుకాణాన్ని ఏర్పాటు చేసుకు న్నామని, అదే ఏడాది జూన్‌లో రూ.2 లక్షల గ్రూప్ లింకేజీ రుణం లభించడంతో వ్యాపారాన్ని కొంత విస్తరించినట్లు వారు తెలిపారు. సాంకేతికతను సైతం వినియోగించుకుంటూ తమ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్మార్ట్‌ఫోన్, వాట్సాప్ ద్వారా వినియోగదారుల నుంచి ఆర్డర్లు తీసుకుంటూ కిరాణా సరుకులు తన భర్త ఇళ్లకు వెళ్లి అందజేస్తున్నట్లు జేజమ్మ తెలిపింది. ప్రభుత్వం తీసుకొచ్చిన 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రె న్యూర్ కార్యక్రమం తనకు ఎలా స్ఫూర్తి ఇచ్చిందో వివరించారు.

### వ్యాపార నిర్వహణపై సీఎం దిశానిర్దేశం

తమ వ్యాపార ఆలోచనలు, అనుభవాలు, భవిష్యత్ ప్రణాళికలను డ్వాక్రామహిళలు సీఎంకు వివరించారు. వివిధ రంగాల్లో ఉన్న వ్యాపార అవకాశాలను మహిళలు అన్వేషించి స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని సీఎం వారికి సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు వాట్సాప్ బిజినెస్‌పై ఉన్న అవగాహనను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీనివాసరావు తండ్రి వెంకటరావుకు వృద్ధాప్య పింఛన్ ను అందజేశారు. అనంతరం స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి చంద్రబాబు ఫొటో దిగారు.






# సమర్థవంతంగా నైపుణ్య కార్యక్రమాలు

- యువతకు ఉద్యోగాల కల్పనకు చర్యలు చేపట్టాలి
- పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్‌ను వినియోగించుకోవాలి
- సీడాప్ ద్వారా ఏడాదికి లక్షమందికి ఉపాధి లక్ష్యం
- నైపుణ్యాభివృద్ధిపై సమీక్షలో మంత్రి లోకేష్ ఆదేశం



అమరావతి(చైతన్యరథం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున చేపడుతున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాల సమర్ధ అమలు ద్వారా యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి కల్పనకు చర్యలు తీసుకోవాలని మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో నైపుణ్యాభివృద్ధి విభాగం ఉన్నతాధికారులతో గురువారం ఆయన సమీక్షించారు. యువతకు ఏపీఎస్ఎస్ డీసీ ద్వారా చేపడుతున్న వివిధ నైపుణ్య శిక్షణ కార్యక్రమాల అమలు తీరు, ప్రగతి ని అధికారులు వివరించారు.పీఎం కౌశల్ వికాస్ యోజన పథకం వినియోగంలో ఉత్తరప్రదేశ్ తర్వాత ఏపీ రెండో స్థానంలో నిలిచిందని అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 192 పీఎంకేవీవై సెంటర్స్ అప్‌గ్రేడ్‌కు సమావేశంలో నిర్ణయించారు. నైపుణ్యాభి వృద్ధి, ఉద్యోగాల కల్పన విషయంలో స్వల్ప కాలిక, దీర్ఘకాలిక లక్ష్యాల సాధనకు ప్రణాళికలు రూపొందించాలని మంత్రి నిర్దేశించారు. పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ సమర్ధ వినియోగంపైనా సమీక్షించారు. నిరుద్యోగులకు పెద్దఎత్తున ప్రయోజనం కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

### ప్లేస్‌మెంట్ రేట్‌లో ఏపీ మొదటిస్థానం

నైపుణ్యాభివృద్ధి విభాగం కింద ఇప్పటివరకు 5.43 లక్షల మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించినట్లు అధికారులు వివరించారు. ప్లేస్‌మెంట్ రేట్‌లో నేషనల్ యావరేజ్ 64శాతం ఉండగా.. స్టేట్ యావరేజ్ 76శాతంతో ప్రధాన రాష్ట్రాల్లో ప్లేస్ మెంట్ ఫెర్ఫార్మెన్స్‌లో ఏపీ మొదటిస్థానం లో నిలిచిం దని తెలిపారు. యువతకు పెద్దఎత్తున నైపుణ్య శిక్షణ అందించిన ప్రధాన రాష్ట్రాల్లో ఏపీ రెండోస్థానంలో నిలిచిందని చెప్పారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన జాబ్‌మేళాల ద్వారా 1.02 లక్షల మంది యువతకు ఉద్యోగాలు లభించాయని తెలిపారు. సీడాప్ ద్వారా 2024 ఏడాదిలో 41,288 మందికి శిక్షణ అందించినట్లు అధికారులు వివరించారు. సీడాప్ ద్వారా ఏడాదికి లక్ష మంది యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకోవాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. ఓంక్యాప్, సీడాప్ అనుసంధానం ద్వారా పెద్దఎత్తున యువతకు విదేశాల్లో ఉద్యోగాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పీఎం సేతు కార్యక్ర మంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటీఐలను 18 క్లస్టర్లుగా విభజించి.. విశాఖ క్లస్టర్‌కు ఏఎంఎన్ఎస్(ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్) పారిశ్రామిక భాగస్వామిగా వ్యవహరిస్తుంది. మిగతా క్లస్టర్లకు కూడా పారిశ్రామిక భాగస్వాములను త్వరితగతిన ఎంపిక చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీ విద్య, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం ముఖ్య కార్యదర్శి జే.శ్యామల రావు, ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఎండీ, సీఈవో జీ.గణేష్‌కుమార్, ఏపీ ఉన్నత విద్యామండలి ఇన్‌చార్జ్ చైర్మన్ ఎస్.విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు మదనపల్లెలో
## సీఎం పర్యటన వివరాలు

అమరావతి(చైతన్యరథం): అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం పర్యటించనున్నారు. గ్లోబల్ హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 08.40 గంటలకు ఉండవల్లి క్యాంప్ కార్యాలయం నుంచి బయలుదేరి 10.30 గంటలకు మదనపల్లె మండలం కొండమర్రిపల్లికి చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన 11.00గంటలకు బీ.కే పల్లికి చేరుకుంటారు. రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. మదనపల్లె పర్యటన ముగించుకుని మధ్యాహ్నం 03.25గంటలకు అమరావతి క్యాంప్ కార్యాలయానికి చేరుకుంటారు. సాయంత్రం 04.45 గంటలకు విజయవాడలోని ఏ కన్వెన్షన్‌కు వెళతారు. 05.00 గంటలకు 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.

## బాలయోగికి లోకేష్ నివాళి

అమరావతి(చైతన్యరథం): లోక్‌సభ తొలి దళిత స్పీకర్, టీడీపీ సీనియర్ నేత స్వర్గీయ జీఎంసీ బాలయోగి జయంతి సందర్భంగా మంత్రి నారా లోకేష్ ఒక ప్రకటనలో నివాళులర్పించారు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించి దేశంలోనే అత్యున్నత రాజ్యాంగ పదవులలో ఒకటైన లోక్‌సభ స్పీకర్ పదవిని చేపట్టారు.ఆపదవికే వన్నెతెచ్చారు. దళితులు, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషిచేశారు. దేశానికి, రాష్ట్రానికివారు అందించిన సేవలు చిరస్మరణీయమని ప్రశంసించారు.

చైతన్యరథం





# పేదల సేవలో చంద్రన్న

పేదల సేవలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన సీఎం చంద్రబాబుకు రేపల్లెలో ఘన స్వాగతం లభించింది. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్ అందజేశారు. అనంతరం డ్వాక్రా మహిళలతో ముఖాముఖి సమావేశమయ్యారు. అనంతరం ప్రజావేదిక సభలో ప్రసంగించారు. చీఫ్ మినిస్టర్ అంటే కామన్ మ్యాన్ అని నేను విశ్వసిస్తున్నాను. పేదలకు న్యాయం చేయాలన్న బాధ్యతతో మేం పనిచేస్తున్నాం. ప్రతి నెలా నాలుగు సార్లు ప్రజల ముందుకు వస్తున్నామని తెలిపారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని బాధ్యతగా తీసుకుని ప్రజాసేవకులుగా పని చేస్తున్నామని చెప్పారు.























# నెలరోజుల్లో డీఎస్సీ 2.0 నోటిఫికేషన్‌కు చర్యలు

- ప్రతి దశలోనూ పారదర్శకంగా ప్రక్రియ చేపట్టాలి
- టెన్త్‌లో అత్యుత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా
- 'మిషన్ మార్చ్'ను తప్పక అమలు చేయండి
- డ్రాప్ అవుట్స్‌పై సింగపూర్ మంత్రి షణ్ముగం
- సూచనను పరిగణనలోకి తీసుకోండి
- వర్సిటీలో అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు
- విద్యాశాఖ సమీక్షలో మంత్రి లోకేష్ ఆదేశం



అమరావతి(చైతన్యరథం): నెలరోజుల్లో డీఎస్సీ 2.0 నోటిఫికే షన్ విడుదల చేయడానికి ఏర్పాట్లు చేయాలని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించా రు. ఉండవల్లి నివాసంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. నోటిఫికేషన్ విడుదల నుంచి అభ్యర్థులకు పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చే వరకు ప్రతి దశలోనూ పూర్తి పారదర్శకంగా ప్రక్రియ చేపట్టాలని స్పష్టం చేశారు. దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ రిక్రూట్‌మెంట్ మోడల్‌ను ఆసక్తిగా గమనిస్తోంది, మనం అనుసరిస్తున్న విధానాలనే ఇతర రాష్ట్రాలు అనుసరించే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలో పదో తరగతి పబ్లిక్ పరీ క్షల్లో అత్యుత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా 'మిషన్ మార్చ్' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. బడి మానేసే (స్కూల్ డ్రాపౌట్) పిల్లలు భవిష్యత్తులో మాదకద్రవ్యాల (డ్రగ్స్) బారిన పడటం, అనేక సామాజిక సమస్యలకు దారితీస్తు న్నట్లు ఇటీవల తిరుపతి వచ్చిన సింగపూర్ హోంమంత్రి షణ్ముగం చెప్పారని, ఈ అంశాన్ని అధికారులంతా గమనంలోకి తీసుకోవా లన్నారు. డ్రాప్ అవుట్స్ నివారణలో కమ్యూనిటీ లీడర్లను భాగస్వా ములను చేసి 'జీరో డ్రాప్ అవుట్ మిషన్' చేపట్టాలని సూచించారు. యువత పెడదారి పట్టకుండా ఇప్పటికే 'డ్రగ్స్ వద్దు బ్రో' వంటి ప్రచార కార్యక్రమాలను పెద్దఎత్తున అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దిన నిడమర్రు స్కూల్ సందర్శనకు త్వరలో సింగపూర్ మంత్రి షణ్ముగంను ఆహ్వానిస్తా మని చెప్పారు. రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 స్కూళ్లను గుర్తించి 'లీప్ స్కూల్స్'గా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాద నలు పంపాలని ఆదేశించారు. విద్యాశాఖలో రాష్ట్రపతి ఉత్తర్వులు - 2025 అమలు విధివిధానాలపై సమీక్షించారు.

### అధ్యాపక పోస్టుల భర్తీకి ఆదేశం

రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల పరిధిలో 1,523 అధ్యాపక పోస్టుల భర్తీకి పకడ్బందీ చర్యలు చేపట్టాలని లోకేష్ ఆదేశించారు. దీనిపై ఉన్నత విద్య డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా స్పందిస్తూ అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ప్రక్రియ పూర్తయింది..డిసెంబర్‌లో రాత పరీక్ష నిర్వహణకు ఏపీపీఎస్సీ ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో క్యాంపస్‌ల ఏర్పాటుకు జేఎస్ఎస్ యూనివర్సిటీ, థాపర్ యూనివర్సిటీ, యూపీఈఎస్, జేయూఎస్ యూనివర్సిటీ, బెన్నెట్ యూనివర్సిటీ, సవిత యూని వర్సిటీ వంటివి ఆసక్తి చూపుతున్నాయని అధికారులు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ విద్యాసంస్థల క్యాంపస్‌ల ఏర్పాటుకు అవసరమైన భూమిని గుర్తించాలని, త్వరితగతిన నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు.

### ఆటిజం సెంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

రాష్ట్రంలో SALT (Supporting Andhraµs Lear ning Transformation ప్రోగ్రామ్ అమలుపై మంత్రి లోకేష్ సమీక్షిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. డిసెంబరు నాటికి తొలివిడత పూర్తవు తున్న నేపథ్యంలో మలివిడత కోసం సంప్రదించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 125 ప్రాంతాల్లో ఆటిజం సెంటర్ల ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనిపై సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు స్పందిస్తూ తొలి విడతగా 21 ఆటిజం సెంటర్ల ఏర్పాటుకు అవసరమైన కౌన్సిలర్లను గుర్తించామని చెప్పారు. ఆటిజం, భవిత సెంటర్లు సాధ్యమై నంత వరకు ఒకేచోట ఉండేలా సూచించారు. ఈ నెలాఖరుకు 14 సెంటర్ల సివిల్ కన్‌స్ట్రక్షన్స్ పూర్తి చేస్తామని చెప్పారు. ఏయూ శతాబ్ది ఉత్సవాలు పూర్తిచేసుకున్న నేపథ్యంలో విశాఖలో పబ్లిక్ లైబ్రరీ శాఖ భాగస్వామ్యంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతున్న గ్రంథాలయ నమూనాలను లోకేష్ పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో మానవవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి జే.శ్యామలరావు, ఉన్నత విద్య డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ రంజిత్ బాషా, పాఠశాల విద్య డైరెక్టర్ తమీమ్ అన్సారియా, సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, ఉన్నత విద్యామండలి ఇన్‌చార్జ్ చైర్మన్ విజయభాస్కర్, రాష్ట్ర విద్య, మౌలిక సదుపాయాల సంస్థ ఎండీ దీవెన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాతృభూమికి రావాలని ఉంది





- ఇదే నా చివరి కోరిక.. ఆదుకోండి
- అమెరికాలో క్యాన్సర్ బాధితుడి విజ్ఞప్తి
- స్పందించిన మంత్రి నారా లోకేష్
- కుటుంబానికి మద్దతుగా నిలుస్తామని భరోసా

అమరావతి(చైతన్యరథం): ఉన్నత విద్య అభ్యసించి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని అమెరికా వెళ్లిన ఓ యువకుడికి ఊహించని పరిణామం ఎదు రైంది. కొన్ని నెలలకే క్యాన్సర్ అని తేలింది. ఇటీవల ఆరోగ్యం క్షీణించిన నేపథ్యంలో స్వస్థలానికి వచ్చి కుటుంబీకులు, ఆత్మీయులతో గడపాలని ఉందని..ఇదే నా చివరి కోరిక అని తెలిపాడు. ఇందుకు ప్రభుత్వం సాయం చేయాలని అభ్యర్థించాడు. దీనిపై ఏపీ మంత్రి నారా లోకేష్ స్పందించారు. బాధిత కుటుంబంతో మాట్లాడినట్లు చెప్పారు. ఏపీకి చెందిన భరత్ పులిపాటి.. ఐదేళ్ల క్రితం అమెరికా వెళ్లారు. ఏడాది తర్వాత ప్రాణాంతక హెపటో సెల్యులార్ కార్సినోమా (కాలేయ క్యాన్సర్) బారిన పడినట్లు తేలింది.

దీంతో నాలుగేళ్ల నుంచి అక్కడే చికిత్స తీసుకుంటున్నారు. ఇటీవల ఆరోగ్యం విషమించడం తో టెక్సాస్లోని ఓ ఆసుపత్రిలో చేరారు. సోదరి ఆయ నకు అండగా నిలుస్తున్నారు. ఈదశలో మాతృభూమికి రావాలని ఉందని.. మిగతా జీవితాన్ని అక్కడే గడ పాలని ఉందని చివరి కోరికను వెల్లడించారు. అయితే అనారోగ్యం దృష్ట్యా సాధారణ కమర్షియల్ విమానం లో ప్రయాణించడం సురక్షితం కాదని, ఎయిర్ అంబు లెన్స్ సాయం అవసరమని చెప్పాడు. ఈ మేరకు ఆదుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ భరత్ వీడియో విడుదల చేయగా మంత్రి నారా లోకేష్ స్పందించారు. భరత్ సోదరితో మాట్లాడినట్లు చెప్పా రు. ఆయన ఆరోగ్యం క్షీణిస్తున్నం దున ప్రయాణాలు చేయొద్దని వైద్యబృందం సూచించినట్లు తెలిసిందని చెప్పారు. ఇలాంటి క్లిష్ట సమయంలో బాధిత కుటుం బానికి మద్దతుగా నిలుస్తామని, వారితో నిరంతరం సంప్రదింపులు జరుపుతామని తెలిపారు.

## తల్లిదండ్రుల చెంతకు క్షేమంగా...

- బాలుడు రామయ్య ఆచూకీ లభ్యం
- ఎక్స్ వేదికగా వెల్లడించిన లోకేష్
- అందరి ప్రార్థనలు ఫలించాయి
- చిన్నారిని స్కూల్‌లో చేర్చబోతున్నాం
- తండ్రికి మెరుగైన వైద్యసాయం...
- తల్లికి స్వయం ఉపాధి కల్పిస్తామని ప్రకటన
- ఇంటి స్థలం ఇచ్చేందుకు అధికారుల చర్యలు

అమరావతి(చైతన్యరథం): సామాజిక మాధ్యమా ల్లో వైరల్‌గా మారిన బాలుడు రామయ్య ఆచూకీ ఎట్టకేలకు లభించింది. ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో బాలుడిని సురక్షితంగా గుర్తించి తల్లిదండ్రుల వద్దకు చేర్చింది. ఈ విషయాన్ని ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. బాలుడు రామయ్య దొరికిన విషయా న్ని తెలియ జేయడం సంతోషంగా ఉంది.. అందరి ప్రార్థనలు ఫలించాయి.. చిన్నారిని సురక్షితంగా ఇంటికి చేర్చినట్లు తెలిపారు. గొర్రెలకాపరి రామయ్య అనేబాలుడి గురించి అందరూ నిన్నటి నుంచి సామాజిక మాధ్యమాల్లో ఎంతో ఆందోళనగా పోస్టు లు పెట్టారని గుర్తుచేశారు. చిన్నారి వీడియో చూసి కలత చెందిన ట్లు వెల్లడించారు.

నెల్లూరు జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ప్రభుత్వ విభాగాలన్నీ సమన్వయంతో పనిచేసి రామయ్యను క్షేమంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చినట్లు తెలిపారు. బాలుడిని రెసిడెన్షియల్‌స్కూల్‌లో చేర్చబోతున్నామని, అతని తండ్రికి మెరుగైన వైద్యసాయం అందించను న్నట్లు వివరించారు. బాలుడి తల్లికి స్వయం ఉపాధి కల్పించబోతున్నట్లు ప్రకటించారు. ఆ కుటుంబానికి ఇల్లు కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఆగమేఘాల పై స్పందించి బాలుడి ఆచూకీ తెలుసు కుని తల్లిదండ్రుల చెంతకు చేర్చిన నెల్లూరు కలెక్టర్ హిమాంశు శుక్లా, వివిధశాఖల అధికారులు,సిబ్బం ది, రామయ్య గురించి తన దృష్టికి తీసుకువచ్చిన ప్రతి ఒక్కరికీ లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

కడప జిల్లా బ్రహ్మంగారి మఠం మండలానికి చెందిన ఇస్తేరమ్మ, ఆశీర్వాదం చెత్త కాగితాలు ఏరుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరు ఇటీవల తమ ఇద్దరు బిడ్డలతో నెల్లూరు జిల్లా దుత్తలూరు మండలం నర్రవాడలో పడుతున్న కష్టాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో లోకేష్ తక్షణమే స్పందించారు. అదేవిధంగా కుటుంబంలోని పాపకు గుండె సంబంధిత సమస్యకు అవసరమైన ఆపరేషన్ చేయించేం దుకు అధికారులు వైద్యపరమైన చర్యలు చేపట్టారు.



# పేదల ప్రాణాలకు కొండంత భరోసా

- ఆరోగ్యం వ్యాపారం కాదు... పేదవాడి హక్కుగా భావించిన చంద్రన్న
- 'ఎన్టీఆర్ వైద్య సేవ'కు కూటమి ప్రభుత్వం బలమైన చేయూత
- ఈ పథకానికి రెండేళ్లలో రూ.7,750 కోట్లు ఖర్చు
- పేదల వైద్యానికి తూట్లు పొడిచిన జగన్‌రెడ్డి
- నెట్‌వర్క్ ఆసుపత్రులకు వైసీపీ పెట్టిన రూ.2,700 కోట్ల బకాయిలు చెల్లింపులు




## ఎన్టీఆర్ వైద్య సేవ పథకం

| చంద్రబాబునాయుడు హయాంలో | జగన్మోహన్‌రెడ్డి హయాంలో |
|---|---|
| ఎ. రెండేళ్లలో రూ.7,750 కోట్లు ఖర్చు | ఎ. ఐదేళ్లలో రూ.9వేల కోట్లు, చివరి ఏడాది రూ.2,700 కోట్లు బకాయిలు పెండింగ్ |
| బి. సగటున ఏడాదికి రూ.2,315 కోట్లు | బి. ఏడాదికి రూ.1,800 కోట్లు |
| సీ. 3,257 రకాల రోగాలకు చికిత్స | సీ. 2వేలకు పైగా రోగాలకు చికిత్స |
| డీ. లబ్ధిదారుల సంఖ్య ఏడాదికి సగటు 14లక్షలు | డీ. లబ్ధిదారుల సంఖ్య ఏడాదికి సగటు 8లక్షలు |

పేద కుటుంబాలకు ఖరీదైన వైద్యం అందుబాటులోకి తీసుకు రావాలనే లక్ష్యంతో అమలవుతున్న 'డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ' పథకాన్ని కూటమి ప్రభుత్వం మరింత బలోపేతంచేస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఈ పథకాన్ని ప్రక్షాళన చేసి నెట్‌వర్క్ ఆసుపత్రులకు సకాలంలో చెల్లింపులు చేస్తూ పేదల వైద్యానికి కొండంత బాసటగా నిలుస్తోంది. గత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం విడిచి పెట్టిన రూ.2,700కోట్ల బకాయిలను చెల్లిస్తూనే.. ఈ రెండేళ్ల కాలంలో మొత్తం రూ.7,500 కోట్ల వరకు



## కరెంట్ అనాలిసిస్

తెలుసుకుందాం | విశ్లేషిద్దాం | సిద్ధమవుదాం

ఎన్.నీలంనాయుడు, అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

నెట్‌వర్క్ ఆసుపత్రులకు బిల్లులు చెల్లించి ప్రజారోగ్యం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని ప్రదర్శించింది. ఇప్పుడు తాజాగా మరో రూ.250 కోట్లు చెల్లించింది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో అంటే ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు రూ.2,205 కోట్లు చెల్లించి ఆసుపత్రుల్లో నిరంతరాయంగా సేవలు కొనసాగేందుకు అవకాశం కల్పించింది.

పేద కుటుంబాలపై వైద్యఖర్చులభారం పడకుండా ఈ పథకం పరిధిని ప్రభుత్వం విస్తరిస్తోంది. గతంలో రూ.2లక్షలుగా ఉన్న ఉచిత వైద్య సహాయ పరిమితిని కూటమి ప్రభుత్వం రూ.5లక్షలకు పెంచింది. అలానే నగదు రహిత వైద్య సేవలను రూ.25లక్షల వరకు అందుబాటులోకి తీసుకొచ్చింది. హైబ్రిడ్ మోడల్ ద్వారా 1.43 కోట్ల బీపీఎల్ కుటుంబాలకు ఎన్టీఆర్ వైద్య సేవతో భరోసా కల్పిస్తోంది. గుండె, క్యాన్సర్, కిడ్నీ, న్యూరాలజీ వంటి ఖరీదైన చికిత్సలను కూడా పేదలకు అందుబాటులోకి రావడం ఈ పథకం ప్రాధాన్యతను మరింత పెంచింది. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చికిత్స పొందుతున్న వారి సంఖ్య నెలకు 1.04 లక్షల నుంచి 1.26 లక్షలకు పెరిగిందంటే ఈ పథకంపై ప్రజా విశ్వాసం ప్రభుత్వం చూపిస్తోన్న చిత్తశుద్ధే కారణం. పేదల ఆరోగ్యాన్ని ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్న కూటమి ప్రభుత్వం 2026-27 బడ్జెట్‌లో వైద్యారోగ్య రంగానికి రూ.19వేల కోట్లు కేటాయించింది. ఇందులో ఎన్టీఆర్ వైద్యసేవకు రూ.4వేల కోట్లు కేటాయించడం ద్వారా పేదల వైద్యానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత స్పష్టమవుతోంది. బకాయిల చెల్లింపులు, చికిత్స పరిధి విస్తరణ, నగదు రహిత వైద్య సేవల బలోపేతం, ఖరీదైన చికిత్సలను అందుబాటులోకి తీసుకురావడం వంటి చర్యలతో ఎన్టీఆర్ వైద్య సేవ పథకం పేద కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలిచే ఆరోగ్య భరోసాగా కొనసాగుతోంది.

### జగన్ పాలనలో వికటించిన ఆరోగ్య రంగం:

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక సంక్షోభంతోపాటు ఆరోగ్య రంగంకూడా అనేక సమస్యలను ఎదుర్కొంది. జాతీయ ఆరోగ్య మిషన్‌తోపాటు రాష్ట్ర ఆరోగ్యశాఖ నిధుల వినియోగంపై కూడా అనేకప్రశ్నలు తలెత్తాయి. ముఖ్యంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల విషయంలో జీవో నెం. 107, 108 తీసుకొచ్చి వైద్య సీట్లను ప్రైవేట్ పరం చేశారు. దీంతో పేద విద్యార్థులకు తీరని అన్యాయం చేసి కార్పొరేట్ వైద్యాన్ని సామాన్యులకు దూరం చేశారు. మరోవైపు మందులు, సర్జికల్ సామగ్రి సరఫరా చేసిన సంస్థలకు బకాయిలు పేరుకుపోయాయి. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు రూ.900 కోట్ల బకాయిలను చెల్లించడంతో సరఫరాదారులు మందులు, సర్జికల్ సామగ్రి అందించేందుకు తిరిగి ముందుకొచ్చారు.

ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బకాయిల చెల్లింపు, ఆసుపత్రులకు మందుల సరఫరా, వైద్య సేవల విస్తరణ వంటి అంశాలపై దృష్టి సారిస్తోంది. గత పాలనలో పేరుకు పోయిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని పునరుద్ధరించే దిశగా చర్యలు తీసుకుంటోంది. ఆరోగ్యం వ్యాపారం కాదు.. పేదవాడికి హక్కు అనే లక్ష్యంతో ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేయడం అభినందనీయం.

# పేద విద్యార్థుల అభ్యున్నతికి చంద్రబాబు కృషి

**మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి**

**సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో డైట్ ఛార్జీలు పెంపుపై హర్షం**

అమరావతి(చైతన్యరథం): పేద విద్యార్థుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి తెలిపారు. బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో డైట్ ఛార్జీలు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులివ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు.



సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో డైట్ చార్జీలు పెంచడం శుభపరిణామని పేర్కొన్నారు. మెస్ ఛార్జీల పెంపుతో విద్యార్థులకు మరింత నాణ్యమైన పౌష్టికాహారం అందిం చవచ్చని తెలిపారు.

సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని వివరించారు. కూటమి పాలనలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలను తీర్చి దిద్దుతున్నామన్నారు. పేద విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయి లో ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పమన్నారు. పేద విద్యార్థుల అభ్యున్నతికి కోసం కూటమి ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుందని స్పష్టం చేశారు.



# మహా తల్లి ఋణం తీర్చుకోలేం!

- మరో జన్మ ఉంటే బసవతారకానికి సేవకుడిగా పుట్టాలని ఉంది
- తనయుడు నందమూరి రామకృష్ణ భావోద్వేగం
- గుడివాడలో ఘనంగా స్వర్గీయ నందమూరి బసవతారకం 42వ వర్ధంతి
- ఎన్టీఆర్ ట్రస్ట్, వెనిగండ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో లెజెండరీ రక్తదాన శిబిరం, ముఖ్య అతిథిగా రామకృష్ణ
- రక్తదానం చేసిన 215 మంది దాతలు, భారీగా పాల్గొన్న విద్యార్థులు, కూటమి శ్రేణులు
- రక్తదాతలకు ప్రశంసా పత్రాలు... మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ
- ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలకు నివాళు లర్పించిన రామకృష్ణ..ఎమ్మెల్యేలు రాము, కుమార్ రాజా, ఎమ్మెల్సీ అనురాధ, కార్పొరేషన్ల చైర్మన్లు

గుడివాడ (చైతన్యరథం): మహా తల్లి బసవతారకం రుణాన్ని ఎన్నటికీ తీర్చుకోలేమని ఆమె తనయుడు నందమూరి రామకృష్ణ భావోద్వేగానికి గురయ్యారు. మరో జన్మ ఉంటే బసవతారకానికి సేవకుడిగా పుట్టాలని కోరుకుంటున్నానంటూ కన్నీటి పర్యంతమయ్యారు. స్వర్గీయ నందమూరి బసవతారకం 42వ వర్ధంతి కార్యక్రమాన్ని గుడివాడలో గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఐఎంఏ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి దివంగత ఎన్టీఆర్, బసవతారకం దంపతుల కుమారుడు నందమూరి రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్, వెనిగండ్ల ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో లెజెండరీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో 215 మంది పాల్గొని రక్తదానం చేశారు.

కార్యక్రమంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు కొనకళ్ల నారాయణరావు, రావి వెంకటేశ్వరరావు, వీరంకి గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలకు నందమూరి రామకృష్ణ, ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

బసవతారకం వర్ధంతిని పురస్కరించుకుని నిర్వహించిన రక్తదాన శిబిరంలో విద్యార్థులు, కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. రక్తదాతలకు ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున ప్రశంసా పత్రాలను నందమూరి రామకృష్ణ అందజేసి వారిని అభినందించారు. మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేసి, అనంతరం వారితో రామకృష్ణ ముఖాముఖిగా మాట్లాడారు.

ఈ సందర్భంగా నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ.. గుడివాడలో తన మాతృమూర్తి బసవతారకం వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.



తమ కుటుంబంపై గుడివాడ ప్రజలు చూపిస్తున్న ఆప్యాయత, అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంతమంది స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో పాల్గొని సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావడం ఆనందంగా ఉందన్నారు. అందరి సమక్షంలో మాతృమూర్తి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని రామకృష్ణ పేర్కొన్నారు. భువనేశ్వరి నేతృత్వంలో ఎన్టీఆర్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్ విజయవంతంగా సేవలందిస్తోందని, రక్తదానానికి మించిన దానం మరొకటి లేదని అన్నారు.

బసవతారకం ప్రేమ, ఓర్పు, సహనానికి మారుపేరని రామకృష్ణ అన్నారు. ఆమె గురించి ఎన్నో విషయాలు చెప్పాలని ఉందంటూ మాతృమూర్తి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఎన్టీఆర్ సినిమా రంగంలో బిజీగా ఉన్న సమయంలో, ఊరు కాని ఊరు.. భాష తెలియని మద్రాసులో 25 మంది సభ్యులతో కూడిన ఉమ్మడి కుటుంబాన్ని బసవతారకం ఎంతో కష్టపడి ముందుకు నడిపించారని గుర్తుచేశారు. ఎన్టీఆర్ ఎంత కష్టపడి పనిచేసేవారో, ఆయనకు బసవతారకం అంతే చేదోడువాదోడుగా నిలిచేవారని అన్నారు. కుటుంబ బాధ్యతలను యంత్రంలా నిర్వర్తిస్తూ, ఎన్టీఆర్‌కు అండగా నిలిచారని పేర్కొన్నారు.

ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వస్తారన్న విషయం కుటుంబంలో ఎవరికీ తెలియదని, ఆ విషయం ఒక్క బసవతారకానికి మాత్రమే తెలుసని రామకృష్ణ చెప్పారు. టీడీపీ ఆవిర్భావం, ఎన్టీఆర్ సాధించిన అనేక విజయాల వెనుక బసవతారకం ప్రోత్సాహం, సహకారం ఎంతో ఉందన్నారు. రాజకీయంగా ఎన్నో సవాళ్లు, కుట్రలు ఎదురైన సమయంలోనూ బసవతారకం ఎన్టీఆర్‌కు వెన్నంటి నిలిచి ధైర్యం చెప్పారని గుర్తుచేశారు.

## ఎన్టీఆర్‌తో గుడివాడ పేరు విశ్వవ్యాప్తం: ఎమ్మెల్యే రాము

గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. గుడివాడ అంటే ఎన్టీఆర్ పోటీ చేసిన నియోజకవర్గం మాత్రమే కాదని, ఎన్టీఆర్ సొంత నియోజకవర్గంగా గుడివాడ ప్రజలందరూ భావిస్తారని అన్నారు. గుడివాడ గడ్డపై పుట్టి పెరిగిన ఎన్టీఆర్ పేరు తమందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. గుడివాడ అంటే ఎన్టీఆర్.. ఎన్టీఆర్ అంటే గుడివాడ అనేంతగా ఈ ప్రాంతానికి ఆయనతో విడదీయరాని అనుబంధం ఉందన్నారు. ఎన్టీఆర్ జీవిత భాగస్వామి బసవతారకం కూడా గుడివాడ ప్రాంతానికి చెందినవారు కావడం గుడివాడ ప్రజలకు మరింత గర్వకారణమని అన్నారు. ఎన్టీఆర్, బసవతారకంలను గుడివాడ ప్రజలు తమ కుటుంబ సభ్యులుగానే భావిస్తారని తెలిపారు. గుడివాడ పేరును విశ్వవ్యాప్తం చేసిన మహానుభావుడు ఎన్టీఆర్ అని రాము పేర్కొన్నారు. గుడివాడ టీడీపీకి పుణ్యక్షేత్రం లాంటిదని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్న విషయాన్ని గుర్తుచేశారు. ఎన్టీఆర్ ఖ్యాతికి సరితూగే వ్యక్తి మరొకరు లేరని, ఆయన అంతటి స్థాయికి ఎదగడంలో బసవతారకం అందించిన సహకారం, త్యాగం, ప్రోత్సాహం ఎంతటి పాత్ర పోషించాయో అర్థం చేసుకోవచ్చన్నారు. నందమూరి రామకృష్ణ తన మాతృమూర్తి గురించి చెప్పిన విషయాలు వింటుంటే బసవతారకం కుటుంబం కోసం చేసిన కష్టం, త్యాగం ఎంత గొప్పదో తెలుస్తోందన్నారు. ఎన్టీఆర్ తరువాతి తరాలు సైతం గుడివాడకు ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరమని చెప్పారు. పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్ పేరుతో ఏర్పడిన ఎన్టీఆర్ ట్రస్ట్ సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులోనూ ప్రజలకు మేలు చేసే కార్యక్రమాల్లో ఎన్టీఆర్ కుటుంబంతో కలిసి పనిచేస్తామని రాము తెలిపారు.

## ఎన్టీఆర్ విజయాల వెనుక బసవతారకం: ఎమ్మెల్యే కుమార్ రాజా

పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ.. ప్రతి పురుషుడి విజయం వెనుక ఒక మహిళ ఉంటుందనే మాటకు బసవతారకం జీవితం నిదర్శనమన్నారు. యుగపురుషుడు ఎన్టీఆర్ అడుగడుగునా సాధించిన విజయాల వెనుక బసవతారకం అందించిన సహకారం, ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. బసవతారకం మరణించి 42 ఏళ్లు గడిచినా ఆమె జ్ఞాపకాలను స్మరించుకుంటూ ఇంతమంది కలిసి సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం ఆమెపై ఉన్న అభిమానానికి నిదర్శనమన్నారు. నందమూరి, నారా కుటుంబాలు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

## అమ్మలా ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు: ఎమ్మెల్సీ పంచుమర్తి

ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ.. బసవతారకం వర్ధంతి సందర్భంగా నిర్వహించిన సేవా కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ రాష్ట్ర ప్రజలకు అమ్మలాంటి సేవలు అందిస్తోందని పేర్కొన్నారు. తలసేమియా బాధితులకు మెరుగైన జీవితం అందించేందుకు భువనేశ్వరి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అమరావతిలో క్యాన్సర్ ఆసుపత్రి కూడా రాబోతోందని చెప్పారు.

కృష్ణాజిల్లా టీడీపీ అధ్యక్షుడు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి మాట్లాడుతూ.. బసవతారకం వర్ధంతి సందర్భంగా ఇంత చక్కటి రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు అభినందనలు తెలిపారు. బసవతారకం జ్ఞాపకార్థం నిర్వహించిన కార్యక్రమం ద్వారా ఎంతోమంది ప్రాణాలకు ఉపయోగపడే రక్తాన్ని సేకరించడం అభినందనీయమన్నారు.

ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ రాజకీయ, సామాజిక ప్రయాణంలో బసవతారకం వెన్నుదన్నుగా నిలిచారని అన్నారు. బసవతారకానికి గుడివాడతో ఎంతో అనుబంధం ఉందని, ఆమె తన ఇద్దరు బిడ్డలకు గుడివాడలో జన్మనిచ్చారని గుర్తుచేశారు. ఎన్టీఆర్ ప్రాతినిధ్యం వహించిన గుడివాడలోనే ఆయన జీవిత భాగస్వామి బసవతారకం వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. ఈ శిబిరంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయడం సంతోషకరమన్నారు.

గుడివాడ మాజీ ఎమ్మెల్యే, ఏపీ ఎస్‌డబ్ల్యూసీ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. మహా తల్లి బసవతారకానికి నివాళిగా పది మందికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ సేవా భావంతో అందిస్తున్న కార్యక్రమాలు ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని పేర్కొన్నారు.

కార్యక్రమం అనంతరం నందమూరి రామకృష్ణను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నాయకులు ఘనంగా సత్కరించారు. మహిళలకు కుట్టు మిషన్లు అందజేసిన అనంతరం రామకృష్ణ వారితో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. బసవతారకం వర్ధంతి సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరం, సేవా కార్యక్రమాలు ఘనంగా ముగిశాయి.

ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎమ్మెస్ బేగ్, గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల టీడీపీ అధ్యక్షులు పంద్రాజు సాంబశివరావు, వాసే మురళి, దానేటి సన్యాసిరావు, పోలవరపు వెంకట్రావు, గుడివాడ, గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్లు చాట్రగడ్డ రవికుమార్, పొట్లూరి రవి, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, నాయకులు సాయన రాజేష్, బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ సురే లక్ష్మీనారాయణ గాంధీ, గుడివాడ బీజేపీ అధ్యక్షుడు ఆర్కే, టీడీపీ నాయకులు లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహన్రావు, బొంబాయి శ్రీను, యార్లగడ్డ సుధారాణి, ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ మెడికల్ బృందం, గుడివాడ నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, టౌన్ పరిధిలోని కూటమి నాయకులు, వివిధ కళాశాలల విద్యార్థులు, పెద్ద సంఖ్యలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.





# ‘స్థానికం’లో బీసీలకు 34శాతం కోటా..కూటమి ధ్యేయం

- **జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు సీఎం చంద్రబాబు ధ్యేయం**
- **బీసీల రిజర్వేషన్ తగ్గించిన దుర్మార్గుడు జగన్ రెడ్డి**
- **రాజకీయంగా అణగదొక్కడమే జగన్ లక్ష్యం**
- **నా బీసీలు అంటూనే ఐదేళ్ల పాలనలో ఊచకోత కోశాడు**
- **151 నుండి 11స్థానాలకు పడిపోయేసరికి బీసీలపై ప్రేమ పుట్టుకొచ్చిందా?**
- **ఎన్ని విన్యాసాలు చేసినా జగన్‌ను బీసీలు నమ్మబోరు**
- **మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టీకరణ**



అమరావతి (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నది కూటమి ప్రభుత్వం ధ్యేయమని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు బీసీలు చేసిన సేవలు మరువలేనివి.. బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి జగన్మోహన్ రెడ్డి సైకో పాలనను అంతం చేసి, బీసీల పక్షపాతి చంద్రబాబుని ముఖ్యమంత్రిగా గెలిపించారన్నారు.

**బీసీలకు 34శాతం రిజర్వేషన్ కూటమి ప్రభుత్వం లక్ష్యం**

బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలన్నదే సీఎం చంద్రబాబు ధ్యేయం, కూటమి ప్రభుత్వం లక్ష్యం. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టణ స్థానిక ఎన్నికల్లో బీసీలకు 33.33 శాతం, గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 34శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ప్రభుత్వం దృఢమైన సంకల్పంతో ఉంది. జగన్మోహన్ రెడ్డి తన ప్రభుత్వ పతనానికి బీసీలే కారణమని తెలుసుకుని నేడు బీసీలపై కక్షసాధిస్తున్నాడు. అధికారదాహంతో రగిలిపోతున్న జగన్మోహన్ రెడ్డికి ఉన్నపళంగా తమపై ప్రేమ పుట్టుకురావడం దేనికి నిదర్శనమో బీసీలందరికీ తెలుసు. 2019లో చెప్పినట్లు బీసీలకు మరోసారి మాయమాటలు చెప్పి, అధికారాన్ని చేజిక్కించుకుని బీసీలను అధఃపాతాళానికి తొక్కేయాలన్నదే జగన్మోహన్ రెడ్డి, గొడ్డలిపార్టీ లక్ష్యం. అందులో భాగంగానే బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ అమలు చేయకూడదంటూ తన కులస్థులతో కోర్టుల్లో కేసులు వేసి పైశాచికానందం పొందుతున్నాడని మంత్రి పార్థసారథి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**బీసీలను అన్ని విధాలా ముందుకు నడిపింది తెలుగుదేశమే**

బీసీలను రాజకీయంగా, ఆర్థికంగా అన్ని విధాలా ముందుకు నడిపించిన ఘనత తెలుగుదేశంపార్టీది. స్వర్గీయ నందమూరి తారకరామారావు బీసీలకు రాజకీయాల్లో 24శాతం రిజర్వేషన్ ఇచ్చి ప్రోత్సహించారు. ఎన్టీఆర్ తదనంతరం బీసీలను అభ్యున్నతిని కాంక్షించే విజనరీ లీడర్ చంద్రబాబు బీసీల రాజకీయ రిజర్వేషన్‌ను 34శాతానికి పెంచి ఎంతోమంది గొప్ప నాయకులను ఈ రాష్ట్రానికి అందించారు. బీసీలను ఎప్పుడూ బానిసల్లా చూసే జగన్మోహన్ రెడ్డి, బీసీలను ఎదగకుండా చేయడమే ఆయన పార్టీ టార్గెట్ గా పెట్టుకున్నారు. అందుకే తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను 24 శాతానికి కుదించి 16,800మంది బీసీలకు రాజకీయ పదవులు దక్కకుండా మోసం చేశాడు. కేవలం తన సామాజికవర్గానికి మాత్రమే అత్యున్నత పదవులు కట్టబెట్టి కులతత్వాన్ని చాటుకున్న కులోన్మాది జగన్మోహన్ రెడ్డి అని మంత్రి పార్థసారథి మండిపడ్డారు.

**విధులు, నిధులు లేని కార్పొరేషన్లతో మోసం చేసిన జగన్**

వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు విధులు, నిధులు లేని కార్పొరేషన్లు ఇచ్చి మోసం చేశాడు. కనీసం కార్యాలయాలు కూడా లేకుండా బీసీలపట్ల తనకున్న చులకన భావాన్ని నిరూపించాడు. అయినప్పటికీ బీసీలు ఎవరూ మాట్లాడకుండా చేశాడు. జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనను, బీసీలపట్ల ఆయనకున్న చులకన భావాన్ని ఎత్తిచూపిన వాళ్లను ఏ విధంగా అంతం చేశాడో రాష్ట్రమంతా చూసింది. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో బీసీల రక్తం ఏరులైపారింది. తోట చంద్రయ్యలాంటి బీసీ బిడ్డలను నడిరోడ్డుమీద గొడ్డలిపార్టీ సైకోలు గొంతుకోసి చంపితే హంతకులకు కొమ్ముకాసిన బీసీల ద్రోహి జగన్మోహన్ రెడ్డి. బీసీ సబ్ ప్లాన్ నిధులను సైతం తన తాడేపల్లి ఖజానాకు మలచుకుని బీసీల అభివృద్ధిని అడ్డుకున్నాడు. ఇలా చెప్పుకుంటూ పోతే వైసీపీ ఐదేళ్ల పాలనలో బీసీలకు జగన్ చేసిన అన్యాయాలు లెక్కకుమించి ఉన్నాయని మంత్రి పార్థసారథి దుయ్యబట్టారు.

**అధికారం కోసమే జగన్ కపట ప్రేమ**

151 సీట్ల నుండి 11సీట్లకు పడిపోయేసరికి నేడు జగన్మోహన్ రెడ్డి, గొడ్డలి పార్టీ నేతలకు బీసీలు గుర్తుకొచ్చి మొసలికన్నీరు కారుస్తున్నారు. ఇవేవీ నమ్మడానికి బీసీలు సిద్ధంగా లేరు. జగన్మోహన్ రెడ్డి తలకిందులుగా తపస్సు చేసినా బీసీల మన్ననలు పొందలేడు, బీసీలు జగన్‌ను ఆదరించబోరని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు.

## ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే కూటమి ధ్యేయం

- **రెండేళ్లలో చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమం ప్రజలు తెలుసుకోవాలి**
- **ప్రజలతో మంత్రి కొల్లు రవీంద్ర**
- **మచిలీపట్నం వార్డుల్లో విస్తృత పర్యటన**



మచిలీపట్నం (చైతన్యరథం): ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలోని మాచవరం కోతిబొమ్మ సెంటర్ నుండి రైలు పేట స్కూల్ రోడ్డు, జనశక్తి నగర్ వరకు గురువారం ప్రజలతో మంత్రి మమేకమయ్యారు. గత రెండు సంవత్సరాల్లో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని ప్రజలకు వివరించారు. గత రెండు సంవత్సరాల్లో సాధించిన అభివృద్ధిపై ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు.

గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం సంక్షేమం పేరుతో ప్రజల్ని దగా చేసింది. ఏటా పెన్షన్ పెంపు పేరుతో మోసం చేసింది. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హామీ మేరకు రూ.4 వేల పెన్షన్ అందిస్తున్నాం. రాష్ట్రంలో సుమారు 62 లక్షల మందికి పెన్షన్ అందిస్తున్నాం. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఉచిత గ్యాస్, ఉచిత బస్సు వంటి సూపర్ సిక్స్ పథకాలను పకడ్బందీగా అమలు చేశాం. అభివృద్ధిలో కూడా ఎన్నడూ లేని విధంగా మచిలీపట్నం మున్సిపాలిటీ పరిధిలో ఏకంగా రూ.52 కోట్ల హామ్ నిధులతో పనులు చేపట్టాం. గ్రామీణ ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వం నుండి మంజూరైన రూ.80 కోట్లతో పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు సంక్షేమంతో పాటుగా అభివృద్ధి కూడా అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. జగన్ రెడ్డి సహా గొడ్డలి పార్టీ నాయకులు బందరు పోర్టును గోగలేరుకు తరలించాలని కుట్రలు చేసినప్పటికీ.. పోరాటాలు చేసి సాధించుకున్నాం. వచ్చే ఏడాది నాటికి బందరు పోర్టుకు షిప్ రావడం తథ్యం. అదే సమయంలో బందరు పోర్టుకు అనుబంధంగా గోవాషిప్ యార్డ్ కంపెనీకూడా వస్తోంది. సుమారు రూ.8000 కోట్ల పెట్టుబడితో ఏకంగా 10 వేల మందికి ఉపాధి కల్పించబోతున్నాం.ఈ పరిశ్రమకు అనుబంధంగా మరో రూ.10 వేల కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది.బందరులో పెట్టుబడులు పెట్టించడమే కాకుండా.. ఈ ప్రాంత యువతకు, మహిళలకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించా లనే లక్ష్యంతో పని చేస్తున్నాం. బ్రిటీష్ పాలనలో చారిత్రక వైభవం కలిగిన బందరు ప్రాంతా నికి నూతన శోభ తీసుకు రావాలనే లక్ష్యంతోనే మంగినపూడి తీరంలో 63 అడుగుల మహాగణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశాం.దాన్ని కూడా వైసీపీ నేతలు విమర్శించడం సిగ్గుచేటు. మహాగణపతి ఆశీస్సులతో ఈప్రాంతానికి మేలు జరగాలన్నదే తన లక్ష్యమని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, ఇతర సీనియర్ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అతిపెద్ద ఉద్యానవన క్షేత్రంగా రాయలసీమ

- **రూ.లక్ష కోట్లతో హార్టీకల్చర్ హబ్ ఏర్పాటుకు నేడు శ్రీకారం**
- **కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ పవన్ చేతుల మీదుగా ప్రారంభం**
- **మారనున్న రాయలసీమ రూపు రేఖలు: మంత్రి సవిత**



పెనుకొండ/శ్రీసత్యసాయి (చైతన్యరథం): రూ.లక్ష కోట్లతో ప్రారంభించనున్న హార్టీకల్చర్ హబ్ తో దేశంలోనే రాయలసీమ అతిపెద్ద ఉద్యానవన క్షేత్రంగా మారబోతోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) ద్వారా ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు శుక్రవారం శ్రీకారం చుడుతున్నామన్నారు. సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేతుల మీదుగా ఈ ప్రాజెక్ట్ ను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. గ్లోబర్ హార్టీకల్చర్ హబ్ తో రాయలసీమ రూపురేఖలు మారిపోతున్నాయన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. ఒకప్పుడు రాళ్లసీమగా మారిన రాయలసీమ సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో సస్యశ్యామలంగా మారుతోందన్నారు. ఇప్పటికే రాయసీమలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పెద్ద ఎత్తున చేపట్టారన్నారు. ఇపుడు రూ.లక్ష కోట్లతో రాయలసీమలో హార్టీకల్చర్ హబ్ ఏర్పాటుకు నిర్ణయించారన్నారు. ఈ ప్రాజెక్టుతో రాయలసీమలో వాణిజ్య పంటలు సాగుకు పెద్ద ఎత్తున అవకాశం కలుగుతుందన్నారు. రాబోయే రెండున్నర సంవత్సరాల్లో రాయలసీమ దేశంలో అతిపెద్ద ఉద్యాన పంటల క్షేత్రంగా ఆవిర్భవించనుందని మంత్రి సవిత తెలిపారు.

**రూ.26 వేల కోట్ల సాగునీటి ప్రాజెక్టుల పూర్తి**

హార్టీకల్చర్ హబ్ ప్రాజెక్టులో భాగంగా 201 క్లస్టర్లలో వినూత్న ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. 14.41 లక్షల హెక్టార్లకు ఉద్యాన సాగు విస్తీర్ణం పెరుగుతుందన్నారు. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి పెంచేలా మైక్రో ఇరిగేషన్ కు మరింతపెద్ద పీట వేస్తున్నామన్నారు. పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. సాగునీటి రంగానికి రూ. 26 వేల కోట్లను వెచ్చిస్తున్నామని, ఈ నిధులతో రాయలసీమలోని 52 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయనున్నామని తెలిపారు. పంట నిల్వ చేయడానికి కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు చేస్తున్నామన్నారు. వాటి ద్వారా పంట వృథాను అరికట్టడమే కాకుండా, రైతులకు ఆర్థిక మేలు కలుగుతుందన్నారు.

**సీమకు సాగు, తాగునీరిచ్చిన ఘనత చంద్రబాబుదే..**

అయిదేళ్ల జగన్ పాలనలో రాయలసీమకు, ఈ ప్రాంత రైతంగానికి చేసిందేమీ లేదని మంత్రి సవిత విమర్శించారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులను నిర్మించిన ఘనత అన్న ఎన్టీఆర్‌ది, సీఎం చంద్రబాబుదేనన్నారు. మడకశిరకు, కుప్పానికి, పులివెందులకు కృష్ణా జలాలు అందించన ఘనత సీఎం చంద్రబాబునాయుడిదేనన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమలోని ప్రతి ఎకరాకూ నీరందిస్తామని మంత్రి సవిత తెలిపారు.

రాయలసీమలో ఒకవైపు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంతో పెద్ద ఎత్తున పరిశ్రమలను కూటమి ప్రభుత్వం ఏర్పటు చేస్తోందని మంత్రి సవిత తెలిపారు. అక్టోబర్ రెండో తేదీన గాంధీ మహాత్ముని జయంతి సందర్భంగా మదనపల్లెలో సీఎం చంద్రబాబునాయుడు, కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేతుల మీదుగా హార్టీకల్చర్ హబ్‌కు శ్రీకారం చుడుతు న్నామన్నారు. రూ.లక్ష కోట్లతో హార్టీ కల్చర్ హబ్ ఏర్పాటుతో రాయలసీమ రూపు రేఖలే మారిపోతాయన్నారు. రాళ్ల సీమను రతనాల సీమగా మారుస్తున్న సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు.

# ప్రగతి పథంలో మచిలీపట్నం

- **దశాబ్దాల సమస్యలకు కూటమి ప్రభుత్వంలో పరిష్కారం**
- **తాగునీరు, డ్రైనేజీలు, రోడ్లు, కాలువల అభివృద్ధికి పెద్దపీట**
- **సీతారాంపురంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ హయాంలో మచిలీపట్నం నియోజకవర్గం ప్రగతి పథంలో నడుస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం రూరల్ మండలంలోని సీతారాంపురంలో గురువారం మంత్రి పర్యటించారు. వృద్ధులు, దివ్యాంగులకు పెన్షన్లు, భూమి పట్టాలు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ప్రగతి రథాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే అభివృద్ధి కనిపిస్తోందన్నారు. త్వరలోనే అన్ని గ్రామాల్లో మురుగునీటి కాలువలు శుభ్రం చేస్తాం. తాగునీటి పైపు లైన్లు పూర్తి చేస్తాం. గతేడాది రూ.54 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేశాం. మరో రూ.80 కోట్లు మంజూరవ్వగా రూ.20 లక్షలు సీతారాంపాలేనికి మంజూరు చేశామని తెలిపారు.

మచిలీపట్నం మూడు స్తంభాల సెంటర్ రోడ్డులో జరుగుతున్న వాటర్ పైప్‌లైన్ మరమ్మత్తు పనులతో పాటు రోడ్డు అభివృద్ధి పనుల పురోగతిని మంత్రి పరిశీలించారు. పనుల నాణ్యత, వేగంపై అధికారులతో సమీక్షించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మచిలీపట్నం అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పన ప్రభుత్వ ప్రాధాన్యతగా చెప్పారు. నాణ్యతతో కూడిన పనులు సకాలంలో పూర్తయ్యేలా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.

సీతారాంపురం గ్రామంలో రూ.14.70 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో నాణ్యమైన మౌలిక వసతులు కల్పిస్తూ, ప్రతి ఇంటికి అభివృద్ధి ఫలాలు అందేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నిర్వహించిన గ్రామ సభలో ప్రజలతో కలిసి పాల్గొని గ్రామ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. సీతారాంపురం గ్రామంలో 870 మంది రైతులకు రూ.1 కోటి 20 లక్షల మేరకు అన్నదాత సుఖీభవ, 254 మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, 215 మందికి తల్లికి వందనం, 16 మందికి ఆటోడ్రైవర్ల సేవలో, 27 మందికి హార్టికల్చర్ ద్వారా ఆర్థిక సాయం అందుతోందని తెలిపారు. గ్రామంలో రూ.88 లక్షల వ్యయంతో మంచినీటి సౌకర్యం, రోడ్లు-డ్రైనేజీ, ఇంటింటికీ కుళాయి వంటి మౌలిక సదుపాయాలు కల్పించాం. ఉచిత బస్సు వంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.

**భారీ పెట్టుబడులు**

బందరు పోర్టు పూర్తి చేసేందుకు మేము శ్రమిస్తే మాపై విమర్శలు చేశారు. ఒక సంస్థ కోసం ఏడాది కాలంగా కష్టబడి చివరికి ఈ ప్రాంతంలో పెట్టుబడి పెట్టేందుకు ఒప్పించాం. ఈ ప్రాంతానికి ఉన్న విఘ్నాలన్నీ తొలగి అభివృద్ధి జరగాలని వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటే.. మొదటి రోజు భారీ ప్రాజెక్ట్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపితే.. చివరి రోజు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆ ప్రాజెక్టు ద్వారా రూ.8000 కోట్ల పెట్టుబడితో పాటు 10 వేల మందికి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. అందుకు అనుబంధంగా మరో 10 వేల కోట్ల పెట్టుబడులు కూడా వచ్చే అవకాశం ఉంది. వీబీ జీ రాంజీ పథకం ద్వారా మంజూరైన రూ.44 లక్షల విలువైన పనులకు శంకుస్థాపన చేశాం. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా రూ.11 వేల కోట్ల విలువైన పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామ స్వరాజ్యానికి ప్రాధాన్యమిచ్చాం. తాగు, సాగునీటి పథకాలన్నీ ప్రారంభిస్తున్నాం. మచిలీపట్నంలో రూ.80 కోట్లు మంజూరు చేయడం ఆనందంగా ఉంది. వైద్యారోగ్య రంగంలో వినూత్న మార్పులు తీసుకొస్తున్నాం. అందుకు ఈ ప్రాంతంలో మూడు పీహెచ్సీలు మంజూరు కావడం ఆనందకరమని మంత్రి పేర్కొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో నూరు శాతం విజయమే లక్ష్యం

- **నాయకులు, శ్రేణులు సమష్టిగా కృషి చేయాలి**
- **ఇంధనశాఖ మంత్రి, పశ్చిమ గోదావరి జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపు**



భీమవరం (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి టీడీపీ శ్రేణులు, నాయకులందరూ కలిసికట్టుగా కృషి చేయాలని రాష్ట్ర ఇంధనశాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపు ఇచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ సమావేశం జిల్లా పార్టీ అధ్యక్షుడు, పొలిట్‌బ్యూరో సభ్యుడు మంతెన రామరాజు అధ్యక్షతన జిల్లా టీడీపీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో నూరు శాతం కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలని టీడీపీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల పశ్చిమగోదావరి జిల్లా పరిశీలకుడు రాజ్యసభ సభ్యుడు భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధిని ప్రజలకు తెలియచేస్తూ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించుకున్నామని ప్రతినిత్యం ప్రజలలో మమేకమైన వారికే స్థానిక సంస్థల ఎన్నికలలో టికెట్లు లభిస్తాయన్నారు.

పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలపై వైసీపీ నేతలు హైకోర్టుకు వెళ్లి  రద్దు చేయించారన్నారు. దీనిపై సుప్రీంకోర్టుకు వెళ్లేలా అధికారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారని బీసీలంతా ఇది గమనించి బీసీల పట్ల వైసీపీ వ్యవహరిస్తున్న తీరును ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు.

తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో గతంలో విజయం సాధించిన వారితో పాటు యువతకు ప్రాధాన్యం కల్పించనున్నామన్నారు.

భీమవరం టిడిపి ఇన్చార్జి, మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ జనసేన ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాలలో టీడీపీకి చైర్మన్, ఎంపీపీ, జడ్పీటీసీ పదవులు కేటాయించాలని వినతి పత్రాలను సమర్పించారు.

టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం ప్రజా శ్రేయస్సుకి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని వారి సౌరద్యంలో స్థానిక సంస్థల ఎన్నికల విజయానికి కృషి చేద్దామన్నారు.

టీడీపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఉమన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్ పర్సన్ పీతల సుజాత మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా టీడీపీకి కంచుకోట అని కూటమి అభ్యర్థుల విజయ కోసం నాయకులంతా కష్టపడి పనిచేయాలన్నారు.

తాడేపల్లిగూడెం టీడీపీ ఇన్చార్జి, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ వలవల మల్లికార్జునరావు, నరసాపురం టీడీపీ ఇన్చార్జి పొత్తూరి రామాంజనేయరాజు మాట్లాడుతూ గొడ్డలి పార్టీ నాయకులు బీసీల అణిచివేత కోసం కోర్టులను ఆశ్రయిస్తూ వారి అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారని విమర్శించారు.

ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర మాజీ కోశాధికారి మెంటే పార్థసారథి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గొర్రెల శ్రీధర్,  జిల్లా ప్రధాన కార్యదర్శి పీతల మోహన్, ఉపాధ్యక్షుడు మామిడిశెట్టి ప్రసాద్, కార్యాలయ కార్యదర్శి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పులూరి చంద్రశేఖర్, అధికార ప్రతినిధి కడలి నెహ్రూ, జిల్లా కార్యదర్శి రేవు వెంకన్న, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కర్నేనేని గౌరునాయుడు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చుక్క సాయిబాబు, రైతు సంఘ జిల్లా అధ్యక్షుడు పాతూరి రాంప్రసాద్ చౌదరి, కార్పొరేషన్ చైర్మన్లు గంటా త్రిమూర్తులు, కొల్లు పెద్దిరాజు, ఆకాశపు స్వామి, రాష్ట్ర, జిల్లా కమిటీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ఎన్డీఏ కూటమి జిల్లా సమన్వయ కమిటీ సమీక్ష**

పశ్చిమ గోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షుడు మంతెన రామరాజు నివాసంలో జిల్లా ఎన్డీఏ కూటమి సమన్వయ కమిటీ సభ్యులు, స్థానిక జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొని త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా పరిశీలకుడు రాజ్యసభ సభ్యుడు భాష్యం రామకృష్ణ, డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణంరాజు, జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాజ్యసభ సభ్యుడు పాక వెంకట సత్యనారాయణ, ఆచంట, తణుకు, ఉంగుటూరు, నర్సాపురం ఎమ్మెల్యేలు పితాని సత్యనారాయణ, ఆరిమిల్లి రాధాకృష్ణ, పత్సమట్ల ధర్మరాజు, బొమ్మిడి నాయకర్, తాడేపల్లిగూడెం, నర్సాపురం టీడీపీ ఇన్చార్జిలు వలవల మల్లికార్జునరావు పొత్తూరి రామాంజనేయరాజు, ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్ పర్సన్ పీతల సుజాత, ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు, డీసీఎంఎస్ జిల్లా చైర్మన్ చాగంటి మురళీకృష్ణ, ఏపీఐఐసీ డైరెక్టర్ చనమల చంద్రశేఖర్, సమన్వయ కమిటీ సభ్యురాలు గవరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్లు..
# హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు ప్రభుత్వం

- **బీసీల కోసం సీఎం చంద్రబాబు న్యాయపోరాటం**
- **34 శాతం కోటాకు కట్టుబడిన టీడీపీ**
- **బలహీనవర్గాల ద్రోహి జగన్ రెడ్డి**
- **వారు ఎదగకూడదనే ఫ్యూడల్ మనస్తత్వం గొడ్డలిపార్టీది, దొడ్డిదారిన కోర్టుల్లో కేసులు**
- **బీసీల సంక్షేమానికి, ఉన్నతికి కట్టుబడిన టీడీపీ**
- **ఎంపీ చింతకాయల విజయ్ స్పష్టీకరణ**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో బీసీ సంక్షేమం, వారి రాజకీయ సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో అడుగులు వేస్తుంటే, వైఎస్సార్సీపీ ఓర్వలేక నీచ రాజకీయాలకు పాల్పడుతోందని ఎంపీ చింతకాయల విజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీసీలు కేవలం ఓటర్లుగానే మిగిలిపోకూడదు.. పాలసీ మేకింగ్‌లో కీలక భాగస్వాములు కావాలి, స్థానిక నాయకులుగా ఎదిగి రాజకీయ సాధికారత సాధించాలన్నదే సీఎం చంద్రబాబు సంకల్పం అన్నారు. బీసీలు అంటే వెనుకబడిన వర్గాలు కాదు.. ఆంధ్రప్రదేశ్‌కి పట్టుకొమ్మలు..'బెస్ట్ క్లాస్'గా నిలబెట్టాలనే ఆలోచన తెలుగుదేశం పార్టీ డీఎన్ఏలోనే ఉందని స్పష్టం చేశారు.

**బీసీల సంక్షేమానికి కట్టుబడిన టీడీపీ**

మొదటి నుంచీ బీసీలకు అండగా నిలిచింది తెలుగుదేశం పార్టీయే. 1987లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లను టీడీపీ తీసుకొచ్చింది. ఆ తర్వాత 1995లో చంద్రబాబు నాయుడు ఆ రిజర్వేషన్లను ఏకంగా 34 శాతానికి పెంచి స్థానిక సంస్థల్లో బీసీలను అగ్రస్థానంలో నిలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటకు కట్టుబడి జీవో నెం. 105, జీవో నెం. 1065 తీసుకొచ్చి స్థానిక ఎన్నికల్లో బీసీలకు మళ్లీ 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు రాష్ట్రంలోని బీసీలందరూ చంద్రబాబు నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ పండుగ చేసుకున్నారు. బీసీల ఉన్నతిని చూసి ఓర్వలేని వైఎస్సార్సీపీ.. ఎన్నికలు ఆగిపోతే స్థానిక అభివృద్ధి ఆగిపోతుందని తెలిసినా, దొడ్డిదారిన ఎవరో వ్యక్తుల చేత హైకోర్టులో పిటిషన్లు వేయించి స్టే తెచ్చే కుట్రలకు దిగింది. స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకోవడమే కాకుండా బీసీలకు తీరని అన్యాయం చేస్తూ వెన్నుపోటు పొడిచింది. వైఎస్సార్సీపీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా కూటమి ప్రభుత్వం వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు. బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 34 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చంద్రబాబు గట్టి సంకల్పంతో న్యాయపోరాటానికి సిద్ధమయ్యారు. ఈ విషయంపై తక్షణమే సుప్రీంకోర్టును ఆశ్రయించి, బీసీల హక్కులను కాపాడతామని చింతకాయల విజయ్ స్పష్టం చేశారు.

**బీసీలు ఎదగకూడదనే జగన్ ఫ్యూడల్ మనస్తత్వం**

వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో బీసీల రిజర్వేషన్ల కోతకు గురైతే పట్టించుకోని వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఇప్పుడు కూటమి ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్లు ఇస్తుంటే ఓర్వలేక దొడ్డిదారిన కోర్టుల్లో అడ్డుకుంటున్నారని ఎంపీ విజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో హైకోర్టు తీర్పుతో బీసీ రిజర్వేషన్లు 34 శాతం నుంచి 24 శాతానికి పడిపోయినప్పుడు.. జగన్మోహన్ రెడ్డి కనీసం సుప్రీంకోర్టును ఆశ్రయించకుండా "అలా వదిలేయండి" అంటూ చేతులెత్తేశారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం బీసీల హక్కుల కోసం దృఢసంకల్పంతో నిలబడి సుప్రీంకోర్టు తలుపు తడుతోంది. ఈ వ్యత్యాసాన్ని ప్రజలందరూ గమనించాలి. జగన్మోహన్ రెడ్డికి బీసీలు ఎప్పుడూ తమ కాళ్ల కింద బానిసలుగానే పడి ఉండాలి. బీసీ యువతను రోడ్లమీదికి తోలి గొడవలు పెట్టించడం, వారిపై అక్రమ కేసులు బనాయించడం, ఏదైనా జరిగి ప్రాణాలు కోల్పోతే కనీసం వెళ్లి పరామర్శించే తీరిక కూడా లేకపోవడం వైఎస్సార్సీపీ నైజం. బీసీలు చదువుకుని, ఎదిగి, విధాన నిర్ణేతల స్థానంలోకి వచ్చి నాయకులుగా మారితే తట్టుకోలేని రాచరిక, కుల అహంకార మనస్తత్వం జగన్‌ది అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే బీసీల అభివృద్ధి కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంది. చంద్రబాబు ఏ గ్రామానికి వెళ్లినా బీసీ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుతున్నాయా లేదా అని స్వయంగా సమీక్షిస్తున్నారు. అట్టడుగున పడిపోతున్న బడుగు, బలహీన వర్గాలు కేవలం ఓటర్లుగానే మిగిలిపోకుండా, గ్రామాల్లో మగ్గిపోకుండా వెలుగులోకి రావాలని, నాయకత్వం వహించాలని జీవో 105, జీవో 1065లను ప్రభుత్వం చిత్తశుద్ధితో తీసుకొచ్చింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును మేము గౌరవిస్తున్నాం. కానీ ఈ తీర్పు వెనుక గొడ్డలి పార్టీ చేసిన కుళ్ళు కుతంత్ర రాజకీయాలను, బీసీలపై సాగించిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. చంద్రబాబు నాయుడు తెచ్చిన చారిత్రక నిర్ణయాన్ని చెత్తబుట్టలో వేయాలని, ఎన్నికలను ఆపి అభివృద్ధిని అడ్డుకోవాలని వైఎస్సార్సీపీ వేసిన పిటిషన్ల వెనుక ఉన్న దురుద్దేశాన్ని పార్టీలకతీతంగా బీసీలందరూ గుర్తించాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ పోరాటాన్ని ఇక్కడితో ఆపే ప్రసక్తి లేదు. కూటమి ప్రభుత్వం ఉక్కు సంకల్పంతో సుప్రీంకోర్టులో పోరాడి, బీసీలకు దక్కాల్సిన 34 శాతం రిజర్వేషన్లను సాధించి తీరుతుందని చింతకాయల విజయ్ స్పష్టం చేశారు.

**దొడ్డిదారిన కోర్టుల్లో గొడ్డలిపార్టీ అడ్డంకులు**

గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో బీసీలపై దాడులు, హత్యలు చేయించి వారిని కేవలం బానిసల్లా వాడుకున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డికి నేడు బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ఎంపీ విజయ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీసీల రాజకీయ ఎదుగుదలను దొడ్డిదారిన అడ్డుకుంటున్న వైఎస్సార్సీపీ పచ్చి బీసీ ద్రోహి అని ఆయన స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో బీసీ నాయకులను ఊచకోత కోశారు. చంద్రయ్యను దారుణంగా చంపారు, నందం సుబ్బయ్యను పొట్టనబెట్టుకున్నారు. చిన్న కుర్రాడు అమర్‌నాథ్ గౌడ్‌ను పెట్రోల్ పోసి కాల్చి చంపినప్పుడు కూడా జగన్ నోరు మెదపలేదు. వేలాది మంది బీసీలపై దాడులు, అరాచకాలు జరిగితే ఏనాడూ బయటకు వచ్చి పరామర్శించని జగన్, బీసీలను ఎప్పుడూ కాళ్ల దగ్గర బానిసలుగా, కొట్లాటలకు ఉపయోగించుకునే సాధనాలుగా మాత్రమే చూశారు. గతంలో స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు 34 శాతం నుంచి 24 శాతానికి పడిపోతే, సుమారు 16,800 మంది బీసీలు పదవులను కోల్పోయారు. ఆనాడు కనీసం సుప్రీంకోర్టుకు కూడా వెళ్లకుండా బీసీల రాజకీయ నాయకత్వాన్ని కాలరాసింది జగన్ కాదా అని చింతకాయల విజయ్ నిలదీశారు. కూటమి ప్రభుత్వం రాగానే చంద్రబాబు నాయుడు మళ్లీ 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నిర్ణయం తీసుకుంటే, వైఎస్సార్సీపీ దొంగచాటుగా కోర్టుల్లో పిటిషన్లు వేయించి స్టే తెప్పించింది. బీసీలు రాజకీయంగా ఎదగకూడదనే కుళ్ళు కుతంత్రంతోనే వైఎస్సార్సీపీ ఈ ద్రోహానికి ఒడిగట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలంటే వెనుకబడిన వర్గాలు కాదు, సమాజానికి పట్టుగొమ్మలు.. వారిని 'బెస్ట్ క్లాస్'గా మార్చి పాలసీ మేకింగ్‌లో, పాలనలో భాగస్వాములను చేయాలనే ఆలోచన తెలుగుదేశం పార్టీ డీఎన్ఏలోనే ఉంది. చంద్రబాబు నాయుడు ఆలోచనా విధానాన్ని గౌరవిస్తూ పార్టీలకతీతంగా బీసీలందరూ ఆయనకు అండగా నిలవాలి. సుప్రీంకోర్టులో పోరాడి బీసీలకు దక్కాల్సిన 34 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరించే బాధ్యతను చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన ఉద్ఘాటించారు.

**టీడీపీలోనే బీసీలకు సముచిత గౌరవం..**

తెలుగుదేశం పార్టీలో బీసీలకు ప్రాధాన్యత లేదంటూ వైఎస్సార్సీపీ పనిగట్టుకుని చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎంపీ విజయ్ తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా యువకుడిని, బీసీ నాయకుడినైన తనను రాజ్యసభకు పంపించిన ఘనత నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లకు మాత్రమే దక్కుతుందని ఆయన స్పష్టం చేశారు. న్యాయపరమైన ప్రక్రియలో కొంత సమయం పట్టినా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అచంచలమైన చిత్తశుద్ధితో సుప్రీంకోర్టును ఆశ్రయించి బీసీలకు న్యాయం జరిగేలా చూస్తారని భరోసా ఇచ్చారు. టీడీపీ ప్రభుత్వంలో బీసీలకు పాలనలో అత్యున్నత స్థానాలు దక్కుతున్నాయి. అదే గత వైఎస్సార్సీపీ హయాంలో సీనియర్ బీసీ నేతలైన కింజరాపు అచ్చెన్నాయుడు, కళా వెంకట్రావు, అయ్యన్నపాత్రుడు, కొల్లు రవీంద్ర లాంటి వారిపై అక్రమ కేసులు బనాయించి, గృహాలు కూల్చివేసి, అరెస్టులు చేయించి పైశాచిక ఆనందం పొందారు. బీసీలను రాజకీయంగా అణగదొక్కడమే లక్ష్యంగా వైఎస్సార్సీపీ వ్యవహరించింది.

వైఎస్సార్సీపీలోని ఫ్యూడల్ మనస్తత్వం కలిగిన నేతలు తమ అగ్రకుల ఆధిపత్యం కోసం బీసీలను కేవలం రోడ్లపై నిలబెట్టి గొడవలు చేయించడానికి, రాళ్లు వేయించడానికే వాడుకున్నారు. అమరావతి ఉద్యమకారులపైకి, చంద్రబాబు పర్యటనలపై దాడులకు, రామతీర్థం ఘటనల్లో చివరకు బీసీ యువకులనే అడ్డం పెట్టుకుని వారిపై అక్రమ కేసులు పెట్టించి వారి జీవితాలను నాశనం చేశారు. గత ప్రభుత్వంలో బీసీ కార్పొరేషన్ రుణాలను సైతం పూర్తిగా నిలిపివేసి ఆర్థికంగా వారి నడ్డి విరిచారు. ఆ పార్టీ పచ్చి బీసీ ద్రోహి అని ప్రజలందరూ గమనించాలని విజయ్ పిలుపునిచ్చారు. బీసీలందరూ కళ్లు తెరిచి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్సీపీ కుట్రలకు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు.

# బీసీలంటే ఎందుకింత కక్ష జగన్ రెడ్డీ?

- **గొడ్డలిపార్టీ కుట్రల కారణంగానే రిజర్వేషన్ ఇబ్బందులు**
- **బీసీ నాయకత్వాన్ని అణచివేయడమే లక్ష్యంగా వైసీపీ కుయుక్తులు**
- **ఎన్ని అడ్డంకులెదురైనా బీసీల హక్కుల కోసం న్యాయపోరాటం చేస్తాం**
- **మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టీకరణ**




మచిలీపట్నం (చైతన్యరథం): బలహీన వర్గాల రిజర్వేషన్ల విషయంలో జరిగిన పరిణామాలు చాలా దురదృష్టకరమని, బాధాకరమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలో గురువారం మీడియాతో మంత్రి మాట్లాడుతూ బలహీన వర్గాల హక్కుల కోసం కూటమి ప్రభుత్వం న్యాయపోరాటం కొనసాగిస్తుందని, దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు.

**మోసం చేసిన వైసీపీ**

గతంలో స్థానిక సంస్థల్లో బలహీన వర్గాలకు రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత అన్న నందమూరి తారక రామారావుకు దక్కుతుంది. తర్వాత ఆ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచడమే కాకుండా బలహీన వర్గాల్లో రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన ఘనత చంద్రబాబు నాయుడిది. అదే సమయంలో అసెంబ్లీలో చట్ట సవరణ చేసి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి బలహీన వర్గాల నాయకత్వాన్ని అణిచివేయాలనే ఉద్దేశంతో అనేక కుట్రలు చేసింది. అనేక మంది బీసీ నాయకులపై కేసులు పెట్టి, దాడులు చేశారు. బలహీన వర్గాలకు రిజర్వేషన్లు శాశ్వతంగా దక్కకుండా చేయడానికి కోర్టుల్లో సరైన వాదనలు వినిపించకుండా మోసం చేశారు. రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించడం ద్వారా బలహీన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా చేశారు. కోర్టుల్లో సరైన వాదనలు కూడా వినిపించకుండా మోసం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రిజర్వేషన్ల అంశాన్ని అసెంబ్లీలో చర్చించి ఆమోదించేందుకు అందరూ ముందుకు వచ్చారు. కానీ కోర్టులో కేసు వేయించిన వైసీపీ నాయకులు 34 శాతం రిజర్వేషన్లను కోర్టులో కొట్టివేయించే పరిస్థితి తీసుకురావడం చాలా బాధాకరం.

**న్యాయ పోరాటంలో గెలిచి సాధిస్తాం**

బీసీలంటే ఎందుకు ఇంత కక్ష జగన్ రెడ్డి? జగన్ రెడ్డి లాంటి బీసీ ద్రోహులు ఎన్ని కుట్రలు చేసినా.. ఎంత కక్ష గట్టినా.. బీసీ హక్కులను పోరాడి సాధించుకుంటాం. కూటమి ప్రభుత్వం సుప్రీంకోర్టులోనూ ఖచ్చితంగా పోరాడుతుంది. ఈ న్యాయపోరాటంలో విజయం సాధిస్తామనే పూర్తి నమ్మకం, విశ్వాసం ఉంది. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. రాష్ట్ర జనాభాలో సుమారు 52 శాతం బీసీ వర్గాలు ఉన్నాయి. వారికి న్యాయం జరిగే విధంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. న్యాయపోరాటం ద్వారా బీసీల హక్కులను కాపాడుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

చైతన్యరథం

# ప్రపంచ ఉద్యానవన కేంద్రంగా రాయలసీమ

- రూ.లక్ష కోట్లతో 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్ - రాయలసీమ రైజింగ్'
- 10 జిల్లాలు.. 201 క్లస్టర్లు.. 14.41 లక్షల హెక్టార్లకు ఉద్యాన విస్తరణ లక్ష్యం
- సాగునీరు, ఉద్యానవనం, గ్రామీణ రహదారులు, ప్రాసెసింగ్, ఎగుమతులు ఒకే వేదికపై
- 9.6 లక్షల రైతుల ఆదాయ, జీవన ప్రమాణాల పెంపే అంతిమ లక్ష్యం
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి



అమరావతి (చైతన్యరథం): ఒకప్పుడు కరువుకు చిరునామాగా భావించిన రాయలసీమను దేశానికే కాకుండా ప్రపంచానికే ఉద్యానవన ఉత్పత్తుల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్ – రాయలసీమ రైజింగ్' కార్యక్రమానికి సమగ్ర కార్యాచరణ రూపొందించిందని రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానవన శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులు సంప్రదాయంగా తక్కువ ఆదాయం ఇచ్చే వర్షాధార పంటలకే పరిమితం కాకుండా, తక్కువ నీటితో అధిక ఆదాయం ఇచ్చే ఉద్యాన పంటల వైపు అడుగులు వేయాలన్నదే ఈ ప్రణాళిక ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంతంలో వార్షిక వర్షపాతం పరిమితంగా ఉండటం, తరచూ కరువు పరిస్థితులు ఏర్పడటం, సాగునీటి కొరత, మార్కెట్ అనుసంధానం లోపించడం వంటి సమస్యలను ఒక్కొక్కటిగా కాకుండా నీరు నుంచి మార్కెట్ వరకు రైతుకు ఎదురయ్యే ప్రతి సమస్యకు ఒకేసారి పరిష్కారం చూపేలా సమగ్ర ఉద్యాన అభివృద్ధి ప్రణాళిక–ఐహెచ్‌డీపీ రూపొందించినట్లు మంత్రి వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో వ్యవసాయంలో నీటి వినియోగ సామర్థ్యానికి మొదటి నుంచీ అత్యంత ప్రాధాన్యం లభించిందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే 2003 నవంబరులో ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు–ఏపీఎంఐపీ ప్రారంభమైందని, తక్కువ నీటితో అధిక విస్తీర్ణంలో పంటలు సాగు చేయడం, ఉత్పాదకత పెంచడం దాని ప్రధాన లక్ష్యాలని ప్రభుత్వ జిల్లా పోర్టల్ కూడా పేర్కొంటోందన్నారు.

**రూ.1 లక్ష కోట్లతో సమగ్ర ప్రణాళిక**

రాయలసీమ సమగ్ర ఉద్యాన అభివృద్ధి ప్రణాళికలో సుమారు రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులు ప్రతిపాదించామని మంత్రి తెలిపారు. ఇందులో ప్రభుత్వ రంగంలో రూ.40,352 కోట్లు, ప్రైవేటు రంగం నుంచి సుమారు రూ.60 వేల కోట్ల పెట్టుబడులు సమీకరించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ప్రభుత్వ పెట్టుబడుల్లో సాగునీటి రంగానికి రూ.20,884 కోట్లు, ఉద్యానవన రంగానికి రూ.14,906 కోట్లు, గ్రామీణ రహదారుల అభివృద్ధికి రూ.4,562 కోట్లు ప్రతిపాదించినట్లు వివరించారు. 2029 జూలై వరకు మూడు దశల్లో కార్యక్రమాన్ని అమలు చేసి, 10 జిల్లాల్లోని 201 క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఉద్యాన విస్తీర్ణాన్ని 14.41 లక్షల హెక్టార్లకు పెంచడం, ఉత్పత్తిని దాదాపు రెట్టింపు చేయడం, సుమారు 9.6 లక్షల రైతుల ఆదాయం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యమన్నారు.

**మూడు దశల్లో 'రాయలసీమ రైజింగ్'**

మొదటి దశలో 2026–27లో రూ.12,066 కోట్లతో 72 క్లస్టర్లపై దృష్టి సారిస్తామని మంత్రి తెలిపారు. రిజర్వాయర్లు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు, చెరువులు, చివరి ఆయకట్టు వరకు నీరు చేరే వ్యవస్థలు, కీలక గ్రామీణ రహదారులకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. రెండో దశలో 2027–28లో రూ.15,036 కోట్లతో మరో 67 క్లస్టర్లు, మూడో దశలో 2028–29లో రూ.13,250 కోట్లతో మిగిలిన 62 క్లస్టర్లను అభివృద్ధి చేసి మొత్తం 201 క్లస్టర్లను సమగ్ర ఉద్యాన ఉత్పత్తి–ప్రాసెసింగ్–మార్కెటింగ్ కేంద్రాలుగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు.

**నీటి భద్రతే మొదటి ప్రాధాన్యం**

రాయలసీమ రైతుకు నీటి భద్రత కల్పించకుండా ఉద్యాన విప్లవం సాధ్యం కాదు. అందుకే నీరు–పంట–మార్కెట్ అనే మూడు అంశాలను ఒకే ప్రణాళికలో అనుసంధానిస్తున్నామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ప్రణాళికలో భాగంగా సుమారు 9 లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టు, మరో 4.3 లక్షల ఎకరాల ప్రస్తుత ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యంగా సాగునీటి ప్రాజెక్టులను అనుసంధానిస్తున్నట్లు తెలిపారు. రైతుల ఉత్పత్తులను వేగంగా మార్కెట్లకు తరలించేందుకు 5,721 కిలోమీటర్ల గ్రామీణ రహదారుల అభివృద్ధి కూడా ప్రతిపాదించామన్నారు. డ్రిప్, స్ప్రింక్లర్, ఫర్టిగేషన్ వంటి సూక్ష్మ సాగునీటి విధానాలను పెద్దఎత్తున విస్తరించి, ప్రతి నీటి బొట్టుకూ ఎక్కువ పంట–ప్రతి ఎకరాకు ఎక్కువ ఆదాయం అనే విధానంతో ముందుకు వెళ్తామని చెప్పారు. నాణ్యమైన మొక్కలు, ధృవీకృత నర్సరీలు, గుడ్ అగ్రికల్చరల్ ప్రాక్టీసెస్, ఆధునిక సాంకేతికతను రైతులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వివరించారు.

**పండించడమే కాదు.. విలువ జోడింపులో రైతే భాగస్వామి**

ఉద్యాన పంటలను సాగు చేయించడం దగ్గరే ప్రభుత్వ బాధ్యత ముగియదని మంత్రి స్పష్టం చేశారు. పంట కోత, గ్రేడింగ్, సార్టింగ్, ప్యాకింగ్, కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్, బ్రాండింగ్, రవాణా, దేశీయ, అంతర్జాతీయ మార్కెటింగ్ వరకు మొత్తం విలువ గొలుసును అభివృద్ధి చేయడమే ఐహెచ్‌డీపీ ప్రత్యేకత అన్నారు. ప్రతి క్లస్టర్ పరిధిలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు–ఎఫ్‌పీఓలను బలోపేతం చేసి ప్రాసెసింగ్ సంస్థలు, ఎగుమతిదారులు, రిటైల్ మార్కెట్లతో నేరుగా అనుసంధానిస్తామని చెప్పారు. మామిడి పల్ప్, అరటి పౌడర్, చిప్స్, టమాటా ప్యూరీ, మిర్చి ఒలియోరెసిన్, డీహైడ్రేటెడ్ ఫ్రూట్స్ వంటి విలువ ఆధారిత ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా తాజా పండ్ల మార్కెట్‌లో ధరల హెచ్చుతగ్గుల నుంచి రైతులను రక్షించే అవకాశం ఉంటుందన్నారు. కోల్డ్ చైన్లు, ప్యాక్‌హౌస్‌లు, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటును ప్రణాళికలో భాగం చేసినట్లు తాజా ప్రభుత్వ నోట్ ఆధారంగా నివేదికలు పేర్కొన్నాయని మంత్రి తెలిపారు

**అరటి ఎగుమతుల విజయం మనకు మార్గదర్శకం**

ఆంధ్రప్రదేశ్ ఉద్యాన రంగంలో ఇప్పటికే సాధించిన అరటి ఎగుమతుల పురోగతి ఈ విధానానికి మంచి ఉదాహరణ అని మంత్రి పేర్కొన్నారు. 2016–17లో కేవలం 246 టన్నులుగా ఉన్న అరటి ఎగుమతులు, క్లస్టర్ విధానం, ఎగుమతి సంస్థల భాగస్వామ్యం, నాణ్యతా ప్రమాణాలు, రవాణా సదుపాయాల అభివృద్ధితో అనంతపురం నుంచి ఇరాన్‌కు లక్ష టన్నులకు పైగా ఎగుమతి అయ్యే స్థాయికి చేరినట్లు తాజా నివేదికలు పేర్కొన్నాయి. పండించిన రైతు ధర కోసం ఎదురు చూడకూడదు. మార్కెట్ రైతు వద్దకు రావాలి. మన రైతు ఉత్పత్తి ప్రపంచ మార్కెట్‌లో బ్రాండ్‌గా నిలవాలి. అదే మా ప్రభుత్వ లక్ష్యం అని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

**రూ.81 వేల కోట్ల అదనపు జీవీఏ లక్ష్యం**

ఈ సమగ్ర ప్రణాళిక ద్వారా మూడో సంవత్సరం నుంచి సుమారు రూ.81 వేల కోట్ల అదనపు స్థూల విలువ జోడింపు–జీవీఏ సాధించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆధునిక సాగు పద్ధతులు, నాణ్యమైన మొక్కలు, సూక్ష్మ సాగునీరు ద్వారా ఉత్పాదకత పెంపు, గ్రేడింగ్–సార్టింగ్–బ్రాండింగ్ ద్వారా రైతుకు మెరుగైన ధర లభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధి కల్పన, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కూడా ఈ ప్రణాళికలో కీలక లక్ష్యాలని పేర్కొన్నారు. తాజా నివేదికల్లో ఈ ప్రణాళిక ద్వారా సుమారు 19.7 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యం ప్రస్తావించబడింది.

**'కరువు సీమ' నుంచి 'ఫ్రూట్ బౌల్' వైపు**

మామిడి, అరటి, టమాటా, దానిమ్మ, ఖర్జూరం, డ్రాగన్ ఫ్రూట్, పుచ్చకాయ, నిమ్మ, బత్తాయి, అవకాడోతో పాటు అధిక విలువ కలిగిన పండ్లు, కూరగాయల ఉత్పత్తిలో రాయలసీమను దేశంలో ప్రత్యేక స్థానంలో నిలబెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని అచ్చెన్నాయుడు తెలిపారు. రాయలసీమ భవిష్యత్తును కరువు నిర్ణయించదు.. రైతు కష్టం, నీటి సమగ్ర వినియోగం, ఆధునిక సాంకేతికత, ప్రపంచ మార్కెట్ అవకాశాలు నిర్ణయిస్తాయి. ఒకప్పుడు కరువుకు ప్రతీకగా ఉన్న రాయలసీమను 'ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఇండియా' గా, భవిష్యత్తులో ప్రపంచస్థాయి ఉద్యాన ఉత్పత్తి–ప్రాసెసింగ్–ఎగుమతి కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం. రైతు ఆదాయం పెరగాలి.. గ్రామాల్లో ఉపాధి పెరగాలి.. మన పంటకు ప్రపంచ మార్కెట్ దక్కాలి. ఆ లక్ష్య సాధనకు 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్–రాయలసీమ రైజింగ్' ఒక సమగ్ర కార్యాచరణ అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## పేద విద్యార్థుల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు కృషి

- సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో డైట్ ఛార్జీలు పెంపు హర్షణీయం
- సీఎం చంద్రబాబుకి ధన్యవాదాలు తెలిపిన మంత్రి డోలా



అమరావతి (చైతన్యరథం): పేద విద్యార్థుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. సంక్షేమ హాస్టళ్ల మెస్ ఛార్జీలు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులివ్వడం పట్ల ఒక ప్రకటనలో మంత్రి స్వామి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి డా.స్వామి మాట్లాడుతూ...సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో డైట్ చార్జీలు పెంచడం శుభపరిణామని అన్నారు.

మెస్ ఛార్జీల పెంపుతో విద్యార్థులకు మరింత నాణ్యమైన పౌష్టికాహారం అందించవచ్చని తెలిపారు. సంక్షేమ హాస్టళ్ల, గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి స్వామి పేర్కొన్నారు. కూటమి పాలనలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలను తీర్చి దిద్దుతున్నామన్నారు. పేద విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పమన్నారు. పేద విద్యార్థుల అభ్యున్నతికి కోసం కూటమి ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుందని మంత్రి డా.స్వామి అన్నారు.

## 'వెలిగొండ ప్రాజెక్టు - చంద్రబాబు' పద్యం ఆవిష్కరణ

అమరావతి (చైతన్యరథం): 'వెలిగొండ ప్రాజెక్టు - చంద్రబాబు' పద్యం ఆవిష్కరణ కార్యక్రమం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఘనంగా జరిగింది. ఏపీ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ ఈ పద్యాన్ని రచించి స్వయంగా గానం చేశారు. పద్యం ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వర్ల రామయ్య, టీడీపీ సీనియర్ నాయకుడు టీడీ జనార్దన్, ఉత్తర అమెరికాలో ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరాం, మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, ముత్తవరపు సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు. వెలుగొండ ప్రాజెక్టు కీర్తి ప్రతిష్టలను పద్య రూపంలో రచించి ఆలపించిన గుమ్మడి గోపాలకృష్ణను టీడీపీ నేతలు అభినందించారు.తి సంస్థలో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. నరసరావుపేటలోని పల్నాడు జిల్లా కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన పోష్ చట్టం అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మహిళలకు సురక్షితమైన, గౌరవప్రదమైన పని వాతావరణం కల్పించడం ప్రతి సంస్థ బాధ్యత అని పేర్కొన్నారు



# పేదలకు పట్టాలిస్తే ఓర్వలేకపోతున్న వైసీపీ

- ఇళ్ల పట్టాలపై అర్థంపర్థం లేని ఆరోపణలు, విమర్శలు
- దొంగపట్టాలు ఇచ్చే పార్టీ మాది కాదు
- ఏళ్లనాటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నాం
- గొడ్డలి పార్టీ మిగిల్చిన రూ.10 లక్షల కోట్ల అప్పు తీరుస్తూనే సంక్షేమం
- మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ



నెల్లూరు (చైతన్యరథం): పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తుంటే ఓర్వలేని వైసీపీ నేతలు అవాకులు, చెవాకులు పేలుతున్నారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మండిపడ్డారు. నెల్లూరు పర్యటనలో గురువారం మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలపైఘాటుగా స్పందించారు. గొడ్డలి పార్టీ మిగిల్చి వెళ్లిన రూ.10 లక్షల కోట్ల అప్పును తీరుస్తూనే మరోవైపు పేదలకు సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని అన్నారు. వైసీపీ నేతల తీరు పచ్చకామెర్ల వాడికి ఊరంతా పచ్చగా కనిపించిన చందంగా ఉందని విమర్శించారు. పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తుంటే అర్థంపర్థం లేని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. వైసీపీ మాదిరిగా కేవలం నివాస ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి రాజకీయ లబ్ధి పొందడం తమ ప్రభుత్వ విధానం కాదన్నారు.

**పేదల ఇళ్లకు శాశ్వత పట్టాలు**

దొంగపట్టాలు ఇచ్చి రాజకీయ లబ్ధి పొందే పార్టీ టీడీపీ కాదన్నారు. ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నామన్నారు. పేదలకు శాశ్వత పట్టాలు ఇచ్చి పూర్తి భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎదురైన బాలారిష్టాలను అధిగమిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని మంత్రి చెప్పారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. పేదలకు మేలు జరుగుతుంటే వైసీపీ నేతలు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు.ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, ఎవరు ఏం చేశారో ప్రజలకు తెలుసని నారాయణ వ్యాఖ్యానించారు. తగిన సమయంలో ప్రజలు తమ నిర్ణయాన్ని వెల్లడిస్తారని అన్నారు.

**మున్సిపల్ ఎన్నికలపై..**

మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన న్యాయపరమైన అంశాలపై కూడా మంత్రి స్పందించారు. కోర్టు పరిణామాలు ఎన్నికల ప్రక్రియకు అనుకూలంగా ఉన్నాయని, కోర్టు తీర్పులు, ఆదేశాలను పూర్తిగా అధ్యయనం చేసిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# చంద్రన్న సంకల్పం.. నిరుపేదలకు పట్టాభిషేకం

- పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా శాశ్వత హక్కులతో పట్టాలు
- అందరికీ ఇల్లు..టీడీపీ ధ్యేయం
- అన్న ఎన్టీఆర్ నుంచి నేడు సీం చంద్రబాబు వరకు అదే బాటలో
- సెంటు స్థలాల పేరుతో జగన్ తీరని ద్రోహం
- టీడీపీ అధికార ప్రతినిధి అప్పసాని రాజేష్



అమరావతి (చైతన్యరథం): పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా వారికి శాశ్వత నివాస హక్కులు కల్పించడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని టీడీపీ అధికార ప్రతినిధి అప్పసాని రాజేష్ స్పష్టం చేశారు. విజయవాడ నగరంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నేడు వేలాది మంది పేదలకు ఇళ్ల పట్టాలను క్రమబద్ధీకరించి, శాశ్వత యాజమాన్య హక్కులు కల్పించడం ద్వారా నిజమైన 'పేదల పట్టాభిషేకం' జరిగిందని ఆయన పేర్కొన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 1983కి ముందు నాటి కాంగ్రెస్ పాలనలో పేదలకు ఇళ్లు అంటే నాలుగు వెదురు బొంగులు, తాటాకులతో నిర్మించిన పూరిళ్లు మాత్రమే అన్నారు. తుపాన్లు, అగ్ని ప్రమాదాలు వస్తే అవి నేలమట్టమై పేదలు రోడ్డున పడే దుస్థితి ఉండేది. ఆ దుస్థితిని మార్చాలనే సంకల్పంతో టీడీపీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు పార్టీ ఆవిర్భావ చిహ్నంలోనే పేదవాడి ఇల్లు, రైతు నాగలి, శ్రామికుడి పరిశ్రమల చక్రాన్ని పొందుపరిచారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా పేదలకు శాశ్వత పక్కా ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ఘనత ఎన్టీఆర్‌దే. ఎన్టీఆర్ నాటిన ఆ స్ఫూర్తిని గత నాలుగు దశాబ్దాలుగా టీడీపీ ముందుకు తీసుకెళ్తోంది. ఉమ్మడి రాష్ట్రంలో తొమ్మిదేళ్లు, విభజిత ఆంధ్రప్రదేశ్‌లో రెండు దఫాలుగా సీఎంగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు లక్షలాది మంది పేదలకు పక్కా ఇళ్లను నిర్మించి అందించారు. కూటమి ప్రభుత్వంలోనూ అదే సంక్షేమ బాటను కొనసాగిస్తూ తాజాగా విజయవాడలో చారిత్రక నిర్ణయం అమలు చేశారు. విజయవాడ నగరంలో దశాబ్దాలుగా ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న 24,042 మంది పేదల స్థలాలను క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం శాశ్వత పట్టాలు అందజేసింది. మొత్తం 616 ఎకరాల 56 సెంట్ల విస్తీర్ణంలో (సుమారు 29,84,145 చదరపు గజాలు) ఈ ఇళ్ల స్థలాలు విస్తరించి ఉన్నాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారం వీటి మార్కెట్ విలువ దాదాపు రూ.9,798 కోట్లు కాగా, బహిరంగ మార్కెట్ (ఓపెన్ మార్కెట్) విలువ ఏకంగా రూ.23,213 కోట్లు. ఇంతటి భారీ విలువైన ఆస్తుల యాజమాన్య హక్కులను నేరుగా పేదల చేతుల్లో పెట్టి వారికి ఆర్థిక భరోసాతో కూడిన రక్షణ కల్పించాం. గతంలో వేర్వేరు తాత్కాలిక పట్టాలు కలిగి ఉండి, పూర్తిస్థాయి చట్టబద్ధమైన హక్కులు లేక ఇబ్బంది పడుతున్న 12,710 మందికి పక్కాగా రెగ్యులరైజ్ చేసి శాశ్వత పట్టాలు ఇచ్చాం. ప్రభుత్వ స్థలాల్లో సుదీర్ఘకాలంగా ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్నప్పటికీ పూర్తి హక్కులు పొందని 2,586 మందికి ఆ భూములను క్రమబద్ధీకరించి యాజమాన్య హక్కులు కల్పించాం. ప్రోహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్ చట్టం పరిధిలోని వివాదాలను పరిష్కరించి మరో 8,746 మంది పేదలకు సంపూర్ణ యాజమాన్య హక్కులు కల్పించాం. ఈ నిర్ణయంతో కేవలం విజయవాడ నగరమే కాకుండా జగ్గయ్యపేట, మైలవరం, తిరువూరు వంటి గ్రామీణ నియోజకవర్గాల్లోని నిరుపేదలకు కూడా భారీ ఊరట లభించింది. గతవారం (సెప్టెంబర్ 19న) విశాఖపట్నంలో 11 మండలాల పరిధిలో 399 ఎకరాల భూమిని (సుమారు 19,33,853 చదరపు గజాలు) క్రమబద్ధీకరించి, 28,445 మంది లబ్దిదారులకు శాశ్వత పట్టాలు అందించాం. పేదల కళ్లలోకి సూటిగా చూసి 'మీకు సంపూర్ణ ఆస్తి హక్కు కల్పించాం' అని సగర్వంగా చెప్పగలిగే ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు. పేదల ఆత్మగౌరవాన్ని నిలబెడుతూ, వారిని సొంత గడ్డపై యజమానులను చేసిన ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలంతా హర్షాతిరేకాలతో అభినందనలు తెలియజేస్తున్నారని అప్పసాని రాజేష్ పేర్కొన్నారు.

**పేదలకు నిజమైన పట్టాభిషేకం**

రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా సంక్షేమ పాలన సాగిస్తోందని రాజేష్ స్పష్టం చేశారు. పేదలు దశాబ్దాలుగా నివాసం ఉంటున్న స్థలాలను క్రమబద్ధీకరించి, స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పట్టాలు అందజేస్తూ నిజమైన 'పేదల పట్టాభిషేకం' చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. విశాఖ ప్రజల చిరకాల స్వప్నమైన సింహాచలం దేవస్థానం పరిధిలోని 'పంచగ్రామాల' వివాదానికి సైతం శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేస్తోంది. అతి త్వరలోనే అక్కడ మరో 22,000 మంది పేదలకు కూడా ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు చర్యలు వేగవంతం చేశాం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మొట్టమొదటిసారిగా మంత్రి నారా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గంలో పేదల ఇళ్ల క్రమబద్ధీకరణకు శ్రీకారం చుట్టాం. మూడు విడతల్లో కలిపి (మొదటి విడతలో 3002 మంది, రెండో విడతలో 2634 మంది, మూడో విడతలో 372 మంది) మొత్తం 6002 మంది పేదలకు దాదాపు రూ. 727 కోట్ల విలువైన భూమిని క్రమబద్ధీకరించి శాశ్వత యాజమాన్య పత్రాలు అందించాం. విజయవాడ, విశాఖ, మంగళగిరిలలో కలిపి దాదాపు 52,000 నుంచి 53,000 మంది పేదలకు బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ. 52,000 కోట్లకు పైగా విలువైన ఆస్తులపై సంపూర్ణ యాజమాన్య హక్కులు కల్పించాం. స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వహస్తాలతో పట్టాలు అందించడం చూస్తుంటే.. పేదల ఇళ్లల్లో దసరా, దీపావళి పండుగలు ముందుగానే వచ్చినంత ఆనందం వారి కళ్లల్లో కనిపిస్తోంది. గతంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన తాడేపల్లి ప్యాలెస్ చుట్టూ పేదలు ఉండకూడదని, ఇంటి రక్షణ, బ్యూటిఫికేషన్, ల్యాండ్‌స్కేపింగ్ పేరుతో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న అమరా కాలనీ బడుగు, బలహీన వర్గాల ప్రజల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చివేసి వారిని రోడ్డున పడేశారు. పేదల ఇళ్లను కూల్చిన నియంత పాలకుడిగా జగన్ చరిత్రహీనుడిగా మిగిలిపోతే.. నేడు అదే పేద వర్గాలకు వేలాదిగా శాశ్వత ఇళ్ల పట్టాలు అందించి వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన గొప్ప మానవతావాది మన ముఖ్యమంత్రి చంద్రబాబు అని అప్పసాని రాజేష్ స్పష్టం చేశారు.

**జగన్ ప్యాలెస్‌లు ఎకరాల్లో.. పేదలు మాత్రం 48 గజాల్లో మగ్గిపోవాలా?**

పేదల ఆత్మగౌరవాన్ని కాపాడి, వారిని గౌరవప్రదమైన సొంతింటి యజమానులను చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. పేదలకు రూ. 52 వేల కోట్లకు పైగా విలువైన స్థలాలపై సంపూర్ణ యాజమాన్య హక్కులు కల్పించి నిజమైన పట్టాభిషేకం చేస్తున్నామని, గత ఐదేళ్ల జగన్ పాలనలో పేదలను ఓటు బ్యాంకుగా చూసి వంచించిన తీరును ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని ఆయన అన్నారు. విజయవాడ, విశాఖపట్నంలో క్రమబద్ధీకరించిన ఇళ్ల స్థలాలను పరిశీలిస్తే.. సగటున ఒక్కో కుటుంబానికి దాదాపు 130 చదరపు గజాలు (దాదాపు 2.5 సెంట్ల కంటే ఎక్కువ) విస్తీర్ణంతో కూడిన పట్టాలను అందించాం. కనీస సౌకర్యాలతో గౌరవంగా బతికేలా పేదలకు ఈ స్థలాలు దక్కాయి. ఆసియాలోనే అతిపెద్ద మురికివాడ అయిన ముంబైలోని ధారావిలో కూడా సగటున ఒక్కో ఇల్లు 60 గజాల్లో ఉంటుంది. కానీ జగన్మోహన్ రెడ్డి రాజధాని చట్టపరంగా చెల్లదని తెలిసి కూడా, 48 వేల మంది పేదలను మభ్యపెట్టి కేవలం 48 గజాల (ఒక సెంటు) స్థలాలు అమరావతిలో ఇచ్చి కుట్ర చేశారు. జగన్ ఇల్లు మాత్రం ఎకరాల విస్తీర్ణంలో ఉండాలి కానీ, పేదలు మాత్రం 48 గజాల్లో ఇరుకు గదుల్లో మగ్గిపోవాలా? అని రాజేష్ నిలదీశారు. గత వైసీపీ ప్రభుత్వంలో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు ఎక్కడ ఇచ్చారో రాష్ట్ర ప్రజలంతా చూశారు. ముంపు ప్రాంతాలు, ఆవ భూములు, కొండవాలులు, చివరకు శ్మశానాల పక్కన నివాసయోగ్యం కాని భూములను కేటాయించారు. ఆ స్థలాల కొనుగోలు, చదును పేరిట వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోపిడీ చేశారు. ఈ అక్రమాల బండారం నేడు విజిలెన్స్ విచారణలో ఒక్కొక్కటిగా బట్టబయలవుతోంది. 2014-19 మధ్య చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పేదలకు సకల వసతులతో కూడిన 3 లక్షలకు పైగా టిడ్కో ఇళ్లను నిర్మించింది. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్, కనీస పౌర సదుపాయాలు కల్పించి ఆ ఇళ్లను పేదలకు అప్పగించాల్సింది పోయి.. ఐదేళ్ల పాటు వాటికి తన పార్టీ రంగులు వేసుకుని మురిసిపోయారే తప్ప, పేదవాడు ఆ ఇళ్లలోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. పేదవాడు మంచి ఇంట్లో గౌరవంగా జీవించడాన్ని జగన్ జీర్ణించుకోలేకపోయారు. పేదవాడికి కూడు, గూడు, గుడ్డ, ఉపాధి కల్పించడమే ధ్యేయంగా స్వర్గీయ ఎన్టీఆర్ నాటిన విత్తనం నేడు మహావృక్షమైంది. ఆ స్ఫూర్తితోనే నాలుగు దశాబ్దాలుగా టీడీపీ ప్రజాదరణ పొందుతోంది. ఎన్టీఆర్ హౌసింగ్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాల కింద ఇప్పటికే సుమారు 5,50,000 ఇళ్ల గృహప్రవేశాలు పూర్తి కాగా, మరో 5,30,000 ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేస్తున్నాం. విజయవాడ, విశాఖ, మంగళగిరి ప్రాంతాల్లో పేదలకు శాశ్వత పట్టాలు ఇచ్చి ఆస్తిపరులను చేయడం ద్వారా వారి ఇళ్లలోకి దసరా, దీపావళి పండుగలు ముందే వచ్చాయని, పేదల కళ్లల్లో కనిపిస్తున్న ఆనందమే ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి అసలైన ఆశీర్వాదమని అప్పసాని రాజేష్ పేర్కొన్నారు.

## మద్యం దుకాణాల దరఖాస్తుల గడువు...

# మరో మూడు రోజులు పొడిగింపు

- **807 దుకాణాలకు 6 అర్ధరాత్రి వరకు దరఖాస్తుల స్వీకరణ**
- **7న దరఖాస్తుల పరిశీలన.. 8న లాటరీ**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో 2026-27 ఎక్సైజ్ పాలసీ ప్రకారం 807 ఏ4 మద్యం దుకాణాల తాజా కేటాయింపునకు దరఖాస్తుల స్వీకరణ గడువును ప్రభుత్వం మరో మూడు రోజులు పొడిగించింది. దరఖాస్తు చేసుకునేందుకు ఆసక్తి ఉన్న వారికి అదనపు అవకాశం కల్పిస్తూ అక్టోబర్ 6 అర్ధరాత్రి 12 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. అనంతరం అక్టోబర్ 7న దరఖాస్తుల పరిశీలన చేపట్టి, అర్హత కలిగిన దుకాణాలకు అక్టోబర్ 8న డ్రా ఆఫ్ లాట్స్ నిర్వహించి లైసెన్సులు కేటాయించనున్నట్లు అబ్కారీ, మద్య నిషేధ శాఖ కమిషనర్ చామకూరి శ్రీధర్ తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా తాజా కేటాయింపుల కోసం గుర్తించిన 807 ఏ4 దుకాణాల్లో 799 ఓపెన్ కేటగిరీ, 8 రిజర్వుడ్ కేటగిరీ దుకాణాలు ఉన్నాయి. పునరుద్ధరణ జరగని లేదా ప్రస్తుతం పనిచేయని దుకాణాల స్థానంలో ఈ తాజా కేటాయింపులు చేపడుతున్నారు.

21 సంవత్సరాలు పైబడిన, నిబంధనల ప్రకారం అనర్హత లేని వ్యక్తులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక వ్యక్తి ఎన్ని దుకాణాలకైనా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండగా, ఒక్కో దుకాణానికి ఎన్ని దరఖాస్తులైనా సమర్పించవచ్చు. ప్రతి దరఖాస్తుకు రూ.3 లక్షల నాన్‌రిఫండబుల్ అప్లికేషన్ ఫీజు, రూ.1,000 ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలి.

ఏ4 మద్యం దుకాణాల లైసెన్స్ కోసం అర్హత కలిగిన దరఖాస్తుదారులు నోటిఫికేషన్‌లో పేర్కొన్న విధంగా ఆన్‌లైన్, హైబ్రిడ్ లేదా ఆఫ్‌లైన్ విధానాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే వారు ఓపెన్ కేటగిరీకి https://oc.hpfsproject.com, రిజర్వుడ్ కేటగిరీకి https://gk.hpfsproject.com వెబ్‌సైట్ల ద్వారా



దరఖాస్తులు సమర్పించవచ్చు.

ఎంపికైన దరఖాస్తుదారులు నిర్దేశిత చట్టపరమైన, నియంత్రణ నిబంధనలు పూర్తి చేసిన అనంతరం ఏ4 లైసెన్స్ పొందాల్సి ఉంటుంది. దుకాణాన్ని ఏర్పాటు చేసి నిర్వహించేందుకు పర్మిట్ రూమ్ లైసెన్స్ పొందడం కూడా తప్పనిసరి అని కమిషనర్ శ్రీధర్ తెలిపారు.

# కూటమి పాలన.. ఆధ్యాత్మిక రంగంలో సువర్ణాధ్యాయం

- **ప్రజాహితం.. సీఎం చంద్రబాబు ప్రభుత్వం**
- **దేవాలయాల్లో సమూల ప్రక్షాళన**
- **పవిత్రత.. భక్తుల సౌకర్యాలకు పెద్దపీట, స్వచ్ఛమైన ఆవు నెయ్యితోనే ప్రసాదాల తయారీ**
- **అన్ని ప్రధాన ఆలయాల్లో భక్తులకు నిత్యాన్నదానం**
- **అదే సమయంలో అర్చకుల సంక్షేమానికి చర్యలు**
- **టీడీపీ రాష్ట్ర నాయకుడు వేమూరి ఆనంద్ సూర్య**

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సరికొత్త ప్రజాపాలనను అందిస్తోందని, ముఖ్యంగా ఆధ్యాత్మిక రంగంలో ఒక సువర్ణాధ్యాయాన్ని లిఖిస్తోందని టీడీపీ రాష్ట్ర నాయకుడు వేమూరి ఆనంద్ సూర్య పేర్కొన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు రాష్ట్రవ్యాప్తంగా వినాయక చవితి నవరాత్రులు అత్యంత వైభవంగా, ఆనందోత్సాహాలతో జరిగాయన్నారు. చిన్న, పెద్ద, కుటుంబసభ్యులంతా కలిసి ఆనందంగా పండుగ జరుపుకునేలా కూటమి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను బాధ్యతాయుతంగా చేపట్టింది. కూటమి అధికారంలోకి రావడం అంటే కేవలం అధికారం మారడం మాత్రమే కాదు; ప్రజలకు ఏ విధంగా సేవ చేయాలి, రాష్ట్రాన్ని ఎలా నిలబెట్టాలనే లక్ష్యంతో కూడిన గొప్ప ప్రజాస్వామ్య మార్పు. గతంలో జగన్మోహన్ రెడ్డి సాగించిన అరాచక, విధ్వంసకర పాలన ముగిసింది. భయం స్థానంలో భరోసాను, విధ్వంసం స్థానంలో పునర్నిర్మాణాన్ని, అరాచకం స్థానంలో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమాన్ని, అభివృద్ధిని సమతుల్యం చేస్తూ ఆంధ్రప్రదేశ్‌ను ప్రగతిపథంలో నడిపిస్తున్నాం. పల్లె నుంచి పట్నం వరకు ప్రతి ఇంటా పండుగ వాతావరణం నింపడమే కూటమి ప్రభుత్వ ప్రధాన సంకల్పం. ప్రజారంజక పాలన, ఆధ్యాత్మిక వికాసం, సమగ్ర ప్రగతే ధ్యేయంగా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఆనంద్ సూర్య స్పష్టం చేశారు.

### దేవాలయాల పవిత్రత, భక్తుల సంక్షేమమే ధ్యేయం

ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఆధ్యాత్మిక రంగాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్తూ, భక్తులకు కనీవినీ ఎరుగని రీతిలో సౌకర్యాలు కల్పిస్తోందని ఆనంద్ సూర్య తెలిపారు. గత వైఎస్సార్సీపీ పాలనలో దేవాలయాలపై జరిగిన



దాడులు, అపవిత్రతలను సమూలంగా ప్రక్షాళన చేస్తూ సరికొత్త ఆధ్యాత్మిక శకానికి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పునరుద్ధరణ, పారదర్శకత, పవిత్రత, జవాబుదారీతనం అనే లక్ష్యాలతో దేవాలయాల ప్రక్షాళన చేపట్టింది. తిరుమల శ్రీవారి లడ్డూతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాల్లో కల్తీ లేని, స్వచ్ఛమైన ఆవునెయ్యితోనే పవిత్ర ప్రసాదాల తయారీ జరిగేలా పకడ్బందీ ప్రామాణిక నిర్వహణ విధానాలు అమలు చేస్తున్నాం. గతంలో జగన్మోహన్ రెడ్డి పాలనలో దేవాలయాలు, విగ్రహాలపై దాడులు జరిగి భక్తుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ప్రస్తుతం చంద్రబాబు సుపరిపాలనపై నమ్మకంతో రాష్ట్రంలోని 54 ప్రధాన దేవాలయాల్లో భక్తుల రాక ఏకంగా 70 శాతానికి పైగా పెరిగింది. గతంలో రాజ్యమేలిన విచ్చలవిడి వీఐపీ సంస్కృతికి కూటమి ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. వీఐపీ బ్రేక్ దర్శనాల సమయాన్ని గణనీయంగా తగ్గించి, సామాన్య భక్తులకు ఎక్కువ సమయం కేటాయిస్తూ సంతృప్తికరమైన దర్శన భాగ్యం కల్పిస్తున్నాం. క్యూలైన్లలో వేచి ఉండే భక్తులు ఎండ, వానలకు ఇబ్బంది పడకుండా ఆధునిక షెడ్లు, ఫ్యాన్లు, నిరంతర తాగునీటి సదుపాయాలు కల్పించాం. చిన్న పిల్లలకు పాలు, చిరుతిళ్లు, వృద్ధులు, మహిళలకు ప్రత్యేక రక్షణ ఏర్పాట్లను విస్తరించాం. ఆలయానికి వచ్చే ఒక్క భక్తుడు కూడా ఆకలితో వెళ్లకూడదన్నదే ప్రభుత్వ సంకల్పం. రాష్ట్రవ్యాప్తంగా 111 దేవాలయాల్లో అత్యంత శ్రద్ధాభక్తులతో అన్నప్రసాద వితరణ జరుగుతోంది. 65 ప్రధాన ఆలయాల్లో నిరంతర అన్నదానంతో పాటు, రోజుకు సుమారు 80,000 మంది భక్తులకు నాణ్యమైన అన్నప్రసాదం అందిస్తున్నాం. దీని కోసం ప్రభుత్వం ఏటా రూ.84 కోట్ల నిధులను వెచ్చిస్తోంది. రాష్ట్రం 'స్వర్ణాంధ్రప్రదేశ్'గా మారి అన్ని రంగాల్లో సుభిక్షంగా వర్ధిల్లాలని, భక్తులందరి ముఖాల్లో ఆనందం నింపేందుకే చంద్రబాబు ప్రభుత్వం ఇంతటి ఉదారతతో, అంకితభావంతో పనిచేస్తోందని ఆనంద్ సూర్య స్పష్టం చేశారు.

### ఆలయాల సంరక్షణ, అర్చకుల సంక్షేమానికి పెద్దపీట

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సనాతన ధర్మ పరిరక్షణకు, అర్చకుల సంక్షేమానికి, ఆలయాల సమగ్ర అభివృద్ధికి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని ఆనంద్ సూర్య తెలిపారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన ఆలయ వ్యవస్థను సాంకేతికత, సంక్షేమం జోడించి దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. చిన్న గుడులకు పెద్ద దిక్కుగా నిలుస్తూ, అర్చకులకు గతంలో ఉన్న రూ.5,000 గౌరవ వేతనాన్ని ఏకంగా రూ.10,000లకు రెట్టింపు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుంది. రాష్ట్రవ్యాప్తంగా 6,137 దేవాలయాలకు ఈ పథకాన్ని వర్తింపజేస్తూ ప్రభుత్వం అదనంగా రూ.73 కోట్లను వెచ్చిస్తోంది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శ్రీవాణి ట్రస్ట్ సహకారంతో రూ.750 కోట్ల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా 5,000 భజన మందిరాల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందులో ఇప్పటికే రూ.267 కోట్లతో 1,270 మందిరాల నిర్మాణ పనులకు అనుమతులు మంజూరయ్యాయి. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, వెనుకబడిన ప్రాంతాల్లో నిర్మిస్తున్న ఈ మందిరాలు సామాజిక సమరసతకు, భక్తి చైతన్యానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయి. ఆధునిక టెంపుల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ వేదికగా దర్శనం, వసతి, ప్రసాదాల బుకింగ్ సేవలను సామాన్య భక్తుల అరచేతిలోకి తీసుకొచ్చాం. దేవుడి మాన్యాలు అన్యాక్రాంతం కాకుండా, వేలాది ఎకరాల దేవాదాయ భూముల రికార్డులను అత్యంత పటిష్టమైన బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ ద్వారా డిజిటలైజేషన్ చేసి భద్రపరిచాం. ఆలయ ధర్మకర్తల మండళ్లలో (ట్రస్ట్ బోర్డులు) ఒక బ్రాహ్మణ ప్రతినిధికి, ఒక నాయీ బ్రాహ్మణ ప్రతినిధికి స్థానం కల్పిస్తూ కూటమి ప్రభుత్వం చట్టబద్ధమైన విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. అర్చకుల వేతనాల పెంపుతో పాటు, నిరుద్యోగ వేద పండితులకు నెలకు రూ.3,000 చొప్పున గౌరవ వేతనం అందిస్తున్నాం. నాయీ బ్రాహ్మణులకు గౌరవప్రదమైన భరోసానిచ్చాం. బ్రాహ్మణ కార్పొరేషన్‌ను దేవాదాయ శాఖ పరిధిలోకి తెచ్చి వ్యవస్థాగతమైన ఆర్థిక రక్షణ, సంక్షేమానికి బాటలు వేశాం. సుమారు 50,000 మంది చిన్నారులకు దేవాలయ ప్రాంగణాల్లోనే ఉచితంగా అక్షరాభ్యాసం చేయించి ఆలయాలను విద్యా వికాస కేంద్రాలుగా తీర్చిదిద్దాం. ఆలయ ప్రాంగణాల్లో పచ్చదనం పెంపొందించేందుకు పెద్ద ఎత్తున పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను చేపడుతున్నాం. 2027లో రాబోయే గోదావరి పుష్కరాలను ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళా స్థాయిలో, పర్యావరణహిత 'గ్రీన్ పుష్కరాలు'గా అద్భుతంగా నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం ఇప్పటినుంచే సమగ్ర ప్రణాళికలతో సిద్ధమవుతోంది. చెప్పిన మాటను చేతల్లో చూపిస్తూ ప్రజాహితం, ప్రజారక్షణ, ఆధ్యాత్మిక ఔన్నత్యమే లక్ష్యంగా చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆనంద్ సూర్య స్పష్టం చేశారు.

### గ్లోబల్ స్థాయిలో విజయవాడ దసరా ఉత్సవాలు

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం తమకు కొండంత అండగా ఉందనే భరోసా, ధీమా నేడు రాష్ట్రంలోని ప్రతి పౌరుడి కళ్లలో కనిపిస్తోందని ఆనంద్ సూర్య పేర్కొన్నారు. ఆలయాల అభివృద్ధి అంటే కేవలం భవనాలు, గోపురాల నిర్మాణం మాత్రమే కాదని... భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టడం, ధర్మాన్ని పరిరక్షించడమే కూటమి ప్రభుత్వ దృఢ సంకల్పమని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే కూటమి ప్రభుత్వ ఏకైక లక్ష్యం. గణేష్ నవరాత్రులను రాష్ట్రవ్యాప్తంగా ఎలాగైతే ప్రజలంతా ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారో, అదే రీతిలో రాబోయే బెజవాడ కనకదుర్గమ్మ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను దేశం గర్వించేలా అట్టహాసంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. సీఎం చంద్రబాబు ఆశీస్సులు, మార్గదర్శకత్వంలో దసరా నవరాత్రులను 'విజయవాడ ఉత్సవ్' పేరిట అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించేందుకు రూపకల్పన చేశాం. ఈ వేడుకలకు భారత రాష్ట్రపతి, ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులతో పాటు ఐదు రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఉత్సవ కమిటీ ఇప్పటికే సాదరంగా ఆహ్వానించింది. ఆధ్యాత్మిక భావనతో పాటు రాష్ట్రాన్ని ఒక అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రణాళిక. గతంలో సుమారు 20 లక్షల మంది భక్తులు రాగా, ఈ ఏడాది విజయవాడ ఉత్సవానికి 25 లక్షలకు పైగా భక్తులు, పర్యాటకులు వస్తారని అంచనా వేస్తున్నాం. స్థానిక ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఈ 'విజయవాడ ఉత్సవ్'ను స్వయంగా భుజానికెత్తుకుని, నగర ప్రజలు, నాయకులను ఏకతాటిపైకి తెచ్చి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ముందుకు నడిపిస్తున్నారు. విజయవాడ ఉత్సవ్ కేవలం ఒక ప్రాంతానికో, పండుగకో పరిమితం కాకుండా గుణదల మేరీమాత పుణ్యక్షేత్రం, చారిత్రక మసీదులను కలుపుకుంటూ సర్వమత సామరస్యాన్ని ప్రతిబింబించేలా ఈ వేడుకలు సాగుతాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు ఈ ఉత్సవాలను ఆసక్తిగా వీక్షించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. దేవాదాయ, పర్యాటక, అటవీ శాఖల సమన్వయంతో రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లోనూ దసరా ఉత్సవాలు అత్యంత పవిత్రంగా, వైభవంగా జరిగేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రజలంతా కుటుంబ సమేతంగా ఈ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకోవాలని, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న చంద్రబాబు ప్రజాహిత ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో మద్దతుగా నిలవాలని ఆనంద్ సూర్య పిలుపు ఇచ్చారు.

# పేదరికం లేని సమాజమే సీఎం చంద్రబాబు సంకల్పం

- **మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఉద్ఘాటన**
- **ప్రకాశం జిల్లా మర్రిపూడి మండలం జంగాలపల్లి, అయ్యపురాజుపాలెంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి**
- **రూ.64 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన**



కొండపి (చైతన్యరథం): పేదరికం లేని సమాజమే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం మర్రిపూడి మండల పరిధిలోని జంగాలపల్లి, అయ్యపురాజుపాలెం గ్రామాలలో గురువారం పర్యటించిన మంత్రి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు స్వయంగా పంపిణీ చేశారు. అనంతరం అయ్యపురాజుపాలెం గ్రామంలో రూ. 64 లక్షల అంచనా వ్యయంతో అప్రోచ్ రోడ్డు నుండి గ్రామం వరకు నిర్మించనున్న నూతన సిమెంట్ (సీసీ) రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ వివరాలను మంత్రి సుదీర్ఘంగా వివరించారు. సెప్టెంబర్ నెల నివేదిక ప్రకారం, జంగాలపల్లి గ్రామంలోని 35 మంది వృద్ధులకు రూ.1,40,000, 10 మంది వితంతువులకు రూ.40,000, 6 మంది వికలాంగులకు రూ.48,000, ఇద్దరు డీఎంహెచ్ఓ లబ్ధిదారులకు రూ.20,000, ఒక ఒంటరి మహిళకు రూ.4,000 చొప్పున మొత్తం 56 మంది లబ్ధిదారులకు రూ.2,52,000 పింఛన్ సొమ్మును అందజేశారు. అదేవిధంగా అయ్యపురాజుపాలెం గ్రామంలో 98 మంది వృద్ధులకు రూ. 3,92,000, 31 మంది వితంతువులకు రూ. 1,24,000, 18 మంది వికలాంగులకు రూ. 1,08,000, ఐదుగురు ఒంటరి మహిళలకు రూ. 20,000, నలుగురు డీఎంహెచ్ఓ లబ్ధిదారులకు రూ. 40,000 చొప్పున మొత్తం 156 మందికి రూ. 6,84,000 విడుదల చేశారు.

మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి గణాంకాలను పరిశీలిస్తే, మర్రిపూడి మండలం వ్యాప్తంగా ఉన్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, డప్పు కళాకారులు, చేనేత, కల్లు గీత కార్మికులు తదితర వర్గాలకు చెందిన మొత్తం 5,323 మంది లబ్ధిదారులకు రూ. 2,35,60,500 (రూ. 2.356 కోట్లు) పంపిణీ చేశారు. కొండపి నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 41,238 మంది పింఛనుదారులకు రూ.18.032 కోట్ల నిధులను ప్రభుత్వం అందజేసింది. ఇక సమగ్ర ప్రకాశం జిల్లా వివరాలను చూస్తే, జిల్లా వ్యాప్తంగా ఉన్న 2,16,273 మంది అర్హులైన పింఛనుదారుల కోసం రూ.93.923 కోట్ల భారీ మొత్తాన్ని విడుదల చేసి, ప్రతి నెలా ఒకటో తేదీనే లబ్ధిదారుల ముంగిటకే పింఛన్ సొమ్మును చేరుస్తున్నట్లు వివరించారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పరుగులు పెట్టిస్తున్నామని చెప్పారు. అయ్యపురాజుపాలెం గ్రామంలో తమ ప్రభుత్వ హయాంలో ఇప్పటికే దాదాపు అన్ని రహదారులను నిర్మించామని, మిగిలి ఉన్న 13 రోడ్ల నిర్మాణ పనులను రూ. 24.20 లక్షల వ్యయంతో త్వరలోనే పూర్తి చేయనున్నట్లు హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో వీరరెడ్డిపాలెం గ్రామం నుండి అత్యవసర సమయంలో అంబులెన్స్ వెళ్లడానికి కూడా వీలులేని విధంగా రోడ్లు ధ్వంసమయ్యాయని, ఆ సమస్యను పరిష్కరిస్తూ రూ. 1.50 కోట్ల నిధులతో నూతన రహదారిని నిర్మించినట్లు గుర్తుచేశారు. మన కొండపి హార్టికల్చర్ హబ్ పరిధిలోకి ఈ గ్రామం కూడా వస్తుందని, తద్వారా స్థానిక రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. అలాగే వెలుగొండ ప్రాజెక్టు ద్వారా పాలేరు ప్రాజెక్టుకు నీటిని తరలించి ప్రాంతీయంగా తాగు, సాగునీటి కష్టాలను శాశ్వతంగా తీరుస్తామని, త్వరలోనే సంగమేశ్వరం ప్రాజెక్టు పనులను కూడా ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. సభలో గ్రామంలోని రోడ్ల పక్కన జరిగిన ఆక్రమణల గురించి ప్రజలు మంత్రి దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే స్పందించారు. ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న ఆక్రమణలపై రెవెన్యూ మరియు పోలీసు అధికారులు తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో అమాయకులపై తప్పుడు కేసులు పెట్టి తీవ్రంగా వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంలో ఎవరిపైనా కావాలని తప్పుడు కేసులు పెట్టే ప్రసక్తే లేదని, అయితే ప్రజాశాంతికి విఘాతం కలిగిస్తూ తప్పులు చేసే వారిని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

చివరగా, రాష్ట్రంలో అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాల ప్రాముఖ్యతను మంత్రి వివరించారు. రైతులకు పెట్టుబడి సాయంగా ఇచ్చే 'అన్నదాత సుఖీభవ', పిల్లల చదువుల నిమిత్తం తల్లులకు అందించే 'తల్లికి వందనం', ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి ఉద్దేశించిన 'దీపం' పథకంతో పాటు పాడి రైతులకు లబ్ధి చేకూర్చే పాలు పథకం గురించి వివరంగా తెలపడంతో పాటు, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే తమ లక్ష్యమని డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు.

# చరిత్ర మరచి నీతులు చెప్పడం హాస్యాస్పదం!

ఉత్తరాంధ్ర, రాయలసీమకు ఇచ్చిన ప్రత్యేక ప్యాకేజీ కొనసాగించే పరిస్థితి లేదు. కేంద్రంలో మంత్రి పదవులకు టీడీపీ సిద్ధంగా ఉంటుంది, 2029 ఎన్నికల్లో వైసీపీ, టీడీపీ పొత్తులు పెట్టుకునేందుకు సిద్ధంగా ఉన్నాయని, సిద్ధాంతాలు లేవు,వారికి పదవులే ముఖ్యమని, 12 ఏళ్లలో రూ. 12లక్షల కోట్లు అప్పు చేశారని, పన్నెండేళ్లలో ఈ రెండు కుటుంబాలు, 64 లక్షల మంది నిరుద్యోగులను తయారు చేశాయని, టీడీపీ, వైసీపీ కాకుండా మూడో ప్రత్యామ్నాయం కావాలని, మూడో ప్రత్యామ్నాయం అవసరాన్ని రాష్ట్ర యువత గుర్తించిందని ఇలా నీతులు చెబుతూ విజయదశమి తర్వాత కొత్త పార్టీ పెడుతున్నట్లు విజయసాయిరెడ్డి ప్రకటించారు. టీడీపీ, వైసీపీ కాకుండా మూడో ప్రత్యామ్నాయం కావాలని యువత కోరుకుంటోందని, అందుకే తాను పార్టీ పెడుతున్నానని ఆయన ప్రకటించడం అతి పెద్ద జోక్. రాజకీయాల్లో కొత్త పార్టీ పెట్టే హక్కు ఎవరికైనా ఉంది. కొత్త సిద్ధాంతాలు చెప్పే హక్కు కూడా ఉంది. కానీ కొత్త రాజకీయ వేదికపైకి వచ్చినప్పుడు పాత చరిత్రకు కూడా సమాధానం చెప్పాల్సి ఉంది. ఒక రాజకీయ కుటుంబంతో దశాబ్దాల పాటు కలిసి ప్రయాణించిన వ్యక్తి.ఆ రాజకీయ వ్యవస్థలో తాను పోషించిన పాత్రకు సమాధానం చెప్పకుండా. ఇప్పుడు 'రెండు కుటుంబాలే రాష్ట్రాన్ని పాలించాలా? అని ప్రశ్నించడం విడ్డూరంగా లేదా?. గతంలో తాను ఉన్న రాజకీయ వ్యవస్థలో తన బాధ్యత ఎంత? ఆ వ్యవస్థలో తన పాత్ర ఏమిటి? ఆ సమయంలో ఎందుకు ప్రశ్నించలేదు? అనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా గత పన్నెండేళ్లలో రెండు కుటుంబాలే రాష్ట్రాన్ని పాలించాయని, ఇతర సామాజికవర్గాలకు అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించడం హాస్యాస్పదం. అధికారంలో ఉన్నప్పుడు ఏనాడూ ఆ సామాజిక సమీకరణాలు, నిరుద్యోగం గుర్తుకురాని పెద్ద మనిషికి పదవులు చేజారిన తర్వాతే సామాజిక భద్రత, ప్రాంతీయ గుర్తుకొచ్చాయి. రాజకీయ ప్రయాణం మారిన తర్వాత సామాజిక న్యాయం గుర్తుకురావడం ప్రజలు గమనించరని అనుకోవడం పొరపాటు.

**ఆర్థిక నేరస్తులు నైతికత గురించి మాట్లాడితే చరిత్రే నవ్వుకుంటుంది**

ఆర్థిక నేరస్తుడు రాష్ట్రానికి నీతులు చెప్పడం దేనికి సంకేతం? కోర్టుల చుట్టూ తిరుగుతూ, బెయిల్ల మీద బతుకుతున్న ఇలాంటి వ్యక్తులు రాష్ట్ర ఉద్ధరణ గురించి మాట్లాడటం అంటే దయ్యాలు వేదాలు వల్లించడం కంటే దారుణం. దశాబ్దాల పాటు ఒకే కుటుంబం చుట్టూ తిరుగుతూ, రాష్ట్రాన్ని రెండుచేతులా దోచుకోవడంలో కీలక సూత్రధారిగా



వ్యవహరించిన వ్యక్తి నేడు పదవులు పోగానే కులాలు, కుటుంబాలు అంటూ మొసలి కన్నీరు కార్చడం ఎవరి కోసం? రూ.43వేల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారనే అభియోగాలు ఎదుర్కొంటున్న వ్యక్తి నోట 'అవినీతి, 'నిరుద్యోగం' అనే డైలాగులు వినిపించడం సిగ్గుపడే విషయం. గతంలో రాష్ట్రాన్ని దోచుకున్నారంటూ ఇతరులపై వేలెత్తి చూపే ముందు, తనపై ఉన్న సీబీఐ, ఈడీ కేసుల పురోగతి ఏంటో, తాను ఎదుర్కొంటున్న ఆరోపణలకు సమాధానం చెప్పాలి. చరిత్రలో కళంకం అంటించుకున్నవారు ప్రత్యామ్నాయం కాజాలరు, కేవలం రాజకీయ పునరావాసం కోసమే ఈ పాట్లు పడుతున్నారు. ప్రజలు నమ్మి మోసపోవడానికి రాష్ట్రం ఏమైనా ప్రయోగశాలనా? సొంత ప్రయోజనాలు గల్లంతై, రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకమైనప్పుడే ఇలాంటి నాయకులకు 'మూడో ప్రత్యామ్నాయం, యువత భవిష్యత్తు గుర్తుకొస్తాయి. అమరావతిని సర్వనాశనం చేయడంలో భాగస్వామ్యమై, ఇప్పుడు 'అమరావతికి నేను వ్యతిరేకం కాదు' అంటూ పూటకో మాట మార్చే అవకాశవాద రాజకీయాలకు విజయసాయి ప్రతీక. కండువాలు మార్చినా, పార్టీలు పెట్టినా గొర్రె తోలు కప్పుకొన్న తోడేలు మేక వన్నె పులి వంటి మాటలకు అతికినట్లు సరిపోయే నయవంచక వ్యక్తిత్వం విజయసాయిరెడ్డిది. ఆర్థిక నేరస్థులు నైతికత గురించి మాట్లాడితే చరిత్రే నవ్వుకుంటుంది. గత తాలూకు పాపాలను కడుక్కోవడానికి వేసే ఈ కొత్త నాటకాలను రాష్ట్ర యువత, ప్రజలు గుర్తించలేరు అనుకొంటున్నారా? పదేళ్లపాటు ఒక పార్టీలో అన్నీ తానై వ్యవహరించి, వేల కోట్ల దోపిడీకి తెరతీశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి.నేడు నీతి సూత్రాలు వల్లిస్తూ యువతను ఉద్ధరిస్తాననడం హాస్యాస్పదం కాదా?

**నాడు దోపిడీకి బ్రాండ్ అంబాసిడర్, నేడు జనోద్ధారకుడా?**

వైఎస్ రాజశేఖరరెడ్డితో విజయసాయికి పరిచయం ఏర్పడిన నాటి నుంచి ఆ కుటుంబానికి విధేయుడిగా ఆయన వున్నారు. ఆయన వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆడిటర్‌గా తన తెలివితేటలను ఉపయోగించి క్విడ్ ప్రోకోకు తెర లేపారు. జగన్‌రెడ్డితో అనతి కాలంలోనే వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మింపజేశారు. జగన్‌రెడ్డి మాయా వ్యాపార సామ్రాజ్య నిర్మాణానికి కర్త, కర్మ, క్రియ విజయసాయి రెడ్డేనని ప్రపంచం అంతా తెలుసు. అవినీతి చేయడంలో కవలలుగా సాగిన జగన్‌రెడ్డి–విజయసాయిరెడ్డిని విడదీసి చూడలేం. ఆర్థిక నేరగాడిగా జగన్‌కు ఎంత పేరుందో విజయసాయికి కూడా అంతే పేరుంది. పలు అవినీతి కేసుల్లో జగన్మోహన్‌రెడ్డి ఎ–1గా ఉండగా, విజయసాయిరెడ్డి ఎ–2గా ఉన్నారు. అవినీతి విషయంలో అవిభక్త కవలలుగా చేయకూడని పనులన్నీ చేశారు. సండూర్ పవర్ ఏర్పాటు నుంచి ఆ తర్వాత డజన్లకొద్దీ సూట్‌కేస్ కంపెనీల ఏర్పాటు వెనుక విజయసాయి ఉన్నారు. ఈ క్రమంలోనే ఒక చార్టెడ్ ఎకౌంటెంట్‌గా విజయసాయి అనైతికంగా వ్యవహరించినందున ఆయన సర్టిఫికెట్‌ను ఎందుకు రద్దు చేయకూడదు అంటూ చార్టెడ్ ఎకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా చెన్నై విభాగం ఆయనకు షోకాజ్ నోటీసు కూడా జారీ చేసింది. దీనిపై కూడా ఆయన హైకోర్టులో స్టే పొందారు. సీబీఐ, ఈడీ కేసుల్లో విచారణ ముందుకు సాగకుండా ఢిల్లీ స్థాయిలో విజయసాయి తన వంతు కృషి చేశారు. జగన్‌పై ఉన్న కేసులు విచారణకు వచ్చి రుజువైతే విజయసాయికి కూడా శిక్ష పడుతుంది. ఆయన మాటలకూ చేతలకూ పొంతన ఉండదు. అందువల్లే ఆయన మాటలను రాజకీయాల్లో ఎవరూ విశ్వసించరు. ఆర్థిక నేరాల్లో ఆరోపణలు ఎదుర్కొంటూ, కోర్టుల చుట్టూ తిరుగుతున్న నాయకులు నైతిక విలువలు బోధిస్తే ప్రజలు ఏమన్నా అనుకొంటారేమో అన్న ఇంగితం కూడా లేదు. రాజకీయ పునరావాసం కోసం, పబ్బం గడుపుకోవడం కోసం పెట్టే కొత్త రాజకీయ పార్టీల వెంట ప్రజలు పరుగులు తీయడానికి సిద్ధంగా లేరు.నాటి దోపిడీకి బ్రాండ్ అంబాసిడర్, నేడు జనోద్ధారకుడా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కావున చరిత్రను మార్చి చెప్పవచ్చు, కానీ చరిత్రను మాత్రం చెరపలేరు. గతాన్ని దాచిపెట్టి భవిష్యత్తుకు నీతులు చెబితే ఎలా విజయసాయిరెడ్డి గారూ?

**- నీరుకొండ ప్రసాద్**

# రాయలసీమ రైజింగ్

- **కరువు నేల నుంచి గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా రాయలసీమ**
- **చంద్రబాబు దూరదృష్టితో సీమ దశ-దిశకు కొత్త బాట**




**కరెంట్ అనాలిసిస్**

తెలుసుకుందాం | విశ్లేషిద్దాం | సిద్ధమవుదాం

బి.నిర్మలాజ్యోతి, అనలిస్టు, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

కరువు నేలలో పచ్చదనం పూయించడం ఒక ఎత్తయితే... ఆ పచ్చదనాన్నే ప్రపంచ స్థాయి ఉద్యాన ఆర్థిక వ్యవస్థగా మలచడం మరో ఎత్తు. ఒకప్పుడు కరువు, క్షామం, నీటి ఎద్దడి, వలసలు, రైతుల ఆత్మహత్యలకు చిరునామాగా కనిపించిన రాయలసీమ... ఇప్పుడు ఉద్యాన పంటలకు ప్రపంచ స్థాయి గమ్యస్థానంగా ఎదిగే దిశగా అడుగులు వేస్తోంది. 'చుక్క నీటితో చుక్క చుక్కగా అభివృద్ధి' అనే ఆలోచనకు బిందు సేద్యం తోడైతే.. దానికి సాగునీరు, రహదారులు, ప్రాసెసింగ్, మార్కెటింగ్, పెట్టుబడులు జతకలిస్తే రాయలసీమ రూపురేఖలు ఎలా మారతాయో చూపించే బృహత్ ప్రణాళికకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది.

రాయలసీమను ఉద్యాన పంటల హబ్‌గా, దేశానికే కాకుండా ప్రపంచానికి 'ఫ్రూట్ బౌల'గా తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సమగ్ర ఉద్యాన అభివృద్ధి ప్రణాళికను ముందుకు తీసుకెళ్తోంది. అక్టోబరు 2 గాంధీ జయంతి రోజున అన్నమయ్య జిల్లా మదనపల్లెలో హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం చుట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాతో కలిపి రాయలసీమలోని 10 జిల్లాల్లో 201 క్లస్టర్లను అభివృద్ధి చేసి సాగు నుంచి ప్రాసెసింగ్, మార్కెటింగ్ వరకు మొత్తం వ్యవస్థను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలన్నది ఈ ప్రణాళిక లక్ష్యం.

### రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో సీమకు కొత్తరూపు

రాయలసీమ ముఖచిత్రాన్ని మార్చేలా సుమారు రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో ఈ హార్టికల్చర్ హబ్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో ప్రభుత్వం రూ.40,352 కోట్ల పెట్టుబడులు పెట్టనుండగా... ప్రైవేటు రంగం నుంచి సుమారు రూ.60వేల కోట్ల పెట్టుబడులను సమీకరించనుంది. కేంద్ర ప్రభుత్వ పీఐబీ కూడా రాయలసీమను దేశంలో ప్రధాన పండ్లు, ఉద్యాన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సుమారు రూ.40వేల కోట్ల ప్రభుత్వ పెట్టుబడి, రూ.60వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడుల లక్ష్యాన్ని ప్రస్తావించింది.

ప్రభుత్వ పెట్టుబడుల్లో సాగునీటికి రూ.20,884 కోట్లు, ఉద్యాన రంగానికి రూ.14,906 కోట్లు, గ్రామీణ రహదారులకు రూ.4,562 కోట్లు కేటాయించేలా ప్రణాళిక రూపొందించారు. అంటే కేవలం పంటలు పండించడం మాత్రమే కాదు.. ఆ పంటలకు నీరు, రవాణా, నిల్వ, ప్రాసెసింగ్, మార్కెట్ వంటి మౌలిక వసతులను కూడా సమాంతరంగా అభివృద్ధి చేయడమే ఈ ప్రణాళికలోని ప్రధాన ఉద్దేశం.

2026 ఆగస్టు నుంచి 2029 జూలై వరకు మూడు దశల్లో 10 జిల్లాల్లో 201 క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నారు. ప్రస్తుతం 8.7 లక్షల హెక్టార్లలో ఉన్న ఉద్యాన సాగును 2030 నాటికి 14.41 లక్షల హెక్టార్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఉద్యాన ఉత్పత్తులను 222 లక్షల టన్నుల నుంచి 435 లక్షల టన్నులకు పెంచడంతో పాటు సుమారు 9.6 లక్షల మంది రైతుల ఆదాయం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రధాన లక్ష్యంగా ఉంది. ఈ పథకం అమలుకు 2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో రూ.30వేల కోట్లు కేటాయించారు.

### మూడు దశల్లో 201 క్లస్టర్లు

ఈ బృహత్ ప్రణాళికలో భాగంగా 2026-27లో రూ.12,066 కోట్లతో 72 క్లస్టర్లు, 2027-28లో రూ.15,036 కోట్లతో 67 క్లస్టర్లు, 2028-29లో రూ.13,250 కోట్లతో 62 క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నారు. మొత్తంగా 201 క్లస్టర్లను ఉద్యాన ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్ కేంద్రాలుగా తీర్చిదిద్దనున్నది కూటమి ప్రభుత్వం. రిజర్వాయర్లు, లిఫ్ట్ ఇరిగేషన్, చెరువులు, చివరి ఆయకట్టుకు నీరు, కీలక గ్రామీణ రహదారులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. 10 జిల్లాల్లోని 303 మండలాల్లో ఉద్యాన సాగు అభివృద్ధికి చర్యలు చేపట్టడం ద్వారా రైతుకు పొలం వద్ద మొదలయ్యే విలువను మార్కెట్ వరకు తీసుకెళ్లే సమగ్ర వ్యవస్థను నిర్మించాలన్నది ప్రభుత్వ ఆలోచన.

### కరువు నేల నుంచి ఉద్యాన భూమిగా అనంతపురం

ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ ఎడారిగా పిలువబడిన అత్యంత వెనుకబడిన జిల్లాల్లో ఒకటిగా ఉన్న అనంతపురం... బిందు సేద్యం, నీటి సంరక్షణ, ఉద్యాన సాగు విస్తరణతో తన రూపురేఖలను మార్చుకున్న ప్రాంతంగా నిలిచింది. 2014-19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం చేపట్టిన సూక్ష్మ సేద్య విధానాలు ఈ మార్పులో కీలకంగా నిలిచాయి. రాయలసీమలో 7.25 లక్షల మంది రైతులకు 18 లక్షల ఎకరాల్లో బిందు, సూక్ష్మ సేద్యాన్ని అమలు చేశారు. అప్పటి ప్రభుత్వ అధికారిక వివరాల ప్రకారం రాయలసీమలోని నాలుగు జిల్లాల్లోనే 7.30 లక్షల హెక్టార్లు సూక్ష్మ సేద్యం పరిధిలోకి వచ్చి 7.25 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరింది. బిందుసేద్యం వల్ల నీటి వినియోగ సామర్థ్యం పెరగడం, ఎరువుల వినియోగం తగ్గడం, విద్యుత్ అవసరం తగ్గడం, కలుపు, కూలీ ఖర్చులు తగ్గడం, పంట నాణ్యత పెరగడం వంటి ప్రయోజనాలు ఉంటాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యాన శాఖ కూడా పేర్కొంటోంది.

### అనంతపురం జల సంరక్షణకు జాతీయ గుర్తింపు

అనంతపురం నీటి కథ జాతీయ స్థాయిలోనూ ప్రస్తావనకు వచ్చింది. 2026 జనవరి 25న 'మన్ కీ బాత్'లో ప్రధాని నరేంద్ర మోదీ అనంతపురం ప్రజలు చేపట్టిన జలసంరక్షణ చర్యలను ప్రశంసించారు. తక్కువ వర్షపాతం, ఎర్రటి ఇసుక నేలల కారణంగా నీటి కొరతను ఎదుర్కొనే ప్రాంతంలో స్థానికులు జలాశయాల పునరుద్ధరణకు ముందుకు వచ్చారని, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో 'అనంత నీరు సంరక్షణ ప్రాజెక్టు' చేపట్టారని ఆయన వివరించారు. ఈ ప్రయత్నంతో పదికి పైగా జలాశయాలను పునరుద్ధరించడంతో పాటు 7వేలకు పైగా మొక్కలు నాటినట్టు ప్రధాని పేర్కొన్నారు.

ప్రధాని ప్రశంసలపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ... స్వర్ణాంధ్ర విజన్‌లో నీటి భద్రతకు కీలక స్థానం ఉందని, సంప్రదాయ నీటి నిర్వహణ పద్ధతులకు ఆధునిక సాంకేతికతను జోడించి నీటి సంరక్షణ మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని తెలిపారు.

### ఒకప్పుడు కరువు ప్రాంతం... ఇప్పుడు హార్టికల్చర్‌కు హబ్

రాయలసీమలో ఒకప్పుడు కరువు, క్షామం, వలసలు, రైతుల ఆత్మహత్యలు అభివృద్ధి చర్చల్లో ప్రధానాంశాలుగా ఉండేవి. ముఖ్యంగా అనంతపురం పరిస్థితిని దేశవ్యాప్తంగా కరువు ప్రాంతానికి ఉదాహరణగా చూపించే సందర్భాలు ఉండేవి. అదే నేలలో నీటిని పొదుపుగా వినియోగించే బిందుసేద్యం, వర్షపు నీటి సంరక్షణ, ఉద్యాన పంటలు, ప్రాసెసింగ్ మౌలిక వసతులు పెరగడం సీమ ఆర్థిక వ్యవస్థకు కొత్త అవకాశాలను తెరిచింది.

2017-18లో ఉద్యాన రంగం 17.16 శాతం వృద్ధిని నమోదు చేసింది. పండ్ల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్‌ను దేశానికే ఫ్రూట్ బాస్కెట్‌గా తీర్చిదిద్దే దిశగా అప్పటి టీడీపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 2014-19 కాలంలో వ్యవసాయ, ఉద్యాన రంగాలను కలిపి అనంతపురం రూ.14,740 కోట్లు, చిత్తూరు రూ.13,017 కోట్లు, కర్నూలు రూ.11,310 కోట్లు, గుంటూరు రూ.11,122 కోట్లు ఆర్జించాయి. 2024-25లో రాష్ట్రంలో 1.93 కోట్ల టన్నుల పండ్ల ఉత్పత్తి నమోదై దేశంలో మొదటి స్థానంలో ఏపీ నిలిచిందని అందుబాటులో ఉన్న గణాంకాలు పేర్కొంటున్నాయి. ఉద్యాన పంటల సాగు విస్తీర్ణంలో నూ రాష్ట్రం దేశంలో రెండో స్థానంలో ఉంది.

### జగన్ రెడ్డి హయాంలో బిందు సేద్యానికి బ్రేక్... ఉద్యాన రైతులకు నష్టం

2014-19లో రాయలసీమ రైతులకు కీలకమైన మైక్రో ఇరిగేషన్ 18,59,980 ఎకరాల్లో అమలు కాగా.. జగన్ ప్రభుత్వ కాలంలో 4,39,470 ఎకరాలకు తగ్గింది. ఎస్సీ, ఎస్టీల్లోని చిన్న, సన్నకారు రైతులకు రాయితీపై అందించిన బిందు, తుంపర సేద్యం పరికరాల కార్యక్రమం కూడా కొనసాగలేదు. కూరగాయల రైతులకు గతంలో ఎకరాకు రూ.1,200 రాయితీ అందేది. కేంద్ర పథకాలకు రాష్ట్ర వాటా నిధులు అందక ఉద్యాన రైతులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. మామిడి సాగు 7.5 లక్షల ఎకరాల నుంచి 6.55 లక్షల ఎకరాలకు, కూరగాయల ఉత్పత్తి 88.61 లక్షల టన్నుల నుంచి 70 లక్షల టన్నులకు... మొత్తం పండ్ల ఉత్పత్తి 192 లక్షల టన్నుల నుంచి 118.65 లక్షల టన్నులకు తగ్గింది. మామిడి రైతులకు 2019 వరకు ఉన్న పంట బీమా 2020 నుంచి లేకుండా పోయింది. టమాటా సాగులోనూ తగ్గుదల నమోదైంది.

### సాగునీటి ప్రాజెక్టులకు కొత్త ఊపు... పరిశ్రమలకు బాట

రాయలసీమ అభివృద్ధికి కీలకమైన సాగునీటి రంగంలో జీవో 365 ద్వారా 102 ప్రాజెక్టులు రద్దయ్యాయని కూటమి ప్రభుత్వం పేర్కొంటోంది. అన్నమయ్య డ్యామ్ ఘటన, తుంగభద్ర గేట్ ఘటన, ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నిర్వహణ వంటి అంశాలు కూడా ఈ కాలంలో ముందుకొచ్చాయి. కియా మోటార్స్‌కు అనుబంధంగా వచ్చిన 17 పరిశ్రమల విషయంలోనూ రాయలసీమ పారిశ్రామిక అభివృద్ధికి ఆటంకం ఏర్పడింది. ఇప్పుడు హంద్రీ-నీవా, గాలేరు-నగరి, వెలిగొండ వంటి సాగునీటి ప్రాజెక్టులతో పాటు రహదారులు, ప్రాసెసింగ్, మార్కెటింగ్, పరిశ్రమలను అభివృద్ధి చేసి సీమకు కొత్త ఊపు ఇవ్వడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇప్పటికే రూ.3,870 కోట్లతో హంద్రీ-నీవా పూర్తి చేసి 190 రోజుల్లో 40 టీఎంసీల నీటిని తరలించినట్లు ప్రభుత్వం పేర్కొంటోంది. గాలేరు-నగరి ద్వారా కృష్ణా జలాలను కడపకు తీసుకెళ్లే పనులు కొనసాగుతున్నాయి. వెలిగొండతో పాటు రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులు పూర్తయితే రాయలసీమతో పాటు ప్రకాశం, మార్కాపురం ప్రాంతాల్లో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం మరింత పెరిగే అవకాశం ఉంది. అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం, బలోపేతానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని కూటమి ప్రభుత్వం చెబుతోంది. గతంలో అన్నమయ్య ప్రాజెక్టు ఘటనలో జరిగిన ప్రాణనష్టాన్ని దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నీటి మౌలిక వసతులను మరింత బలోపేతం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది.

### రూ.40వేల కోట్ల 'పూర్వోదయ' కార్యాచరణ

సీమ రైతుల అభివృద్ధికి పూర్వోదయ పథకం ద్వారా సుమారు రూ.40వేల కోట్లతో కార్యాచరణ సిద్ధం చేసినట్లు ప్రభుత్వం చెప్తోంది. ఇందులో భాగంగా రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో 92 క్లస్టర్ల ద్వారా రైతులకు జీవనోపాధి కల్పించే లక్ష్యం ఉంది. ఉద్యాన పంటల సాగు మొదలుకుని ప్రాసెసింగ్, నిల్వ, మార్కెటింగ్ వరకు వివిధ ప్రాజెక్టులను చేపడుతూ... రాయితీ రూపంలో రూ.9వేల కోట్లు అందించేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు ప్రభుత్వం పేర్కొంటోంది. ఇదంతా చూస్తే రాయలసీమ ఉద్యాన రంగాన్ని కేవలం సాగు రంగంగా కాకుండా... రైతు ఆదాయం, గ్రామీణ ఉపాధి, ప్రాసెసింగ్ పరిశ్రమలు, ఎగుమతులు, రహదారులు, నీటి వనరులు అన్నింటినీ కలిపిన సమగ్ర ఆర్థిక వ్యవస్థగా మార్చే ప్రయత్నంగా కనిపిస్తోంది.

### సీమకు కొత్త శకం... 'రాయలసీమ రైజింగ'

ఒకప్పుడు 'కరువు వస్తే వలస.. పంట పోతే అప్పు' అనే పరిస్థితులతో గుర్తింపు పొందిన రాయలసీమ ఇప్పుడు 'నీటి బొట్టు-పంట విలువ-మార్కెట్ ఆదాయం'' అనే కొత్త దిశగా అడుగులు వేస్తోంది. బిందు సేద్యంతో నీటిని పొదుపు చేయడం నుంచి.. రిజర్వాయర్లతో సాగునీరు అందించడం వరకు, రహదారులతో మార్కెట్‌కు అనుసంధానం చేయడం నుంచి.. ప్రాసెసింగ్ పరిశ్రమలతో రైతు పంటకు అదనపు విలువ కల్పించడం వరకు సమగ్ర ప్రణాళిక అమలైతే సీమ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థలో గణనీయమైన మార్పు సాధ్యమవుతుంది.

చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాయలసీమను కరువు నేలగా కాకుండా ప్రపంచ స్థాయి ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. 10 జిల్లాలు.. 201 క్లస్టర్లు.. 303 మండలాలు.. రూ.లక్ష కోట్ల పెట్టుబడుల లక్ష్యం.. 14.41 లక్షల హెక్టార్ల ఉద్యాన సాగు.. 435 లక్షల టన్నుల ఉత్పత్తి.. 9.6 లక్షల మంది రైతుల జీవన ప్రమాణాల మెరుగుదల. ఇవి కేవలం అంకెలు కాదు.. రాయలసీమ వ్యవసాయ భవిష్యత్తును మార్చే లక్ష్యాలుగా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోంది.

'కష్టపడే మనసు, కాపాడే హృదయం' ఉన్న నాయకుడు చంద్రబాబు ఆధ్వర్యంలో రాయలసీమ కరువు రాక్షసి కోరల నుంచి బయటపడి, ప్రపంచంలోనే అతిపెద్ద ఉద్యాన హబ్‌గా, ఆంధ్రాకే రత్నాభరణంగా మారబోతోంది.

సీమలో కరువు చరిత్రగా మిగలాలి... ఉద్యాన సంపద భవిష్యత్తుగా మారాలి.

సీమ రైతు.. పొలం నుంచి ప్రపంచ మార్కెట్ వరకు ఎదగాలి.

అదే 'రాయలసీమ రైజింగ్' లక్ష్యం.

# వరద బాధితులకు అండగా ఎమ్మెల్యే కూన రవికుమార్

● అల్లెన గ్రామంలో 530 కుటుంబాలకు నెలరోజుల ఉచిత నిత్యావసర సరుకులు, బియ్యం పంపిణీ.. చేసిన ఎమ్మెల్యే



ఆముదాలవలస (చైతన్యరథం): ఇటీవల అర్నబ్ తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాల కారణంగా శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస నియోజకవర్గం, బూర్జ మండలంలోని అల్లెన గ్రామం వరద ముంపునకు గురై నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచింది. వరద బాధితులకు తాత్కాలిక ఉపశమనం కల్పించే ఉద్దేశంతో 530 కుటుంబాలకు నెలరోజులకు సరిపడా ఉచిత నిత్యావసర సరుకులు, బియ్యం కట్టలను ఆమదాలవలస నియోజవకర్గ గౌరవ శాసనసభ్యులు, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ పంపిణీ చేశారు. వరదల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించి, వారి కష్టకాలంలో అండగా నిలవాలనే లక్ష్యంతో ఈ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. 530 కుటుంబాలకు నెలరోజుల పాటు అవసరమయ్యే ఉచిత నిత్యావసర సరుకులు, బియ్యం అందించడం ద్వారా బాధితులకు తాత్కాలికంగా కొంత ఉపశమనం కల్పించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో బాధిత ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించడం, వారి ఇబ్బందులను తగ్గించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వరదలతో ఇబ్బందులు ఎదుర్కొన్న గ్రామస్తులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ చర్యలు అందించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తామని తెలిపారు. వరద ముంపుతో నష్టపోయిన అల్లెన గ్రామంలోని 530 కుటుంబాలకు ఉచిత నిత్యావసర సరుకులు, బియ్యం పంపిణీ చేయడం ద్వారా బాధితులకు తాత్కాలిక ఊరట లభించింది. ఈ సందర్భంగా ప్రభుత్వానికి సీఎంకి ఎమ్మెల్యేకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమం ఆగదు : ఎమ్మెల్యే రమణమూర్తి



నరసన్నపేట (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు ఏ విధంగా ఉన్నప్పటికీ, పేదలు మరియు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి స్పష్టం చేశారు. పోలాకి మండలం పరిధిలోని కుసుమపోలవలస గ్రామంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'పేదల సేవలో 2.0' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సంక్షేమ పథకాల అమలులో ఎటువంటి కోతలు ఉండవని, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ ఫలాలు నేరుగా అందేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని ఆయన పునరుద్ఘాటించారు.అర్హులందరికీ నిరంతరాయంగా పథకాల అమలు ప్రజల అవసరాలను గుర్తించి, వాటికి తగినట్లుగా సంక్షేమ పథకాలను ఎటువంటి ఆటంకాలు లేకుండా అందించడమే ప్రభుత్వ ప్రాథమిక విధి అని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రధాన పథకాలైన 'తల్లికి వందనం', ఉచిత వంట గ్యాస్ సిలిండర్ల సరఫరా, స్త్రీ శక్తి, అన్నదాత సుఖీభవ, భద్రతా పెన్షన్లు వంటి వాటిని మరింత సమర్థవంతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. పేదరికంలో మగ్గుతున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ ప్రధానాంశమని వివరించారు. కేవలం ప్రస్తుత పథకాలకే పరిమితం కాకుండా, భవిష్యత్తులోనూ మరిన్ని నూతన సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి ప్రజల జీవనశైలిని మెరుగుపరచడానికి కృషి చేస్తామని హామీనిచ్చారు.

**గ్రామసభల ద్వారానే సమస్యల పరిష్కారం**

క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు గ్రామసభలు వేదికవుతున్నాయని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. గ్రామాల్లో ప్రజల నుంచి వచ్చే అర్జీలను పరిశీలించి, వాటి తక్షణ పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# పేద కుటుంబాలకు కూటమి ప్రభుత్వమే కొండంత అండ

దెందులూరులో నూతన స్పౌజ్ పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



దెందులూరు (చైతన్యరథం): భర్తను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న నిరుపేద మహిళలను ఆదుకోవడంలో సైతం గత వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ పొందుతూ భర్త మరణిస్తే తదుపరి నెల నుంచే ఆ పింఛనును భార్య పేరిట (స్పౌజ్ పింఛన్) మంజూరు చేస్తూ వారి కుటుంబాలకు సంపూర్ణ భరోసా కల్పిస్తోందని దెందులూరు శాసనసభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు స్పష్టం చేశారు. గురువారం దెందులూరులోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ఎన్టీఆర్ భరోసా' సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ నెల నూతనంగా మంజూరైన 28 స్పౌజ్ పింఛన్లను లబ్ధిదారులైన మహిళలకు ఆయన స్వహస్తాలతో అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ... గత వైసిపి ప్రభుత్వంలో కనీస కనికరం లేకుండా ఒక్క స్పౌజ్ పింఛన్ కూడా ఇవ్వలేదని, ఇంటి పెద్దను కోల్పోయిన మహిళలను కార్యాలయాల చుట్టూ తిప్పుతూ వేధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో నిబంధనలను సులభతరం చేసి, భర్త చనిపోయిన వెంటనే మరుసటి నెల నుంచే భార్యకు పింఛన్ అందేలా చర్యలు చేపట్టడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బీసీలకు 34% రిజర్వేషన్లకే మా కట్టుబాటు

●బీసీల రాజకీయ సాధికారత టీడీపీ డీఎన్ఏలోనే ఉంది : ఎంపీ కలిశెట్టి



విజయనగరం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లోని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంలో తెలుగుదేశం పార్టీ పూర్తి నిబద్ధతతో ఉందని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు స్పష్టం చేశారు. సమాజంలో సగానికి పైగా ఉన్న బీసీల అభ్యున్నతి కోసం ఇచ్చిన మాటకు ఎట్టిపరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... బడుగు బలహీనవర్గాలకు రాజకీయంగా న్యాయం చేయాలన్న సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో నిర్ణయం తీసుకుని జీవో నెం.105, 1065లను జారీ చేసిందని గుర్తుచేశారు. అయితే, స్థానిక సంస్థల ఎన్నికలు జరగకూడదని, బీసీలకు దక్కాల్సిన రిజర్వేషన్లు దక్కకూడదనే దుర్బుద్ధితోనే వైసీపీ నాయకులు కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హైకోర్టు తీర్పును గౌరవిస్తూనే, బీసీలకు న్యాయం జరిగేలా న్యాయపరంగా ఉన్న ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటామని, సుప్రీంకోర్టును ఆశ్రయించి పోరాడతామని ఎంపీ వెల్లడించారు. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని, ఇది కేవలం రిజర్వేషన్ల అంశం మాత్రమే కాదని, బీసీలకు దక్కాల్సిన రాజకీయ ప్రాతినిధ్యమని ఆయన పేర్కొన్నారు. బీసీలకు ఈ రిజర్వేషన్లు దక్కితే రాజకీయంగా వారి ప్రాతినిధ్యం ఎక్కడ పెరుగుతుందోననే భయంతోనే గొడ్డలి పార్టీ నాయకులు న్యాయస్థానంలో పిటిషన్లు వేసి బీసీలకు తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. గత వైసీపీ హయాంలో 34 శాతం రిజర్వేషన్లను కోర్టు కొట్టివేస్తే, అప్పటి ప్రభుత్వం కనీసం సుప్రీంకోర్టుకు కూడా వెళ్లకుండా చారిత్రాత్మక ద్రోహం చేసిందని విమర్శించారు. వైసీపీ నిర్లక్ష్యం వల్ల గతంలో సుమారు 16,800 మంది బీసీ నాయకులు స్థానిక సంస్థల పదవులను కోల్పోయారని, ఇప్పుడు కూడా వారికి పదవులు దక్కకూడదనే కుట్రతోనే కోర్టుకు వెళ్లి సిగ్గులేకుండా అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తూ, వారి హక్కులను కాలరాయడమే వైసీపీ ఎజెండాగా మారిందని ధ్వజమెత్తారు.

# స్థానిక పోరులో వంద శాతం ఫలితాలే లక్ష్యం

●కూటమి పార్టీల మధ్య సమన్వయంతో ముందుకు వెళ్ళాలి

●జిల్లాలో అభివృద్ధి పనులపై దృష్టి పెట్టండి

●నాగార్జునకు లోకేష్ సూచన



విజయనగరం (చైతన్యరథం) : విజయనగరం జిల్లాలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని టీడీపీ జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షులు నారా లోకేష్ సూచించారు. గురువారం అమరావతిలో నారా లోకేష్‌ను విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షులు కిమిడి నాగార్జున కలిశారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

**కూటమి సమన్వయమే కీలకం**

స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ భాగస్వామ్య పార్టీల మధ్య ఎలాంటి సమన్వయ లోపం లేకుండా ముందుకు సాగాలని లోకేష్ సూచించినట్టు నాగార్జున తెలిపారు. క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంచుకుని ఎన్నికలకు సన్నద్ధం కావాలని చర్చించినట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై కూటమి పార్టీల సమన్వయానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఇటీవల జరిగిన కూటమి సమావేశాల్లోనూ చర్చ జరిగింది.

**అభివృద్ధికి వేగం**

కూటమి ప్రభుత్వంతోనే విజయనగరం జిల్లా అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని లోకేష్ పేర్కొన్నారు. భోగాపురం విమానాశ్రయం ప్రారంభం చేయటం జరిగింది. జిల్లాలో అభివృద్ధి పనులను వేగవంతం చేసేలా ప్రజాప్రతినిధులు పనిచేయాలని సూచించినట్లు తెలిపారు.

**చంద్రబాబుకు గిఫ్ట్‌గా విజయం**

విజయనగరం జిల్లాలో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు గిఫ్ట్‌గా అందిస్తామని నాగార్జున అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులంతా సమష్టిగా పనిచేసి వంద శాతం ఫలితాలు సాధించే దిశగా కృషి చేస్తామని తెలిపారు.

## దేశంలో అత్యధికంగా సామాజిక పింఛన్లను అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ : మంత్రి పార్థసారథి

నూజివీడు (చైతన్యరథం): నూజివీడు మండలం పల్లెర్లమూడి గ్రామంలో గురువారం పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంయుక్తంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను నగదును అందజేశారు. లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి ఆరోగ్య పరిస్థితులు, జీవన విధానం గురించి మంత్రి కొలుసు పార్థసారథి గారు అడిగి తెలుసుకున్నారు. స్వంత గృహం ఉందా లేదా అనే వివరాలను తెలుసుకుని, అర్హత ఉంటే గృహం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పింఛను సొమ్మును జాగ్రత్తగా వినియోగించుకోవడంతో పాటు కొంతమేర పొదుపు చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని వ్యక్తిగత, సామాజిక సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా" సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం రాష్ట్రంలో, జిల్లాలో పండుగ వాతావరణంలో జరుగుతోందన్నారు. జిల్లాలో అక్టోబరు నెలలో 2,53,360 మంది పింఛనుదారులకు రూ.111.69 కోట్లు, నూజివీడు నియోజకవర్గంలో 40,233 మందికి రూ.17.40 కోట్లు, పల్లెర్లమూడి గ్రామంలో 670 మందికి రూ.28.72 లక్షల పింఛను సొమ్మును పంపిణీ చేస్తున్నట్లు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. అర్హులైన పేదలకు సకాలంలో, పారదర్శకంగా సామాజిక భద్రతా పింఛన్లు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి నెల మొదటి తేదీ ఉదయాన్నే లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారి ఇంటి వద్దకే వెళ్లి నగదును అందజేసేలా జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టిందన్నారు.

## రాజమహేంద్రవరం టీడీపీ కార్యాలయ పనులను పరిశీలించిన దేవినేని ఉమా, బొడ్డు వెంకటరమణ



రాజమండ్రి (చైతన్యరథం): రాజమహేంద్రవరంలో నిర్మాణంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని టీడీపీ ఎన్నికల అబ్జర్వర్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, రుడా చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయ నిర్మాణ పనుల పురోగతిని నిర్మాణ నాణ్యత పరిశీలించారు, పనుల వేగం, అవసరమైన మౌలిక వసతుల కల్పనపై వివరాలు తెలుసుకున్నారు. కార్యాలయ నిర్మాణాన్ని నిర్ణీత సమయంలో నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి కాశి నవీన్ కుమార్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల ఇంట పండుగ.. ప్రతి నెలా ఒకటో తేదీనే పెన్షన్

**●పేదలకు పట్టాభిషేకం.. సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట**

**●ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: ఎంపీ కేశినేని శివనాథ్**



విజయవాడ (చైతన్యరథం): నియోజకవర్గం, 11వ డివిజన్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి నెల ఒకటో తేదీ ఉదయం 6 గంటలకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేస్తున్నామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని పాత 11వ డివిజన్ రెల్లి కాలనీలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌తో కలిసి గురువారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ కేశినేని చిన్ని పాల్గొన్నారు. లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందజేసి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ చిన్ని మాట్లాడుతూ... స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, కూటమి నాయకులతో కలిసి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీ రాగానే పెన్షన్ కోసం ఎదురుచూసే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర లబ్ధిదారుల కళ్లల్లో కనిపించే ఆనందం ఎంతో సంతృప్తినిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఆలస్యమైన సందర్భాల్లోనూ పింఛన్ల పంపిణీ మాత్రం ఆలస్యం కాకూడదన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టమైన ఆదేశమని తెలిపారు. ఒకటో తేదీ ఉదయం 6 గంటలకే పెన్షన్ ప్రతి ఇంటికీ చేరేలా ప్రభుత్వం పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు.

**పేద కుటుంబాల కలను సాకారం చేసిన చంద్రబాబు**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో జరిగిన పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం విజయవాడ చరిత్రలోనే ఒక పెద్ద పండుగగా నిలిచిందని ఎంపీ చిన్ని అన్నారు. విజయవాడ నగరంలో ఎన్నో పండుగలు జరుగుతుంటాయని, అయితే పేదలకు సొంత ఇంటి స్థలాలపై హక్కు కల్పిస్తూ జరిగిన ఈ కార్యక్రమం ప్రత్యేకమైనదని చెప్పారు. విజయవాడలోని మూడు నియోజకవర్గాల్లో పేద ప్రజలకు పట్టాభిషేకం జరిగిందని, ఎన్నో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న పేద కుటుంబాల కలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాకారం చేశారని అన్నారు. సొంత స్థలం, సొంత ఇల్లు అనేది ప్రతి పేద కుటుంబం కల అని, ఆ కలను నిజం చేసే దిశగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో ప్రాధాన్యత కలిగినదని తెలిపారు. పేదలకు ఆస్తి, భద్రత, భవిష్యత్తుపై భరోసా కల్పించే విధంగా ఈ కార్యక్రమం జరిగిందని ఎంపీ చిన్ని పేర్కొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కోనసీమ ముద్దుబిడ్డ జీఎంసీ బాలయోగి

కాకినాడ (చైతన్యరథం): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కోనసీమ ముద్దుబిడ్డ జీఎంసీ బాలయోగి గారు అని, భారత పార్లమెంటరీ వ్యవస్థలో చెరగని ముద్ర వేసిన మహనీయుడు, లోక్‌సభ మాజీ స్పీకర్ గంటి మోహనచంద్ర బాలయోగి అని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. బాలయోగి 75వ జయంతి సందర్భంగా జగన్నాధపురం, యానాం రోడ్‌లో గల బాలయోగి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ... ఒక సామాన్య దళిత రైతు కుటుంబంలో జన్మించిన బాలయోగి గారు, తన నిష్పక్షపాత వైఖరి, హుందాతనంతో దేశంలోనే అత్యున్నత రాజ్యాంగ పదవులలో ఒకటైన లోక్‌సభ స్పీకర్ పదవిని అధిరోహించారని, 12, 13వ లోక్‌సభల సభాపతిగా క్లిష్ట పరిస్థితుల్లోనూ సభను సమర్థవంతంగా నడిపి, పార్లమెంటరీ సంప్రదాయాలను బలోపేతం చేశారని, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, వారి విద్యా, సామాజిక వికాసానికి బాలయోగి ఎనలేని కృషి చేశారని, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (కోనసీమ) అభివృద్ధికి, రైల్వే లైన్ల మంజూరుకు, రవాణా సౌకర్యాల మెరుగుదలకు ఆయన చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయిని, అతి పిన్న వయస్సులోనే లోక్‌సభ స్పీకర్ బాధ్యతలు చేపట్టి, జాతీయ రాజకీయాల్లో తెలుగువారి కీర్తిని దశదిశలా చాటిన మహోన్నత వ్యక్తి బాలయోగి అని అన్నారు.

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే 15-20 ఏళ్ళు కూటమి ప్రభుత్వమే ఉండాలి

**●చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు త్వరలోనే ప్రారంభం: ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

ఏలూరు (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాలను కూడా సమానంగా అభివృద్ధి చేస్తూ ముందుకు వెళుతున్నామని, ఈ అభివృద్ధి కొనసాగాలంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలకు ఓటువేసి గెలిపించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. గురువారం ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గంలో పర్యటించిన ఎంపీ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా అయ్యపరాజు గూడెం నుంచి కలరాయణగూడెం వరకు రెండున్నర కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శంకుస్థాపన చేశారు. అనంతరం అయ్యపరాజుగూడెంలో పెన్షన్ల పంపిణీ లో పాల్గొని, "పేదల సేవలో 2.0" పేరుతో నిర్వహించిన గ్రామ సభలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ.. దేశంలో మరే రాష్ట్రంలోనూ లేని విధంగా మన రాష్ట్రంలో వివిధ వర్గాల వారికి నెలకు 4 వేల నుంచి 15 వేల వరకూ పెన్షన్లు ఇస్తూ, ఏటా పెన్షన్ల కోసమే 32 వేల కోట్లు ఖర్చుపెడుతున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే అన్నారు. ఏలూరు పార్లమెంటులో అన్ని గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, స్మశానవాటికల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నామని, పొగాకు, పామాయిల్, కోకో రైతుల సమస్యలను పరిష్కరించామని తెలిపారు. అభివృద్ధికి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇస్తున్న ఇటువంటి ప్రభుత్వానికి ప్రజలంతా మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఒకే ప్రభుత్వం 15-20 సంవత్సరాలు అధికారంలో ఉంటే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందనడానికి గుజరాత్ రాష్ట్రమే ఒక ఉదాహరణ అన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకానికి అడ్డంకులు తొలగిపోయాయని, ప్రాజెక్టు పనులు త్వరలోనే మొదలవుతాయనీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. సగం పైగా పూర్తయ్యి, గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఆగిపోయిన చింతలపూడి ప్రాజెక్టును పూర్తి చేసేందుకు అన్ని అడ్డంకులను తొలగించుకుంటూ ముందుకు వెళుతున్నామని చెప్పారు. చింతలపూడి, నూజివీడు నియోజకవర్గాల్లో భూగర్భజలాలు పెరుగుతాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు.

## సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టులే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత

**●తొలి నెలలోనే పెన్షన్ రూ.వెయ్యి పెంపు.. బకాయిలతో కలిపి రూ.7 వేలు అందించిన ఘనత చంద్రబాబుదే**

**●వచ్చే ఏడాదికి పోలవరం నుంచి గ్రావిటీ ద్వారా నీళ్లు.. చింతలపూడి పనులు కూడా పూర్తి చేసేందుకు కృషి**



గోపాలపురం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టులు, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం చిట్యాలలో నిర్వహించిన "మన సీఎం మనకు అండగా" కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ, జనసేన ఇన్‌చార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజు తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ.. పెన్షన్‌ను రూ.వెయ్యి పెంచడానికి జగన్ ఐదేళ్లు కుప్పిగంతులు వేశారని, కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి నెలలోనే పెన్షన్‌ను రూ.వెయ్యి పెంచడంతో పాటు బకాయిలతో కలిపి రూ.7 వేలు అందించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వచ్చే ఏడాది పోలవరం నుంచి గ్రావిటీ ద్వారా నీళ్లు అందించే దిశగా పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. తాడేపల్లిలో జగన్ రెడ్డి తాగుతున్న నీరు కూడా పట్టిసీమ నీళ్లేనని వ్యాఖ్యానించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చింతలపూడి కి రూ.5 వేల కోట్లు కేటాయించి, రూ.4,200 కోట్ల మేర పనులు పూర్తి చేశామని తెలిపారు. వచ్చే ఏడాదికల్లా చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసి నీటిని అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇప్పటివరకు రూ.1,700 కోట్లను లబ్ధిదారులకు అందించామని తెలిపారు. పెన్షన్లు, ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలతో ప్రజలకు పెద్ద ఎత్తున సంక్షేమాన్ని అందిస్తున్నామన్నారు.

## దశాబ్దాల సమస్యలకు కూటమి ప్రభుత్వంలో పరిష్కారం

**●తాగు నీరు, డ్రైనేజీలు, రోడ్లు, కాలువల అభివృద్ధికి పెద్దపీట**

**●సీతారాంపురంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో మంత్రి కొల్లు**



మచిలీపట్నం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ హయాంలో మచిలీపట్నం నియోజకవర్గం ప్రగతి పథంలో నడుస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం రూరల్ మండలంలోని సీతారాంపురంలో మంత్రి పర్యటించారు. వృద్ధులు, దివ్యాంగులకు పెన్షన్లు పంపిణీ చేశారు. భూమి పట్టాలు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ప్రగతి రథాన్ని పరిశీలించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే అభివృద్ధి కనిపిస్తోంది. త్వరలోనే అన్ని గ్రామాల్లో మురుగునీటి కాలువలు శుభ్రం చేస్తాం. తాగునీటి పైపు లైన్లు పూర్తి చేస్తాం. గతేడాది రూ.54 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేశాం. మరో రూ.80 కోట్లు మంజూరవ్వగా రూ.20 లక్షలు సీతారాంపాలెంకు మంజూరు చేశాం.

మచిలీపట్నం మూడు స్తంభాల సెంటర్ రోడ్డులో జరుగుతున్న వాటర్ పైప్‌లైన్ మరమ్మత్తు పనులతో పాటు రోడ్డు అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. పనుల నాణ్యత, వేగంపై అధికారులతో సమీక్షించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మచిలీపట్నం అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పన ప్రభుత్వ ప్రాధాన్యత. నాణ్యతతో కూడిన పనులు సకాలంలో పూర్తయ్యేలా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.

సీతారాంపురం గ్రామంలో రూ.14.70 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో నాణ్యమైన మౌలిక వసతులు కల్పిస్తూ, ప్రతి ఇంటికి అభివృద్ధి ఫలాలు అందేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నిర్వహించిన గ్రామ సభలో ప్రజలతో కలిసి పాల్గొని గ్రామ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు.

అనంతరం మంత్రి మాట్లాడుతూ... బందరు పోర్టు పూర్తి చేసేందుకు మేము శ్రమిస్తే మాపై విమర్శలు చేశారు. ఒక సంస్థ కోసం ఏడాది కాలంగా కష్టబడి చివరికి ఈ ప్రాంతంలో పెట్టుబడి పెట్టేందుకు ఒప్పించాం. ఈ ప్రాంతానికి ఉన్న విఘ్నాలన్నీ తొలగి అభివృద్ధి జరగాలని వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటే.. మొదటి రోజు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపితే.. చివరి రోజు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆ ప్రాజెక్టు ద్వారా రూ.8000 కోట్లు పెట్టుబడితో పాటు 10 వేల మందికి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. అందుకు అనుబంధంగా మరో 10 వేల కోట్లు పెట్టుబడులు కూడా వచ్చే అవకాశం ఉంది.

# పెదతురుకపాలెంలో ఘనంగా పింఛన్ల పంపిణీ

**●గ్రామ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు హామీ**



నరసరావుపేట (చైతన్యరథం): నరసరావుపేట నియోజకవర్గం పెదతురుకపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం మరియు గ్రామ సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆలోచనలకు అనుగుణంగా ప్రతి నెలా 1వ తేదీనే ఎటువంటి ఇబ్బందులు లేకుండా సచివాలయ సిబ్బంది ద్వారా లబ్ధిదారుల గడప వద్దకే వెళ్లి పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సామాజిక పింఛను మొత్తాన్ని రూ.3,000 నుండి రూ.4,000 లకు, దివ్యాంగుల పింఛను రూ.6,000 లకు, అలాగే తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి రూ.10,000 నుండి రూ.15,000 వరకు పెంచి దేశంలోనే ఆదర్శంగా నిలిచామని గుర్తుచేశారు. పెన్షన్ల పంపిణీలో అంకితభావంతో పనిచేస్తున్న సచివాలయ సిబ్బంది సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## బీసీల రాజకీయ సాధికారత కోసం చంద్రబాబు నాయకత్వంలో పోరాటం కొనసాగుతుంది

**●34 శాతం రిజర్వేషన్లను అడ్డుకోవడం బీసీలకు అన్యాయం చేయడమే : ఏపీ టీఎస్ చైర్మన్ మన్నవ**




గుంటూరు (చైతన్యరథం): బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పమని, బీసీలకు రాజకీయ సాధికారత కల్పించేందుకు ఆయన చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని ఏపీ టీఎస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ అన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే వైసీపీ అడ్డంకులు సృష్టించడం దురదృష్టకరమన్నారు. బీసీల రాజకీయ ప్రాతినిధ్యం పెరగడం వైసీపీకి ఇష్టం లేదా అని ప్రశ్నించారు. బీసీలకు న్యాయం చేయాలన్న ఉద్దేశంతో చంద్రబాబు ముందుకు వెళ్తుంటే, జగన్ మాత్రం బీసీల ప్రయోజనాల విషయంలో రాజకీయాలు చేయడం సరికాదన్నారు. గతంలో బీసీ రిజర్వేషన్ల విషయంలో న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పుడు అప్పటి వైసీపీ ప్రభుత్వం తగిన స్థాయిలో న్యాయపోరాటం చేయలేదని మన్నవ మోహనకృష్ణ విమర్శించారు. ఇప్పుడు చంద్రబాబు బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు నిర్ణయం తీసుకుని, హైకోర్టు తీర్పు నేపథ్యంలో సుప్రీంకోర్టు వరకు వెళ్లేందుకు సిద్ధపడటం ఆయన బీసీల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. జగన్ పాలనలో బీసీల రాజకీయ ప్రాతినిధ్యం తగ్గిపోయే పరిస్థితి ఏర్పడినప్పుడు సుప్రీంకోర్టు వరకు వెళ్లని వైసీపీ.. ఇప్పుడు బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న చంద్రబాబు నిర్ణయాన్ని విమర్శించడం ఏ విధంగా సమర్థనీయం అని మన్నవ మోహనకృష్ణ ప్రశ్నించారు. చంద్రబాబు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా రాజకీయంగా ఎదగాలి, స్థానిక సంస్థల్లో నాయకత్వం వహించాలి, పాలనలో భాగస్వాములు కావాలనే లక్ష్యంతో ముందుకు తీసుకెళ్తున్నారని మన్నవ మోహనకృష్ణ అన్నారు. బీసీలకు రాజకీయ సాధికారత కల్పించడంలో చంద్రబాబు ఆలోచనా విధానం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. వైసీపీ, జగన్ ఎన్ని రాజకీయ విమర్శలు చేసినా బీసీల హక్కుల విషయంలో కూటమి ప్రభుత్వం వెనక్కి తగ్గదని, చంద్రబాబు నాయకత్వంలో అవసరమైన న్యాయపోరాటం చేసి బీసీలకు న్యాయం జరిగేలా చూడాలని మన్నవ మోహనకృష్ణ స్పష్టం చేశారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : గద్దె అనురాధ



విజయవాడ (చైతన్యరథం): పేదల సంక్షేమ ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ పేర్కొన్నారు. గురువారం ఉదయం పేదల సేవలో కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 13వ డివిజన్ జె.డి. నగర్‌లో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు గద్దె అనురాధ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు అండగా నిలుస్తూ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని గద్దె అనురాధ తెలిపారు. పింఛన్ పంపిణీ ద్వారా లబ్ధిదారుల కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గద్దె ప్రసాద్ పాల్గొన్నారు.

## పిల్లలు చదివే పాఠశాలలు దేవాలయాలు.. వాటి నిర్వహణలో నిర్లక్ష్యం సహించం

**●నగరంపాలెంలోని స్టాల్ గర్ల్స్ హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): పిల్లలు చదివే పాఠశాలలు దేవాలయాల వంటివని, పరిశుభ్రమైన వాతావరణంలో చదివించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. గురువారం నగరంపాలెంలోని స్టాల్ గర్ల్స్ హైస్కూల్‌ను ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినుల హాజరు, పాఠశాలలోని మౌలిక వసతులు, తరగతి గదుల పరిస్థితిని పరిశీలించారు. 6వ తరగతి విద్యార్థినులు తరగతి గది లేక బయట కూర్చొని చదువుకోవడం, పాఠశాల ఆవరణ అపరిశుభ్రంగా ఉండడం, కంప్యూటర్ ల్యాబ్ శిథిలావస్థలో ఉండడం గమనించిన ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పర్యటన సమాచారం అందుకుని ఎంఈఓ నాగేంద్రమ్మ పాఠశాలకు చేరుకోగా, పాఠశాల కరస్పాండెంట్, ఎంఈఓ మధ్య సరైన సమన్వయం లేకపోవడాన్ని కూడా ఆమె తప్పుబట్టారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... గతంలోనూ ఈ పాఠశాల, ఎస్సీ హాస్టల్‌లో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి అనేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఒకప్పుడు వేలాది మంది బాలికలు చదువుకున్న స్టాల్ గర్ల్స్ హైస్కూల్ పశ్చిమ నియోజకవర్గంలోనే అత్యంత ప్రతిష్టాత్మక విద్యాసంస్థగా పేరుగాంచిందన్నారు. అయితే కాలక్రమేణా నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం విద్యార్థినుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలకు వెళ్లే రహదారి సరిగా లేకపోవడం, గతంలో సూచించినప్పటికీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడం, బాలికల హాస్టల్ పరిసరాలు అడవిని తలపించేలా ఉండడం ఆందోళన కలిగించే అంశాలని పేర్కొన్నారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు.

## పల్లెల్లో పశుసంపద అభివృద్ధికి మరో అడుగు.. గోకులం షెడ్‌కు శంకుస్థాపన



యర్రగొండపాలెం (చైతన్యరథం): పుల్లలచెరువు మండలం, ఐటీవరం పంచాయతీలో పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా రూ.2 లక్షల నిధులతో నిర్మించనున్న గోకులం షెడ్‌కు యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు శంకుస్థాపన చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పశుపోషణను ప్రోత్సహించడం, రైతులు మరియు పాడి రైతులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం లక్ష్యంగా ఐటీవరం పంచాయతీలో 9 గోకులం షెడ్ల నిర్మాణానికి షెడ్ల విలువ 18 లక్షలను ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎరిక్షన్ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుల్లల చెరువు మండలం టీడీపీ అధ్యక్షులు పొట్ల గోవిందు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కంచికచర్లలో కూటమి జెండా ఎగరాలి

**●కార్యకర్తల ఐక్యతతో స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి**

**●ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



కంచికచర్ల (చైతన్యరథం): కంచికచర్ల మండల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానంలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమష్టిగా పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పిలుపునిచ్చారు. బుధవారం కంచికచర్ల మార్కెట్ యార్డులో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులతో కలిసి ఆమె పాల్గొని ప్రసంగించారు.

**కంచికచర్లకు రాజకీయ ఘన చరిత్ర**

కంచికచర్ల మండలం రాజకీయ చైతన్యానికి మారుపేరని, ఈ ప్రాంతం నుంచి పలువురు నాయకులు ఎమ్మెల్యేలు, మంత్రులుగా పనిచేసి రాష్ట్రానికి విశిష్ట సేవలు అందించారని సౌమ్య గుర్తుచేశారు. నందిగామ రాజకీయ చరిత్రలో తంగిరాల రమణ, తంగిరాల ఉమా, తన తండ్రి తంగిరాల ప్రభాకరరావు సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యకర్త స్థాయి నుంచి ఎమ్మెల్యేగా ఎదిగి బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచిన తన తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ, తనను రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిపించిన కంచికచర్ల ప్రజలు, పార్టీ కార్యకర్తలకు జీవితాంతం రుణపడి ఉంటానని సౌమ్య అన్నారు.

**9,205 ఓట్ల మెజార్టీతో కూటమికి అండగా నిలిచిన కంచికచర్ల**

గత అసెంబ్లీ ఎన్నికల్లో కంచికచర్ల మండలంలోని 56 బూత్‌లలో 9,205 ఓట్ల మెజార్టీ అందించి కూటమి విజయానికి బలమైన పునాది వేసిన మండల పార్టీ నాయకులు, కార్యకర్తలకు సౌమ్య హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కంచికచర్ల ఇచ్చిన ఈ తీర్పు పార్టీపై ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు.

**అమరావతికి ముఖద్వారంగా కంచికచర్ల**

అమరావతి అభివృద్ధితో కంచికచర్ల ప్రాంతానికి అపారమైన అవకాశాలు రానున్నాయని సౌమ్య తెలిపారు. అమరావతి–హైదరాబాద్, చెన్నై, కోల్‌కతా ప్రాంతాలను అనుసంధానించే రైల్వే మార్గం, పరిటాల వద్ద రైల్వే స్టేషన్, సరుకు రవాణా కేంద్రం, గొట్టుముక్కల వద్ద రైల్వే స్టేషన్ వంటి ప్రతిపాదనలు ప్రాంత భవిష్యత్తును మార్చనున్నాయని పేర్కొన్నారు.

**కోట్ల రూపాయల నిధులతో కంచికచర్ల అభివృద్ధి**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కంచికచర్ల మండలంలో భారీగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు సౌమ్య వివరించారు. పల్లె పండుగ కార్యక్రమాల ద్వారా మండలంలోని గ్రామాల్లో దాదాపు రూ.11 కోట్లతో సిమెంట్ రోడ్లు నిర్మిస్తున్నామని, ఆర్అండ్‌బీ పరిధిలో సుమారు రూ.8 కోట్లతో రోడ్డు పనులు, పంచాయతీరాజ్ నిధులతో రోడ్ల మరమ్మతులు చేపట్టామని తెలిపారు.

**సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత**

అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి పథకాల ద్వారా ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

**పేదలకు పట్టాభిషేకంతో కొత్త భరోసా**

పేదలకు పట్టాభిషేకం కార్యక్రమం ద్వారా అర్హులైన పేదలకు ఇంటి స్థలాల పట్టాలు అందిస్తున్నామని సౌమ్య తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలో వేలాది మంది లబ్ధిదారులకు పట్టాలు అందించే కార్యక్రమం ప్రారంభమైందని, కంచికచర్ల మండలంలో ఇళ్ల స్థలాల కోసం అర్హత కలిగిన వారు నిర్లక్ష్యం చేయకుండా రెవెన్యూ అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# బీసీ రిజర్వేషన్లపై వైసీపీ గొడ్డలి పోటు

**●రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యం.ఉమేష్ రావు**



తిరుపతి (చైతన్యరథం): అణగారిన వర్గాలకు వ్యతిరేకంగా పనిచేయడమే ఏకైక లక్ష్యంగా చేసుకొని రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి, వెనుకబడిన తరగతుల వారికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం కల్పించిన బీసీ రిజర్వేషన్ లపై తన వైసిపి చేత గొడ్డలి పోటు వేయించారని తెలుగుదేశంపార్టీ, బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యం.ఉమేష్‌రావు ఆరోపించారు. అటు రాజకీయంగా, ఇటు సామాజికంగా వెనుకబాటుకు గురైన వర్గాల సర్వతోముఖ అభివృద్ధికి పాటుపడాలన్న ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్న తెలుగుదేశం పార్టీ, రాష్ట్రంలోని స్థానిక సంస్థలలో బీసీ వర్గాలకు 34% రిజర్వేషన్ కల్పిస్తూ జీవో నెం.105 మరియు 1065లను జారీ చేయడం చారిత్రాత్మకమైన నిర్ణయం అని కొనియాడారు. దీని వలన బీసీ వర్గాలకు రాజకీయ సాధికారత దక్కుతుందని, తద్వారా బీసీలు మోసే స్థాయి నుండి కూర్చునే స్థాయికి ఎదిగే అవకాశాలు ఉంటాయని కొనియాడారు.

**బీసీల పక్షాన న్యాయ పోరాటం**

బీసీ నాయకత్వాల ఎదుగుదలను అస్సలు సమర్థించని జగన్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం బీసీలకు కల్పించిన 34% రిజర్వేషన్లను చూసి ఓర్చుకోలేక రిజర్వేషన్లకు వ్యతిరేకంగా తన మనుషుల చేత కోర్టులో కేసు వేయించి, వాటిని రద్దు చేయించడం దుర్మార్గమైన చర్యగా ఆరోపించారు. బీసీల పక్షపాతిగా కీర్తిని గడించిన సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో బీసీల న్యాయపరమైన రిజర్వేషన్లను కాపాడటానికి హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టును ఆశ్రయించి 34% రిజర్వేషన్లు అమలు చేయడానికి కృషి చేస్తారని తెలిపారు.

**బీసీ నాయకత్వాలను అణచివేసిన వైసీపీ**

అయిదు సంవత్సరాల వైసీపీ అరాచక పాలనలో వెనుకబడిన వర్గాల పైన ఎన్ని దాడులు జరిగినా కనీసం స్పందన చూపని జగన్ రెడ్డి, తన నైజానికి తగ్గట్టుగా ఎంతోమంది బీసీ నాయకులను అతి కిరాతకంగా అంతమొందించి, బీసీ నాయకత్వాలను అణచివేశాడని ఆరోపించారు. ఇదే క్రమంలో ఇప్పుడు చంద్రబాబునాయుడు సర్కార్ బీసీలకు కల్పించిన 34% రిజర్వేషన్లను అడ్డుకోవడానికి అతి భారీ కుట్ర చేశాడని ఆరోపించారు. తన పాలనాకాలంలో సరైన చట్టపరమైన రక్షణ చర్యలు తీసుకోకపోవడం వల్లనే నాడు బీసీ రిజర్వేషన్లు 24% శాతానికి కుదించబడి, రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 16,000 వేల మంది బీసీ లు సర్పంచ్, ఎంపిటీసి, జెడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్, ఛైర్మన్ మరియు మేయర్ వంటి పదవులకు ప్రతినిధులు కాలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఐదు పాఠశాలల్లో టీడీపీ అభ్యర్థుల ఏకగ్రీవ విజయం



ఉదయగిరి (చైతన్యరథం): ఉదయగిరి నియోజకవర్గం, కలిగిరి మండలం, క్రాకుటూరు గ్రామ పంచాయతీ పరిధిలోని ఐదు పాఠశాలల్లో (ఒక హైస్కూల్, నాలుగు ప్రైమరీ స్కూళ్లు) జరిగిన ఎస్ఎంసీ ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన అభ్యర్థులు స్కూల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ మరియు మెంబర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గంజాం రాఘవేంద్ర స్కూల్ ఛైర్మన్లుగా ఎన్నికైన వారందరినీ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గోగుల బాబురావు, గ్రామ సర్పంచ్ గోగుల హరిబాబు, మొక్క లక్ష్మీ నారాయణ, బొమ్మసాని మల్లికార్జున, బొట్ట మురళి, గొర్ల దర్గాబాబు, పెనుమల్లి దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల్లో సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేసిన రాఘవేంద్ర, పాఠశాలల అభివృద్ధికి అందరూ కట్టుబడి పనిచేయాలని కోరారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు (చైతన్యరథం): రాచర్ల మండలంలోని రంగారెడ్డి పల్లె గ్రామంలో VB-G RAM-G (వికసిత్ భారత్-గ్రామీణ్) పల్లె పండుగ 3.0 నిధులతో చేపట్టిన గోకులం షెడ్ నిర్మాణ పనులకు తురక సుబ్బయ్య గోకులం షెడ్ వద్ద శంకుస్థాపన చేసి, స్వయంగా పార పట్టి నిర్మాణ పనులను నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో పశుపోషక రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పనులను చేపడుతోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పల్లె పండుగ 3.0 ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తోందని పేర్కొన్నారు. రైతులకు, పశుపోషకులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటూ, గ్రామాల సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ క్రార్యక్రమంలో రాచర్ల మండల ప్రముఖులు, కూటమి నాయకులు, రైతులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ ప్రభుత్వంతో ప్రతి పల్లెలో పండగ వచ్చింది : ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

మార్కాపురం (చైతన్యరథం): మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ ఎమ్. విజయ సునీత మార్కాపురం మండలంలోని బోడిచర్ల గ్రామంలో "పల్లె పండుగ" మరియు" ప్రజల సేవలో 2.0 – గ్రామసభ" కార్యక్రమం కనులవిందుగా జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి బోడిచర్ల గ్రామంలోని ప్రఖ్యాత ఆంజనేయస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీతతో కలిసి "పల్లె పండుగ" కార్యక్రమంలో భాగంగా మొదటిగా గ్రామంలోని 40 లక్షల రూపాయలతో సిసి రోడ్లకు మరియు నూతనంగా మంజూరైన గోకులం షెడ్లకు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో మాట్లాడుతూ... సంక్షేమ పథకాలు అమలు చేశామని వైసీపీ నాయకులు చెబుతున్నారని కానీ తమ ప్రభుత్వం వారి మీద సంక్షేమాలు మిన్నగా అమలు చేస్తున్నామని మూడు వేల రూపాయల పెన్షన్ ఇస్తామని చెప్పి 4 సంవత్సరాలు కాలం వెళ్లబుచ్చి పెన్షన్ దారులను మోసం చేశారని కానీ తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే 4వేల రూపాయలు పెన్షన్ దారులకు ఇచ్చామని, అమ్మ ఒడి అంటూ ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అందరికీ ఇస్తామని చివరికి చేతులెత్తి ఇంట్లో ఒకరికి అమ్మ ఒడి పథకాన్ని అమలు చేశారని కానీ ఇచ్చిన మాట కట్టుబడి తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉంటే వారందరికీ తల్లికి వందనం పథకం కింద 13000 రూపాయలు ఇచ్చామని, రైతు భరోసా పేరుతో వైసీపీ ప్రభుత్వం సంవత్సరానికి 13 వేల రూపాయలు ఇస్తే తాము అన్నదాత సుఖీభవ పేరుతో సంవత్సరానికి 20వేలు ఇస్తున్నామని అన్నారు.

# ఇంటింటికి పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య



చీరాల (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆదేశాలతో ఇంటింటికి ఎన్టీఆర్ భరోసా పంపిణీ కార్యక్రమం తెల్లవారుజామునే చీరాల నియోజకవర్గంలో ప్రారంభమైంది. చీరాల మండలం తోటవారిపాలెం గ్రామంలోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... చంద్రన్న మీ ఇంటికి నన్ను పంపారు ప్రతి ఇంట్లో చిరునవ్వును చూడడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని లబ్ధిదారులతో అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం క్రమం తప్పకుండా ఒకటవ తేదీ పెన్షన్లను ఇస్తున్న ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వం అని అవ్వ, తాత చిరునవ్వుతో కూటమి పాలనలో ఒకటవ తారీకు పింఛన్లు పంపిణీ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం సంపూర్ణ సహకారంతో చీరాల నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా మన నియోజకవర్గంలో ఉన్న అన్ని ప్రాంతాలను అభివృద్ధి ప్రాంతాలుగా మార్చుకునేందుకు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఇస్తుందని. నియోజకవర్గాన్ని సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంగా ముందుకు తీసుకు వెళ్తున్నామని. మౌలిక సదుపాయాల కల్పన, ఇంటింటికి కులాయి ఏర్పాటు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కృషి జరుగుతుందన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో కూడా గ్రామ గ్రామాన అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో AMC ఛైర్మన్ కొతరపు జనార్ధన్, సజ్జ హేమలత, చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, గ్రామ అధ్యక్షులు నాగరాజు, వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని నంబర్-1 స్థానంలో నిలపాలన్న లక్ష్యసాధన దిశగా శ్రమిస్తున్న సీఎం చంద్రబాబు

**●జగన్.. వైసీపీనేతల విషప్రచారం నమ్మితే .. కోరి కష్టాలు కొని తెచ్చుకున్నట్టే**

**●సుస్థిర ప్రభుత్వం అధికారంలో ఉంటేనే ప్రజలు, రాష్ట్రం సురక్షితం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను ముందస్తు స్థాయిలో నిలబెట్టడానికి శక్తి వంచన లేకుండా శ్రమిస్తున్నారని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. గురువారం ఆయన నియోజకవర్గంలో పల్లెపండుగ 3.0 కార్యక్రమంలో పాల్గొని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తొలుత చిలకలూరిపేట మండలం కోమటినేని వారి పాలెం, పల్లెపండుగ 3.0లో భాగంగా కోమటినేని వారిపాలెంలో రూ.2.05 కోట్లతో నిర్మించే సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తదనంతరం కోమటినేనివారి పాలెం, గంగన్నపాలెం, నాదెండ్ల మండల కేంద్రాల్లోరూ.75 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్లు, సామాజిక భవనానికి భూమిపూజ చేశారు.

**ప్రజలు మంచిని గుర్తించి.. విషప్రచారానికి దూరంగా ఉండాలి..**

కూటమిప్రభుత్వం తమకు చేస్తున్న మంచిని, రాష్ట్రానికి చేస్తున్న అభివృద్ధిని ప్రజలు గుర్తించాలని, జగన్..వైసీపీ నేతల విషప్రచారానికి దూరంగా ఉండాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. చంద్రబాబు వయసును, ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా పడుతున్న కష్టం తమకోసమేననే సత్యాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ ల సుపరిపాలనకు ప్రధాని మోదీ తగిన సహాయ సహకారాలు అందిస్తున్నారని, ఈ కలయిక ఇలానే కొనసాగాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు. సుస్థిర, సమర్థ ప్రభుత్వం సుదీర్ఘ కాలం అధికారంలో ఉంటేనే ప్రజలు, రాష్ట్రం సురక్షితంగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# తెల్లవారుజామునే సంక్షేమం...ఉదయం 6.30 గంటలకే పెన్షన్లు పంపిణీ



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు నగరంలోని 47వ డివిజన్‌లో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ గురువారం ఉదయం ప్రారంభమైంది. ఉదయం 6.30 గంటలకే తొలి పెన్షన్‌ను 47వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జ్ గణేష్ కుమార్ లబ్ధిదారుడికి అందజేశారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు, ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో డాక్టర్ గణేష్ కుమార్, సచివాలయ కార్యదర్శి తాళ్లూరి హనీతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గణేష్ కుమార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడంతో పాటు, 47వ డివిజన్‌లో అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం ధర్మవరం సుబ్బారావు మాట్లాడుతూ... నెల్లూరులో సంక్షేమంతో పాటు అభివృద్ధి వేగవంతంగా చేపడుతున్నామని, నగరంలో రహదారులు, సెంట్రల్ లైటింగ్, డివైడర్లు, పార్కులు, పచ్చదనం, ఫౌంటైన్లు, తాగునీటి మౌలిక వసతులకు సంబంధించిన పలు అభివృద్ధి పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. మంత్రి పొంగూరు నారాయణ సహకారంతో నగరంలో రూ.7.59 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు ఇటీవల శంకుస్థాపనలు చేసినట్లు పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ ఉపాధ్యక్షుడు మునిశేఖర్, ప్రధాన కార్యదర్శి కలవకుంట భాస్కర్, గౌరవ అధ్యక్షుడు సిద్దకళాచారి, నెల్లూరు సిటీ మైనారిటీ నాయకుడు మహబాష, శ్రీమంతుల నాగార్జున, కంచి రాధక్రిష్ణ సచివాలయ సిబ్బంది హాజరతమ్మ, ప్రసాద్, శేషమ్మ, చెంగయ్య, షేక్ ఫిరోజ్, అలేఖ్య, నాగలక్ష్మి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోదీ 25 ఏళ్ల ప్రజా సేవ దేశానికి స్ఫూర్తిదాయకం

**●యువ బైకర్లకు ఎమ్మెల్యే ఏలూరి అభినందనలు.. శుభాకాంక్షలు**

**●హాజరైన శాప్ చైర్మన్ రవి నాయుడు**



పర్చూరు (చైతన్యరథం): ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా సేవలో 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ నేతలు చేపట్టిన 'సేవా సంకల్ప్' బైక్ యాత్రకు పర్చూరులో ఘన స్వాగతం లభించింది. సెప్టెంబరు 30న తిరుపతి అలిపిరి నుంచి ప్రారంభమైన యాత్ర గురువారం పర్చూరు చేరుకుంది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంపు కార్యాలయం వద్ద కార్పొరేషన్ డైరెక్టర్లు, తెదేపా నాయకులు, కార్యకర్తలు యువ బైకర్లకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు యాత్రలో పాల్గొంటున్న యువ బైకర్లను అభినందించి, యాత్ర విజయవంతంగా సాగాలని శుభాకాంక్షలు తెలిపారు. దేశ సేవలో ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రస్థానాన్ని ప్రజలకు తెలియజేసే లక్ష్యంతో యువత చేపట్టిన ఈ యాత్ర అభినందనీయమన్నారు.

**ప్రజా సేవకు మోదీ జీవితం అంకితం: ఏలూరి**

ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్లుగా దేశ సేవకు అంకితభావంతో పనిచేస్తున్నారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకుని మోదీ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి, దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.

**సుపరిపాలనతో అభివృద్ధికి బాటలు**

దేశంలో ప్రధాని మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిబద్ధతతో సుపరిపాలన అందిస్తున్నారని ఏలూరి పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువవుతున్నాయని అన్నారు. దేశ సేవ పట్ల యువతలో స్ఫూర్తి నింపేలా 'సేవా సంకల్ప్' యాత్ర సాగడం అభినందనీయమన్నారు.

**తిరుపతి నుంచి కాశీకి..**

ఎనిమిది రోజులపాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల మీదుగా సుమారు 1,930 కిలోమీటర్లు సాగనున్న యాత్ర అక్టోబరు 7న వారణాసికి చేరుకోనుంది. కృష్ణా, గోదావరి నదుల నుంచి సేకరించిన జలాలను కలశాల్లో తీసుకెళ్లి కాశీ విశ్వనాథునికి సమర్పించనున్నారు. యువత చేపట్టిన ఈ సేవా సంకల్ప యాత్ర విజయవంతంగా పూర్తి కావాలని ఎమ్మెల్యే ఏలూరి ఆకాంక్షించారు. ఈ బైక్ యాత్రలో శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, విఎం ఆర్డీఏ. చైర్మన్ ప్రణవ్ గోపాల్‌తో పాటు 24 మంది బైక్ రైడర్స్ , తెలుగుదేశం పార్టీ నేతలు, తెలుగు యువత టిఎన్ఎస్ఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధికి ప్రత్యేక చొరవ : మంత్రి పయ్యావుల



ఉరవకొండ (చైతన్యరథం): గ్రామీణాభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. గత 30 ఏళ్లుగా ప్రజలు ఎన్నికల్లో తనను ఆదరిస్తూ, ప్రభుత్వం ఉన్నా లేకున్నా శాసనసభ్యుడిగా ఎన్నుకోవడాన్ని తాను ఎప్పటికీ మర్చిపోనని ఆయన పేర్కొన్నారు. కూడేరు మండలం ఎంఎం హళ్లి వద్ద రూ.6.60 కోట్లతో వంతెన, రూ.4.50 కోట్లతో రహదారి నిర్మాణ పనులకు మంత్రి పయ్యావుల కేశవ్ గురువారం భూమి పూజ చేసి ప్రారంభించారు. ఆరు నెలల్లో ఆ పనులను పూర్తి చేసి రహదారులకు కొత్త రూపు తెస్తామని చెప్పారు. రహదారుల అభివృద్ధిని చూసి తమ గ్రామాలను వెతుక్కుంటూ వస్తారని ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రహదారులను ఆధునీకరించే ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని మంత్రి తెలిపారు.

## అకాల వర్షాలు, గాలులకు దెబ్బతిన్న అరటి పంటను పరిశీలించిన ఎమ్మెల్యే బండారు



శింగనమల (చైతన్యరథం): నార్పల మండలం గడ్డం నాగేపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలు, బలమైన గాలుల కారణంగా దెబ్బతిన్న అరటి పంటను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరిశీలించారు. ఈ సందర్భంగా పంట నష్టపోయిన రైతులతో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రాథమికంగా హార్టికల్చర్ అధికారుల పరిశీలనలో సుమారు 7 మంది రైతులకు చెందిన 30 ఎకరాల అరటి పంట సాగులో దాదాపు 20 ఎకరాల మేర పంట నష్టం జరిగినట్లు, సుమారు రూ.30 లక్షల మేర నష్టం జరిగినట్లు గుర్తించారు. అదేవిధంగా, సుమారు 35 వేల అరటి మొక్కలకు గాను 25 వేల మొక్కలు అకాల వర్షాలు, బలమైన గాలుల కారణంగా దెబ్బతిన్నట్లు ప్రాథమిక సమాచారం ఉందని అధికారులు తెలిపారు. పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలు, బలమైన గాలుల కారణంగా అరటి పంట దెబ్బతినడం చాలా విచారకరమని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అన్నారు. రైతులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం నుంచి అర్హత మేరకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతులకు జరిగిన పంట నష్టాన్ని జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.

# పేదల సేవలో 2.0"... సంక్షేమ పథకాల పంపిణీ వివరాలు

**●పీ4 కార్యక్రమంపై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు**



ఒంగోలు (చైతన్యరథం): పేద కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాలన్నింటినీ సమన్వయం చేసి వారికి గరిష్ట ప్రయోజనం కల్పించడంతో పాటు, పేదరికం మరియు ఆర్థిక అసమానతలను తగ్గించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "పేదల సేవలో 2.0" కార్యక్రమంలో భాగంగా ఒంగోలు నగరంలోని 30వ డివిజన్ హిల్ టవర్స్ ప్రాంతం నందు పర్యటించి ముందుగా లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేపట్టారు. అనంతరం డివిజన్ లో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో స్త్రీశక్తి, తల్లికి వందనం, దీపం వంటి పథకాల ద్వారా పేద కుటుంబాలకు అందుతున్న తీరు, పీ4 కార్యక్రమం ద్వారా డివిజన్లలో పేద కుటుంబాలకు మార్గదర్శకులను అనుసంధానం చేసి, వారి అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత నగరంలో ప్రధాన రోడ్ల విస్తరణ చేపట్టడం, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక వసతుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు జనార్దన్ తెలిపారు. అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. నగర అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, గత నెలలో 70 కోట్ల రూపాయలు చంద్రబాబు నాయుడు గారు కేటాయించడం జరిగినది అన్ని గుర్తుచేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని జనార్దన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## శాసనకోట జడ్పీ హైస్కూల్‌ను పరిశీలించిన మంత్రి సవిత



పరిగి (చైతన్యరథం): మండలం శాసనకోట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా సౌకర్యాలు, మౌలిక వసతులు, తరగతి గదులు, తాగునీరు, పారిశుద్ధ వివరాలు తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, పదో తరగతి ఫలితాలపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులతో మంత్రి సవిత నేరుగా మాట్లాడి వారి చదువు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, పదో తరగతి ఫలితాలపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించడం, విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం, విద్యా ప్రమాణాలను పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థుల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



కదిరి (చైతన్యరథం): పేద కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాలన్నింటినీ సమన్వయం చేసి, వారికి గరిష్ట ప్రయోజనం కల్పించడంతో పాటు పేదరికం, ఆర్థిక అసమానతలను తగ్గించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "పేదల సేవలో 2.0" కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. కదిరి రూరల్ మండలం కుమ్మరవాండ్లపల్లి గ్రామ సచివాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం సచివాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో స్త్రీశక్తి, తల్లికి వందనం, దీపం తదితర సంక్షేమ పథకాల అమలు తీరును అధికారులతో సమీక్షించారు. అలాగే పీ4 కార్యక్రమం ద్వారా పేద కుటుంబాలకు మార్గదర్శకులను అనుసంధానం చేసి, వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రధాన రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక వసతుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావాలంటే అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. పేద కుటుంబాలకు కేవలం సంక్షేమ సహాయం అందించడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచి ఆర్థికంగా స్వావలంబన సాధించేలా పీ4 కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అవుల కళావతి, ఎమ్మార్వో రెడ్డి శేఖర్, గ్రామ సచివాలయ అధికారులు, వివిధ శాఖల అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : బొండా ఉమా



విజయవాడ సెంట్రల్ (చైతన్యరథం): నియోజకవర్గంలో 63వ డివిజన్ రాజీవ్ నగర్ సెంటర్, 62వ డివిజన్ రాడీమా నగర్ వికలాంగుల హాస్టల్‌లో "పేదల సేవలో" కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగులు, ఇతర సామాజిక భద్రతా పింఛన్ లబ్దిదారులకు పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ:- పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో పేదలు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గతంలో రూ.2,000గా ఉన్న పింఛన్‌ను రూ.3,000కు పెంచారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు రూ.3,000 పింఛన్‌ను రూ.4,000కు పెంచి వృద్ధులకు అండగా నిలిచిందన్నారు. అదేవిధంగా వికలాంగుల పింఛన్‌ను రూ.3,000 నుంచి రూ.6,000కు పెంచామని తెలిపారు. మంచానికే పరిమితమైన వారికి రూ.10,000, తలసేమియా బాధితులకు రూ.16,000 పింఛన్ అందిస్తున్నామని చెప్పారు.

# భారత గ'ఘన' కీర్తి

'ఫ్లై దుబాయ్' ఘటనలో పైలట్ అసాధారణ ధైర్యసాహసాలు... కెప్టెన్ స్మిత్ మచ్చార్‌కు ప్రపంచ నేతల సెల్యూట్



**టెల్ అవీవ్:** ఫ్లై దుబాయ్ విమాన ఘటనలో కో-పైలట్ విచక్షణారహిత దాడిలో తీవ్రంగా గాయపడిన భారత సంతతి కెప్టెన్ స్మిత్ మచ్చార్ అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించిన సంగతి తెలిసిందే. కత్తిపోట్లతో శరీరం నుంచి రక్తం ఓడుతున్నప్పటికీ కాక్‌పిట్ తలుపులు తెరిచి పెను ప్రమాదాన్ని నివారించి 174 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడి సూపర్ హీరోగా మారారు. కో-పైలట్ దాడి చేయడంతో విమానం వేగంగా కిందికి దూసుకెళ్లడం ప్రారంభించింది. చావుబతుకుల మధ్య పోరాడుతూనే కెప్టెన్ స్మిత్ కాక్‌పిట్ తలుపును తెరిచారు. అదే సమయంలో 18వ వరుసలో కూర్చున్న ఓ ఇజ్రాయెల్ ప్రయాణికుడు (వృత్తి రీత్యా ప్లంబర్) లోపలికి వెళ్లి, విమానాన్ని కూల్చేందుకు ప్రయత్నిస్తున్న కో-పైలట్‌ను వెనుక నుంచి పట్టుకుని పక్కకు లాగాడు. అనంతరం కంట్రోల్ స్టిక్‌ను వెనక్కి లాగి విమానాన్ని పైకి లేపాడు. అక్కడే ఉన్న మరి కొందరు ప్రయాణికులు, విమాన సిబ్బంది, రిజర్వ్ ఫ్లైట్ సిబ్బంది అతనికి సహకరించి కో-పైలట్‌ను అదుపులోకి తీసుకున్నారు. విమానం రడ్డర్, తోక భాగం దెబ్బతిన్నప్పటికీ సౌదీ అరేబియాలోని తబుక్ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ చేశారు.

కెప్టెన్ స్మిత్ మచ్చార్ ధైర్యసాహసాలపై అంతర్జాతీయంగా ప్రశంసలు కురుస్తున్నాయి. "స్మిత్ తీవ్రంగా గాయపడినా సమయస్ఫూర్తితో వ్యవహరించి రియల్ హీరోగా నిలిచారు" అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసించారు. "గాయపడినా వెనకడుగు వేయకుండా ప్రయాణికులను కాపాడిన కెప్టెన్ స్మిత్ అసాధారణ ధైర్యానికి నా సెల్యూట్" అని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

గుజరాత్‌కు చెందిన స్మిత్ మచ్చార్‌కి విమానయాన రంగంలో పదేళ్లకు పైగా అనుభవం ఉంది. 2011 నుంచి 2022 వరకు స్పైస్‌జెట్‌లో పనిచేసిన ఆయన జూన్ 2022లో డైరెక్ట్ ఎంట్రీ కెప్టెన్‌గా ఫ్లైదుబాయ్‌లో చేరారు. ప్రస్తుతం సౌదీలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న స్మిత్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భారత రాయబార కార్యాలయం ప్రకటించింది.

## పైలట్ కావడం అనుకోకుండా జరిగింది

### వైరల్ అవుతున్న కెప్టెన్ స్మిత్ 'బోనాఫైడ్ బాంటర్' పాడ్‌కాస్ట్ విశేషాలు

**న్యూఢిల్లీ:** విమానంలో కో-పైలట్ జరిపిన కత్తిపోట్ల దాడిలో తీవ్రంగా గాయపడినప్పటికీ 174 మంది ప్రాణాలను కాపాడి వార్తల్లో నిలిచిన ఫ్లైదుబాయ్ పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్ పేరు ఇప్పుడు అంతర్జాతీయంగా మార్మోగుతోంది. ఈ నేపథ్యంలో కొన్ని నెలల క్రితం ఆయన 'బోనాఫైడ్ బాంటర్' పాడ్‌కాస్ట్‌లో పంచుకున్న ఆసక్తికర విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అసలు తాను పైలట్ కావాలని అనుకోలేదని, తమ కుటుంబ వస్త్ర వ్యాపారాన్ని చూసుకోవాలని భావించానని ఆ ఇంటర్వ్యూలో స్మిత్ వెల్లడించారు.



'పైలట్ కావాలని చిన్నప్పటి నుంచి నాకు ఎలాంటి కలలు లేవు. కుటుంబ వస్త్ర పరిశ్రమలోకి వెళ్లాలనే ఆలోచనతో టెక్స్‌టైల్ ఇంజినీరింగ్ చదివి, ఆ తర్వాత మేనేజ్‌మెంట్ కోర్సు చేశాను. అయితే 19 ఏళ్ల వయసులో నేను హాజరైన ఒక ఏవియేషన్ సెమినార్ నా ప్రయాణాన్నే మార్చేసింది. పైలట్ అవుతానంటే అమ్మ కంగారుపడ్డా, నాన్న మాత్రం మౌనంగా అంగీకారం తెలిపారు' అని మచ్చర్ చెప్పారు. న్యూజిలాండ్‌లో కమర్షియల్ పైలట్‌గా శిక్షణ పొందిన ఆయనకు 9,750 గంటల పాటు విమానాలు నడిపిన అనుభవం ఉంది. 2011లో స్పైస్‌జెట్‌లో చేరిన స్మిత్ 2022లో ఫ్లైదుబాయ్‌కి మారారు. కాక్‌పిట్‌లో క్రమశిక్షణ ఎంత అవసరమో వివరిస్తూ.. "పైలట్ ప్రధాన బాధ్యత ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించడమే. కాక్‌పిట్‌లో అనవసర చర్చలను నేను ఇష్టపడను. మాట్లాడటం వల్ల దృష్టి మరలే అవకాశం ఉంటుంది. క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొనేలా మేము నిరంతరం అప్రమత్తంగా (స్విచ్డ్ ఆన్ మోడ్‌లో) ఉంటాము. మేము ఎక్కువగా మాట్లాడటం లేదంటే భయపడుతున్నట్లు కాదు" అని స్పష్టం చేశారు.

గతంలో జరిగిన ఒక అత్యవసర పరిస్థితిని గుర్తు చేసుకుంటూ.. "నా కెరీర్‌లో సాంకేతిక లోపం వల్ల ఎప్పుడూ అత్యవసర ల్యాండింగ్ చేయలేదు. కానీ ఓసారి గర్భిణికి నెలలు నిండకుండానే నొప్పులు రావడంతో వైద్య అత్యవసర పరిస్థితి ఏర్పడింది. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయాల కోసం చూస్తుండగానే ఆమెకు ప్రసవమైంది. ఏకాగ్రతతో వ్యవహరించి తల్లి, బిడ్డ ఇద్దరి ప్రాణాలూ సురక్షితంగా అందేలా చూశాం. అది నాకు ఎంతో ఊరటనిచ్చింది" అని చెప్పారు.



## 'తానా పాఠశాల' వార్షిక పరీక్షలు విజయవంతం

**అట్లాంటా:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), తిరుపతికి చెందిన శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం భాగస్వామ్యంతో నిర్వహించిన 'తానా పాఠశాల' వార్షిక థియరీ, ప్రాక్టికల్ పరీక్షలు అట్లాంటా కేంద్రంలో వైభవంగా, విజయవంతంగా పూర్తయ్యాయి. కూచిపూడి, భరతనాట్యం, కర్ణాటక సంగీతం, వీణ వంటి లలిత కళల్లో వివిధ స్థాయిల డిప్లొమా కోర్సులు అభ్యసిస్తున్న అట్లాంటా ప్రాంతానికి చెందిన 24 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు నేరుగా హాజరయ్యారు. హాల్ టిక్కెట్ల జారీ నుంచి పరీక్షల నిర్వహణ వరకు ప్రక్రియ అంతా క్రమబద్ధంగా జరగడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 'తానా కళాశాల' కింద 40 మందికి పైగా విద్యార్థులకు సంగీతం నేర్పిస్తున్న ప్రముఖ కర్ణాటక సంగీత ఉపాధ్యాయురాలు శ్రీవల్లి శ్రీధర్‌ను అట్లాంటా తానా బృందం ఘనంగా సత్కరించింది. చిన్న వయసులోనే పిల్లల్లోని ప్రతిభను వెలికితీస్తూ శాస్త్రీయ కళలను ప్రోత్సహిస్తున్న ఆమె సేవలను కొనియాడారు. విద్యార్థులను క్రియాశీలకంగా భాగస్వాములు చేస్తున్న నీలిమ గద్దమనుగు, పుష్పమి గొట్టిపాటి సేవలను కూడా బృందం గుర్తించి అభినందించింది. పరీక్షల నిర్వహణకు సహకరించిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు, తానా నిర్వహణ కమిటీకి అట్లాంటా బృందం కృతజ్ఞతలు తెలిపింది. గత కొన్నేళ్లుగా ఉచితంగా పరీక్షా కేంద్రాన్ని, అవసరమైన సౌకర్యాలను అందిస్తున్న 'మేధా ఎడ్యు' సంస్థ ప్రతినిధి మోహిని ముత్యాల భాగస్వామ్యాన్ని తానా నాయకత్వం ప్రత్యేకంగా ప్రశంసించింది.

కార్యక్రమంలో తానా కళాశాల చైర్ మాలతి నాగభైరవ, బృంద సభ్యులు స్వరూప్ మాచకంటి, గౌరి కరుమంచి, ఈవీపీ శ్రీనివాస్ లావు, మాజీ ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి లావు, ఆర్‌వీపీ శేఖర్ కొల్లు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ భరత్ మద్దినేని, ఫౌండేషన్ ట్రస్టీ మధుకర్ యార్లగడ్డ, ఉమెన్స్ సర్వీసెస్ కో-ఆర్డినేటర్ రోహిణి అరుంధతి, సోషల్ వెల్ఫేర్ కో-ఆర్డినేటర్ సునీల్ దేవరపల్లి, చైతన్య కొర్రపాటి, శ్రీనివాస్ ఉప్పు, మురళి బొడ్డు తదితరులు పాల్గొన్నారు.





## హిందూ సంప్రదాయాలపై పిల్లలకు అవగాహన

### ఛార్లెట్‌లో సదస్సులు విజయవంతం

**ఛార్లెట్:** హిందూ సంప్రదాయాలు, ఆచారాల వెనుక ఉన్న శాస్త్రీయతను, తాత్వికతను పిల్లలకు పరిచయం చేసే లక్ష్యంతో నార్త్ కరోలినాలోని ఛార్లెట్‌లో ఇటీవల నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సులు విజయవంతమయ్యాయి. NCSSM (నార్త్ కరోలినా స్కూల్ ఆఫ్ సైన్స్ అండ్ మ్యాథమెటిక్స్) డర్హమ్‌లో సీనియర్‌గా చదువుతున్న రిషి జాస్తి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. "రిచువల్స్ అండ్ రీజన్" (ఆచారం వెనుక ఉన్న కారణాలు) పేరుతో నిర్వహించిన ఈ ప్రత్యేక సదస్సుకు ఉత్తర అమెరికా తెలుగు సంఘం (TANA), శ్రీ సాయి గురుదేవ దత్త మందిర్ (హంటర్స్‌విల్లే, NC), గ్రేటర్ ఛార్లెట్ ప్రాంత తెలుగు సంఘం (TAGCA) సహకారం అందించాయి. ఛార్లెట్‌కు చెందిన పలువురు వ్యాపారవేత్తలు స్పాన్సర్‌షిప్ అందించారు.

జూలై, ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో ప్రతి శనివారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నార్త్ కరోలినాలోని వాక్స్హా ప్రాంతంలోని చిమ్నీస్ ఆఫ్ మార్విన్ కమ్యూనిటీ సెంటర్‌లో ఈ సదస్సులు జరిగాయి. 9వ తరగతి అంతకంటే పై తరగతులు చదువుతున్న విద్యార్థులు ఇందులో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆచార వ్యవహారాలను కేవలం సంప్రదాయాలుగానే కాకుండా, వాటి వెనుక ఉన్న శాస్త్రీయ, తాత్విక కారణాలను అర్థం చేసుకునేలా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ప్రిన్స్టన్ విశ్వవిద్యాలయంలో




నిర్వహించే "రీజన్ అండ్ రేషనాలిటీ" తత్వశాస్త్ర కార్యక్రమం స్ఫూర్తితో దీనిని రూపకల్పన చేశారు.

కార్యక్రమం ముగింపు రోజున పిల్లలు, పెద్దలు అందరికీ అందుబాటులో ఉండేలా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించగా 75 మందికి పైగా హాజరయ్యారు. ఫిలాసఫీ అండ్ రిలీజియన్ విభాగంలో పీహెచ్‌డీ చేస్తున్న సాగర్‌రావు ప్రత్యేక అతిథిగా హాజరై విద్యార్థులు, పెద్దల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సదస్సు పూర్తిగా ఉచితంగా నిర్వహించబడింది. మొత్తం 30 మంది విద్యార్థులు క్రమం తప్పకుండా శిక్షణ పొందారు.

ఈ సందర్భంగా రిషి జాస్తి విరాళాలు సేకరించి, శ్రీ సాయి గురుదేవ దత్త మందిరం ద్వారా పేదలకు ఆహారం అందించే కార్యక్రమానికి 300 డాలర్లు అందించారు. హిందూ సంప్రదాయాలను లోతుగా అధ్యయనం చేసి, ప్రశ్నించి నేర్చుకోవాలనుకునే యువతకు ఇది ఒక అద్భుతమైన అవకాశంగా నిలిచిందని, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని రిషి జాస్తి తెలిపారు.



చైతన్యరథం

## సుప్రీంకోర్టులో మమతకు చుక్కెదురు

**బ్యాంక్ ఖాతాల పిటిషన్ కొట్టివేత**



తృణమూల్ కాంగ్రెస్ పార్టీలోని మమతా బెనర్జీ వర్గానికి గురువారం సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ఫ్రీజ్ చేసిన ఆ పార్టీ బ్యాంక్ ఖాతాలను తిరిగి నిర్వహించుకు నేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ పిటిషన్‌పై కోల్‌కతా హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వుల్లో తాము జోక్యం చేసుకోలేమని న్యాయమూర్తులు జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ పీబీ వరాలే ధర్మాసనం పేర్కొంది. తృణమూల్ కాంగ్రెస్ రెండు వర్గాలుగా చీలిపోవడంతో.. ఏ వర్గానికి ఆ పార్టీ బ్యాంక్ ఖాతాలోని నిధులపై హక్కులు ఉన్నాయనేదానిపై స్పష్టత రావడం లేదని కోర్టు వ్యాఖ్యానించింది. పార్టీ గుర్తుపై ఇంకా ఎన్నికల కమిషన్ వద్ద వివాదం నడుస్తున్న నేపథ్యంలో ఈ ఖాతాలు ఏ వర్గానికి చెందుతాయనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయని చెప్పింది. అలాగే ఈ పిటిషన్‌పై విచారణ వేగవంతం చేయాలని కోల్‌కతా హైకోర్టును ఆదేశించింది, కాగా అవినీతి ఆరోపణలతో పశ్చిమ బెంగాల్ పోలీసులు తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన నాలుగు బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేశారు. ఈ ఖాతాల్లో రూ.804 కోట్ల నిధులున్నాయి. దీంతో తమ ఖాతాలకు ఫ్రీజ్ నుంచి విముక్తి కల్పించాలని మమత వర్గం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆగస్టు 27న ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు.. ఖాతాలను తిరిగి వినియోగించుకోనేందుకు నిరాకరించింది.

### పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్‌కు 'విశిష్ట గుజరాత్ గరిమా అవార్డు'



దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు వెళ్తున్న ఫ్లైదుబాయ్ విమానంలో జరిగిన ఘటనలో ధైర్యంగా వ్యవహరించి 174 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన భారతీయ పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్‌కు గుజరాత్ ప్రభుత్వం రాష్ట్ర పురస్కారాన్ని ప్రకటించింది. ఆయనకు 'విశిష్ట గుజరాత్ గరిమా అవార్డు' అందించ నున్నట్లు గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తాజాగా ప్రకటించారు. కాక్‌పిట్‌లో సహ పైలట్ తనపై దాడి చేసి కత్తితో పొడిచినప్పటికీ కెప్టెన్ స్మిత్ ధైర్యంగా వ్యవహరించి విమానాన్ని ప్రమాదం నుంచి కాపాడేందుకు ప్రయత్నించారు. ఆయన చూపిన ధైర్యం కారణంగా పెద్ద ప్రమాదం తప్పింది. మచ్చర్ త్వరగా కోలుకోవాలని గుజరాత్‌లోని సోమనాథ్ ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు కూడా నిర్వహించారు. కాగా మచ్చర్ గుజరాత్‌కు చెందినవారని అధికారులు తెలిపారు. ఆయన కుటుంబం చాలా కాలం క్రితమే ముంబైకి వెళ్లిపోయిందని వెల్లడించారు. ముంబైలో పెరిగిన ఆయన ప్రస్తుతం దుబాయ్‌లో నివసిస్తున్నారు.

# యూపీఎస్సీకి వందేళ్లు

## ఢిల్లీలో ఘనంగా శతాబ్ది ఉత్సవాలు




యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను లీ కమిషన్ (1924) సిఫారసుల ప్రకారం 1926 అక్టోబరు 1న ఏర్పాటు చేశారు. దీనికి తొలి చైర్మన్‌గా రాస్ బార్కర్ వ్యవహరించారు. వందేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం శతాబ్ది ఉత్సవాలు నిర్వహించింది. ప్రభుత్వ చట్టం 1935 ప్రకారం 1937లో దీన్ని ఫెడరల్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌గా పేరు మార్చారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తరువాత 1956 జనవరి 26న యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌గా మార్చారు. భారత రాజ్యాంగంలోని 14వ భాగంలో ఆర్టికల్ 315 నుంచి 323 వరకు యూపీఎస్సీ అధికారాలు, నిబంధననలను పొందుపరిచారు. యూపీఎస్సీ శతాబ్ది వేడుకలను ఢిల్లీలోని భారత్ మండప్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రత్యేక తపాలా బిళ్ల, స్మారక నాణేన్ని విడుదల చేశారు. 100 Landmark Judgements-Shaping the Policies of UPS?|ŸÚ and Public Service ?|ŸÚommissions in India అనే పుస్తకాన్ని విడుదల చేశారు.

# బీచ్‌లో విషాదం: ఎనిమిది మంది విద్యార్థుల మృతి





మహారాష్ట్రలో భారీ విషాదం చోటుచేసుకుంది. సరదాగా బీచ్‌కు పిక్నిక్ వెళ్లిన ఎనిమిది మంది విద్యార్థులు సముద్రంలో గల్లంతయ్యారు. వారి మృతదేహాలను అధికారులు వెలికితీశారు. ఈ ఘటన మహారాష్ట్ర, రాయ్‌గఢ్ జిల్లాలోని దివేగర్ బీచ్‌లో గురువారం సాయంత్రం జరిగింది. పూణే జిల్లాలోని అలాండిలోని ఒక ప్రైవేటు కోచింగ్ సెంటర్‌కు చెందిన కొందరు 11, 12 తరగతుల విద్యార్థులు రాయ్‌గఢ్ శ్రీవర్ధన్ తాలూకాలోని దివేగర్ బీచ్‌కు పిక్నిక్‌కు వచ్చారు. ఇది స్థానికంగా చాలా ప్రముఖమైన పర్యాటక కేంద్రం. మొత్తం 48 మంది విద్యార్థులు ఈ బీచ్‌కు వచ్చారు. వీరిలో 25 మంది అబ్బాయిలు, 17 మంది అమ్మాయిలు, ఆరుగురు టీచర్లు ఉన్నారు. సముద్ర జలాల్లో ఆడుకునేందుకు కొందరు విద్యార్థులు నీళ్లలోకి వెళ్లారు.

ఈ క్రమంలో నీటి లోతును, అలలను అంచనా వేయలేకపోవడంతో ఆ నీటిలోనే కొట్టుకుపోయారు. ఎనిమిది మంది విద్యార్థులు మునిగిపోవడంతో టీచర్లు, సహచర విద్యార్థులు వెంటనే స్థానికులు, రెస్క్యూ బృందాలను అలర్ట్ చేశారు. వారు వేగంగా స్పందించి రంగంలోకి దిగారు. అక్కడే ఉన్న మహాకాళి వాటర్ స్పోర్ట్స్ ఎంప్లాయిస్, టూరిస్టులు, స్థానికులు కలిసి గల్లంతైన వారి కోసం గాలించారు. ఈ క్రమంలో ఎనిమిది మంది మృతదేహాలను గుర్తించి వెలికితీశారు. మృతదేహాల్ని బోర్లి పంచతన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. సముద్రంపై వారికి అవగాహన లేకపోవడం, లోతును, అలలను అంచనా వేయలేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఈ ప్రమాదంపై మహారాష్ట్ర మంత్రి నితీష్ రానే సంతాపం వ్యక్తం చేశారు.

## వెయ్యి క్వింటాళ్ల చక్కెర నిల్వ చేసుకోవచ్చు

**15 రోజులకే స్టాక్ పరిమితి**



న్యూఢిల్లీ: చక్కెర ధరలు ఇటీవల ఆకాశాన్నంటిన విషయం తెలిసిందే. అయితే పండుగ సీజన్ రాబోతున్న తరుణంలో.. కేంద్ర సర్కారు కొత్త ఆదేశాలు జారీ చేసింది. చక్కెర డీలర్ల వద్ద నిల్వలను 15 రోజులకు మించి ఉంచకూడాదని తాజా ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఇక స్టాక్ హోల్డింగ్ పరిమితిని 1000 క్వింటాళ్లకు పెంచింది. అక్టోబరు 15వ తేదీ నుంచి ఈ కొత్త నిబంధన అమల్లోకి వస్తుందని కేంద్ర వినియోగదారుల మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ ఏడాది నవంబరు 30వ తేదీ వరకు ఈ నిబంధనలు అమలులో ఉంటాయి. చక్కెరను నిల్వ చేసే అంశంలో కోల్‌కతాతో పాటు అస్సాంలో ఎటువంటి ఆంక్షలను విధించలేదు. కొత్త నిబందనల ప్రకారం చక్కెర డీలర్లు తమ వద్ద స్టాక్‌ను 15 రోజుల్లోనే క్లియర్ చేయాల్సి ఉంటుంది. ఇక స్టాక్ కూడా వెయ్యి క్వింటాళ్లు దాటవద్దు అని ప్రకటనలో తెలిపారు. కోల్‌కతాతో పాటు అస్సాం వ్యాపారులకు మాత్రం 2000 క్వింటాళ్ల వరకు చక్కెర నిల్వ చేసుకునే వెసులుబాటు కల్పించారు. యూపీ, మహారాష్ట్ర, కర్నాటక నుంచి కోల్‌కతాకు చక్కెర సరఫరా అవుతుంది. ఇక అక్కడి నుంచి ఈశాన్య రాష్ట్రాలకు తరలిస్తారు. అయితే భౌగోళిక పరిస్థితులు, లాజిస్టిక్స్ ఆంక్షల దృష్ట్యా అస్సాంలో అధిక నిల్వలకు అవకాశం కల్పించారు.

### సినిమా చూస్తుండగా

## కూలిన పైకప్పు

కర్ణాటక రాజధాని బెంగళూరులోని ఓ సినిమా థియేటర్‌లో అవాంఛనీయ ఘటన చోటుచేసుకుంది. ప్రేక్షకులు సినిమా చూస్తుండగానే పైకప్పులోని కొంత భాగం హఠాత్తుగా కూలిపోవడంతో ముగ్గురు గాయ పడ్డారు. ఈ ప్రమాదం పీణ్యలోని భారతి థియేటర్‌లో జరిగింది. భారీ వర్షం కురుస్తున్న సమయంలో థియేటర్ లో సినిమా ప్రదర్శన కొనసాగుతోంది. అదే సమయంలో పైకప్పునకు సంబంధించిన ప్లాస్టరింగ్, ఆస్ఫాల్టిక్ షీట్లు ఒక్కసారిగా ఊడి ప్రేక్షకులపై పడ్డాయి. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులకు గాయాలయ్యాయి. వారిని తక్షణం చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాధితుల ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని, ప్రాణాపాయం లేదని తెలుస్తోంది.ప్రమాదం జరిగిన వెంటనే థియేటర్ సిబ్బంది అప్రమత్తమై సహాయక చర్యలు చేపట్టారు. కూలిన పైకప్పు భాగానికి తాత్కాలి కంగా మరమ్మతులు చేసి, సినిమా ప్రదర్శనను తిరిగి కొనసాగించారు. అయితే ఈ ఘటనతో అసౌకర్యానికి గురై వెళ్లిపోవాలని నిర్ణయించుకున్న ప్రేక్షకులకు యాజమాన్యం టికెట్ ధరను తిరిగి చెల్లించింది.

# పైలట్‌పై గొడ్డలితో అటాక్!

**'ఫ్లైదుబాయ' దాడి ఘటనలో అనుమానం**

టెలఅవివ్: ఇజ్రాయిలీ దేశస్థులతో వెళ్తున్న ఫ్లైదుబాయ్ విమానంలో పైలట్‌పై కోపైలట్ అటాక్ చేసిన విషయం తెలిసిందే. అయితే కాక్‌పిట్‌లోకి ఎలా వెపన్‌ను తీసుకెళ్లారన్న ప్రశ్న ఉత్పన్నమైంది. ఒమన్‌కు చెందిన కోపైలట్ కత్తి వాడినట్లు తొలుత భావించారు. కానీ ఇండియన్ పైలట్ స్మిత్ మచ్చర్‌ను గొడ్డలితో నరికినట్లు అనుమానిస్తున్నారు. కాక్‌పిట్‌లోకి వెళ్లే సమయంలో కోపైలట్ వద్ద కత్తి కానీ, మరో ఆయుధం కానీ లేదని, కానీ అతను ఆ కాక్‌పిట్‌లో ఉన్న క్రాష్ యాక్స్ లేదా ఫైర్ యాక్స్ వాడినట్లు భావిస్తున్నారు. దాడి కోసం గొడ్డలి వాడి ఉంటాడని ప్రధాని బెంజిమన్ నెతన్యహూ కూడా తొలుత అనుమానాలు వ్యక్తం చేశారు.

దుబాయ్ నుంచి విమానం బయల్దేరిన రెండున్నర గంటల తర్వాత అకస్మాత్తుగా 33వేల ఫీట్ల ఎత్తు నుంచి 17వేల ఫీట్లకు గాలిలోనే దిగజారింది. జోర్డాన్ బోర్డర్ సమీపంలో ఆ విమానం ఒక్కసారిగా వెనక్కి తరిగింది. సౌదీ సిటీ తబుక్‌లో ఆ విమానం ల్యాండ్ అయినట్లు ఫ్లైట్ రేడార24 పేర్కొంది. ఒకవైపు ప్రయాణికులు అరుస్తుండగా రక్తంతో తడిసిన పైలట్ మేడే అంటూ ఏటీసీతో పేర్కొన్నాడు. విమానాన్ని హైజాక్ చేస్తున్నట్లు అతను ఏటీసీకి చెప్పాడు. అయితే అంతర్జాతీయ విమాన నిబంధనల ప్రకారం ప్రతి కమర్షియల్ విమానంలో ఓ చిన్నపాటి గొడ్డలి ఉంటుంది. ఒకవేళ ఎమర్జెన్సీలో అవసరం వస్తే, ఆ గొడ్డలిని వాడే రీతిలో దాన్ని విమానాల్లో తీసుకెళుంటారు. సెప్టెంబరు 11 దాడులకు ముందు ప్రధాన క్యాబిన్లలో గొడ్డలిని స్టోర్ చేసేవాళ్లు. కానీ ఇప్పుడు ఆ గొడ్డళ్లను కాక్‌పిట్‌కు తరలించారు.

దాడికి పాల్పడిన కోపైలట్ వివరాలను ఇంకా పూర్తిగా వెల్లడించలేదు. గొడ్డలితో దాడి చేసిన కో–పైలట్‌ది ఒమన్ అని గుర్తించారు. అతన్ని అరెస్టు చేసినట్లు నెతన్యాహు తెలిపారు. విమానం హైజాక్ ఘటన పట్ల దర్యాప్తు చేపడుతున్నట్లు సౌదీ, యూఏఈ అధికారులు వెల్లడించారు. దర్యాప్తు నేపథ్యంలో ఇజ్రాయెల్ వెళ్లే విమానాలను రద్దు చేసినట్లు ఫ్లైదుబాయ్ పేర్కొంది. 9/11 లాంటి దాడి జరగకుండా పైలట్ మచ్చర్ అడ్డుకున్నాడని నెతన్యహూ తెలిపారు.



**భారతీయ పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై ప్రశంసల వర్షం**

'ఫ్లై దుబాయ' ఘటనలో భారతీయ పైలట్ సమయస్ఫూర్తి, తెగువను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొనియాడారు.

**దేశానికి గర్వకారణం: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

కెప్టెన్ స్మిత్ మచ్చర్ ప్రదర్శించిన ధైర్యసాహసాలు దేశానికి గర్వకారణం. తీవ్రంగా గాయపడినప్పటికీ ప్రయాణికులను కాపాడాలనే ఆయన దృఢ సంకల్పం పెద్ద విషాదాన్ని నివారించింది. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను.

**భారతదేశం గర్విస్తోంది: ప్రధాని మోదీ**

ప్రమాద సమయంలో తీవ్ర గాయాలైనప్పటికీ ఓర్పుతో, తెగువతో వ్యవహరించిన కెప్టెన్ స్మిత్ ప్రయాణికుల ప్రాణాలను కాపాడి పెను విపత్తును నివారించారు. ఆయన సమయస్ఫూర్తిని చూసి దేశమంతా గర్విస్తోంది. ఆయన త్వరగా కోలుకుని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ప్రార్థిస్తున్నాను.

**నిజమైన హీరో: అమెరికా అధ్యక్షుడు ట్రంప్**

కెప్టెన్ స్మిత్ 'నిజమైన హీరో'. దాడి చేసిన కో–పైలట్ తీవ్ర దారుణానికి ఒడిగట్టినప్పటికీ, గాయపడిన స్థితిలోనే కాక్‌పిట్ తలుపులు తెరిచి సహాయం కోసం అరవడంతో ప్రయాణికులు, సిబ్బంది లోపలికి వెళ్లే అవకాశం లభించింది. స్మిత్ చాకచక్యం నిజంగా అభినందనీయం

**రక్తపు మడుగులోనూ చెరగని సమయస్ఫూర్తి**

**తీవ్ర గాయాలతోనే డోర్ తెరిచి ప్రయాణికులను కాపాడిన కెప్టెన్ స్మిత్**

**వివరాలు వెల్లడించిన ప్రయాణికుడు, డెంటిస్ట్ మునీవ్**

రియాద్: విమానంలో కో–పైలట్ జరిపిన ప్రాణాంతక దాడిలో తీవ్రంగా గాయపడినప్పటికీ, అసాధారణ సమయస్ఫూర్తితో కాక్‌పిట్ తలుపులు తెరిచి 174 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన భారతీయ పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్ ధైర్యసాహసాలు ప్రపంచవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టిస్తున్నాయి. కాక్‌పిట్ డోర్ తెరిచిన వెంటనే స్మిత్ రక్తపు మడుగులో అపస్మారక స్థితికి చేరుకున్నారని, ఆ సమయంలో ఆయనకు ప్రథమ చికిత్స అందించిన విమాన ప్రయాణికుడు, డెంటిస్ట్ మునీవ్ షేటా ఇజ్రాయెల్ మీడియాకు వెల్లడించారు.

"విమాన ప్రయాణంలో కాక్‌పిట్ వైపు ఏదో గందరగోళం, ఘర్షణ జరుగుతోందని గ్రహించి వెంటనే అటుగా పరిగెత్తాను. ఆ సమయానికే కాక్‌పిట్ తలుపు తెరుచుకోగా, కెప్టెన్ స్మిత్ నేలపై పడి ఉన్నారు. ఆయన తల, చేతి భాగాల్లో కత్తి గాయాలై తీవ్రంగా రక్తం కారుతోంది. వెంటనే రక్తం ఆగేలా ప్రథమ చికిత్స అందించాను. విమానం ల్యాండ్ అయ్యేంత వరకు ఆయన ఆరోగ్యం స్థిరంగానే ఉన్నప్పటికీ, ఆ తర్వాత కొంత క్షీణించింది. పరిస్థితి విషమంగా లేకపోయినా శరీరం నిండా తీవ్రమైన కత్తి గాయాలు కనిపించాయి" అని మునీవ్ వివరించారు.

అంత తీవ్ర గాయాలు, నొప్పితో బాధపడుతున్న స్థితిలోనూ కెప్టెన్ స్మిత్ ధైర్యం వీడలేదని మునీవ్ తెలిపారు. "ఆ భయాందోళన సమయాల్లోనూ పైలట్ స్మిత్ మాతో మాట్లాడేందుకు ప్రయత్నించారు. తన వయసు 39 ఏళ్లని, తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని చెప్పారు. విమానం సౌదీ అరేబియాలో సురక్షితంగా ల్యాండ్ అయిన వెంటనే వైద్య బృందం వచ్చి ఆయన్ను ఆసుపత్రికి తరలించిందని చెప్పారు.

**స్థిరంగా కెప్టెన్ ఆరోగ్యం**

ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన కెప్టెన్ స్మిత్ ప్రస్తుతం సౌదీ అరేబియాలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉన్నట్టు, ప్రమాదకర పరిస్థితి ఏమీ లేదని సౌదీలోని భారత రాయబార కార్యాలయం స్పష్టం చేసింది. రియాద్, జెడ్డాల్లోని భారత అధికారులు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ కుటుంబ సభ్యులతో సంప్రదింపులు జరుపుతున్నారు.

## అణు పరీక్షలను పసిగట్టేందుకు
# అమెరికా 'కొత్త' ప్రయోగం

వాషింగ్టన్: ప్రపంచవ్యాప్తంగా జరిగే రహస్య అణు పరీక్షలను పసిగట్టే సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకునేందుకు అమెరికా ఒక కీలకమైన భూగర్భ ప్రయోగాన్ని చేపట్టింది. నెవాడా నేషనల్ సెక్యూరిటీ సైట్‌లోని భూగర్భ ప్రాంతంలో ఈ ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించిందని అమెరికా ఇంధన శాఖ వెల్లడించింది. అయితే ఇది నేరుగా అణు పరీక్ష కాదని, అణుయేతర రసాయనిక పేలుడు పదార్థాలను ఉపయోగించి చేసిన ప్రయోగమని స్పష్టం చేసింది. తక్కువ స్థాయి అణు విస్ఫోటనాలను సైతం త్వరగా గుర్తించడమే ఈ ప్రయోగం ప్రధాన లక్ష్యమని తెలిపింది.

**పీ టన్నెల్‌లో అధిక శక్తి రసాయనాలతో..**

నెవాడాలోని 'ఏరియా–12'లో ఉన్న 'పీ టన్నెల'లో ఈ ప్రయోగాన్ని నిర్వహించారు. ఇందులో అధిక శక్తి కలిగిన రసాయన పేలుడు పదార్థాలతో పాటు రేడియోట్రేసర్లను ఉపయోగించినట్టు అధికారులు తెలిపారు. అణు పేలుళ్లను పసిగట్టే కంప్యూటర్ అల్గారిథమ్‌లను మరింత అప్‌గ్రేడ్ చేసేందుకు ఈ డేటా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.



**రహస్య పరీక్షలను ఛేదించేందుకే..**

చైనా 2020లో రహస్యంగా అణు పరీక్షలు నిర్వహించిందని అమెరికా గతంలో ఆరోపించిన సంగతి తెలిసిందే. (అయితే ఈ ఆరోపణలను చైనా ఖండించింది). ప్రపంచంలోని కొన్ని దేశాలు భూగర్భంలో అణు పరీక్షలు జరిపినప్పుడు వచ్చే ప్రకంపనలు బయటకు తెలియకుండా పెద్ద పెద్ద గుహలు, టన్నెల్స్‌ను వాడుతుంటాయి. అలాంటి రహస్య, చట్టవిరుద్ధ అణు ప్రయోగాల మిస్టరీని ఛేదించడమే ఈ నూతన ప్రయోగం ప్రధాన ఉద్దేశమని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఈయూలోకి బ్రిటన్ పునః ప్రవేశం!




మాడ్రిడ్: ఐరోపా సమాజం (ఈయూ)లో బ్రిటన్ మళ్లీ చేరడమే ప్రస్తుతం ఎదుర్కొంటున్న పలు ఆర్థిక, సామాజిక సమస్యలకు సరైన పరిష్కారం కాగలదని బ్రిటన్ ప్రధాని ఆండీ బర్న్ హామ్ అభిప్రాయపడ్డారు. తాజాగా నిర్వహించిన ఒక ఇంటర్వ్యూలో ఆయన ఈ సంచలన ఆలోచనను వెల్లడించారు.

బర్న్ హామ్ వ్యాఖ్యలపై ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ తక్షణమే సానుకూలంగా స్పందించారు.

ఈయూలో మళ్లీ చేరాలని బ్రిటన్ భావించి, ఆ దిశగా బర్న్ హామ్ అడుగులు వేస్తే ఫ్రాన్స్ తరపున ఘన స్వాగతం పలుకుతామని ఆయన స్పష్టం చేశారు. ఇది బ్రిటన్‌తో పాటు ఈయూ కూటమి మొత్తానికి శుభవార్త అవుతుందని తెలిపారు. స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్‌తో కలిసి పాల్గొన్న కార్యక్రమంలో ఫ్రెంచ్ అధ్యక్షుడు మెక్రాన్ ఈ వ్యాఖ్యలు చేశారు.



# హెలికాప్టర్ కూలి ఏడుగురి మృతి

జింబాబ్వేలో హెలికాప్టర్ కూలిన ఘటనలో ఏడుగురు మృతి చెందారు. జింబాబ్వే ఈశాన్య మారోండెరా గ్రామీణ ప్రాంతంలో ఓ హెలికాప్టర్ కూలిపోయింది. ఈ ఘటనలో ప్రముఖ వ్యాపారవేత్త, నలుగురు ప్రయాణికులు, ఇద్దరు పైలట్లతో సహా అందులో ప్రయాణిస్తున్న ఏడుగురూ మరణించారని ప్రభుత్వ ప్రతినిధి నిక్ మంగ్వానా తెలిపారు. సమాచారం అందిన వెంటనే అత్యవసర సేవల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారన్నారు. ఈ ప్రమాదంలో ఎవరూ కూడా ప్రాణాలతో బయటపడలేదని మంగ్వానా చెప్పారు. అయితే విమానంలో ఉన్న ప్రయాణికుల సంఖ్యపై పోలీసుల కథనానికి, ప్రభుత్వ ప్రతినిధి చెప్పిన దానికి పొంతన లేకపోకపోవడం గమనార్హం. మృతుల సంఖ్య ఇంకా ఎక్కువగా ఉండొచ్చని అనుమానిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# హైవోల్టేజ్ గేమ్‌లో నెగ్గిన ఇండియా

### హాకీ సెమీస్‌లో పాక్‌పై విక్టరీ



కాకామిఘర: డిఫెండింగ్ చాంపియన్స్ ఇండియా .. ఏషియన్ గేమ్స్ పురుషుల హాకీ ఫైనల్లోకి ప్రవేశించింది. సెమీఫైనల్లో ఇండియా 4-3 గోల్స్ తేడాతో ప్రత్యర్థి పాకిస్థాన్‌పై విజయం సాధించింది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ 5, 13 నిమిషాల్లో వచ్చిన రెండు పెనాల్టీ కార్నర్లను అద్భుతంగా గోల్స్‌గా మలిచాడు. ఇక ఆట 23వ నిమిషంలో సుఖ్‌జీత్ సింగ్ ఓ గోల్ చేశాడు. ఆట చివరి నిమిషాల్లో అభిషేక్ ఫీల్డ్ విన్నింగ్ గోల్ చేసి భారత బృందంలో ఆశలు రేపాడు. పాకిస్థాన్ జట్టు తరపున అబూ మహమూద్ 30వ నిమిషంలో, హనన్ షాహిద్ 45వ నిమిషంలో వాహిద్ రాణా 49వ నిమిషంలో గోల్స్ చేశారు. సెమీస్ మ్యాచ్‌లో ఆరంభం నుంచి ఇండియా ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్, సుఖ్‌జీత్ ప్రారంభంలోనే గోల్స్ చేయడంతో పాక్ టెన్షన్‌లో పడింది. కానీ సెకండ్ ఆఫ్‌లో అనూహ్య రీతిలో పాకిస్థాన్ పుంజుకుని .. ఇండియాను కొంత ఆందోళనకు గురి చేసింది. అయితే చివరి నిమిషాల్లో అభిషేక్ ఇండియాను ఓటమి నుంచి తప్పించాడు. సెకండ్ హాఫ్‌లో పాక్ ఫార్వర్డ్ ఆటగాళ్లు దూకుడు గేమ్‌ను ప్రదర్శించారు. ఆట 5వ నిమిషంలోనే హర్మన్‌ప్రీత్ తన పవర్‌ఫుల్ డ్రాగ్ ఫ్లిక్‌తో గోల్ చేశాడు. ఇండియాకు ఫస్ట్ లీడ్ ఇచ్చాడు. ఆ తర్వాత 13వ నిమిషంలో మరో గోల్ చేసి ఇండియాను ఆధిక్యంలో నిలిపాడు.

ఇండియా అటాకింగ్ గేమ్ ఆడడంతో.. ఫస్ట్ క్వార్టర్‌లో పాకిస్థాన్ ఆ ధాటిని తట్టుకోలేకపోయింది. 23వ నిమిషంలో సుఖ్‌జీత్ గోల్ కొట్టడంతో ఇండియాకు 3-0 లీడ్ వచ్చింది. కానీ హాఫ్ టైంకు 35 సెకండ్ల ముందు పాకిస్థాన్‌కు పెనాల్టీ కార్నర్‌తో గోల్ వచ్చింది. రెండో హాఫ్‌లో 3-1 తేడాతో వెనుకబడ్డ పాకిస్థాన్.. దూకుడు గేమ్ ఆడింది. 49వ నిమిషంలో హనన్ ఈక్వలైజర్ గోల్ చేసి 3-3తో ఆటపై ఆసక్తిని పెంచాడు. ఇక షూటౌట్ తప్పదు అనుకున్న సమయంలో.. ఆట ముగియడానికి 45 సెకండ్ల ముందు అభిషేక్ గోల్ చేసి పాకిస్థాన్‌ను స్టన్ చేశాడు. దక్షిణ కొరియా, మలేషియా మధ్య జరిగిన మ్యాచ్‌లో గెలిచిన జట్టుతో ఇండియా ఫైనల్లో గోల్డ్ మెడల్ కోసం పోటీపడుతుంది.

# గ్రీకో రోమన్ రెజ్లింగ్ ఈవెంట్‌లో నితేశ్‌కు రజత పతకం



జపాన్‌లో జరుగుతున్న ఏషియన్ గేమ్స్ రెజ్లింగ్ పోటీల్లో ఇండియన్ రెజ్లర్ నితేశ్ సివాచ్‌కు సిల్వర్ మెడల్ దక్కింది. 97 కేజీల గ్రీకో రోమన్ ఫైనల్లో 0-4 పాయింట్ల తేడాతో జపాన్ ప్లేయర్ యూరి నకాజాతో చేతిలో పరాజయాన్ని చవిచూశాడు. వాస్తవానికి నితేశ్ గట్టి పోటీ ఇచ్చాడు. గ్రిప్ కోసం తీవ్రంగా ప్రయత్నించాడు. కానీ జపాన్ ప్లేయర్ ధీటుగా ఎదుర్కొన్నాడు. ఇండియన్ రెజ్లర్‌ను అటాక్ చేయకుండా అడ్డుకున్నాడు. దీంతో 0-4 తేడాతో నితేశ్ ఓడిపోయాడు. గ్రీకో రోమన్ స్టయిల్ రెజ్లింగ్‌లో గతంలో ఇండియాకు రెండు సార్లు గోల్డ్ మెడల్స్ వచ్చాయి. 1962లో జకర్తాలో జరిగిన గేమ్స్‌లో 52కేజీల విభాగంలో మాల్వా సింగ్, 97 కేజీల విభాగంలో గణపత్ అందాల్కర్ స్వర్ణ పతకాలు గెలిచారు. ఇవాళ జరిగిన ఫైనల్లో నితేశ్‌ను స్కోరింగ్ చేయకుండా జపనీస్ ప్లేయర్ నిలువరించాడు. ఫస్ట్ బౌట్‌ను 2-0 తేడాతో నకాజాటో ముగించాడు. లోకల్ ఫేవరేట్ అయిన నకాజాటో సెకండ్ బౌట్‌లో విజయవంతంగా నితేశ్‌ను నేలకూల్చాడు. దీంతో అతనికి 4-0 ఆధిక్యం లభించింది. చివరి నిమిషంలో నితేశ్ అటాక్ చేసినా.. నకాజాటో తన డిఫెన్స్ టెక్నిక్‌తో అడ్డుకున్నాడు.





## భారత జట్టులో మార్పులు

***గాయంతో ప్రసిద్ధ్ అవుట్.. టీ20 సిరీస్‌కు వాషింగ్టన్ సుందర్ దూరం***

న్యూఢిల్లీ: వెస్టిండీస్‌తో జరుగుతున్న ద్వైపాక్షిక సిరీస్‌ల్లో భారత క్రికెట్ బోర్డు (బీసీసీఐ) కీలక మార్పులు చేపట్టింది. వెస్టిండీస్‌తో జరిగే మూడో వన్డేకు ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ గాయం కారణంగా దూరమయ్యాడు. గువాహటిలో జరిగిన రెండో వన్డేలో బౌలింగ్ చేస్తూ గాయపడటంతో అతడి స్థానంలో యంగ్ బౌలర్ అంశుల్ కాంబోజ్‌ను తుది వన్డే జట్టులోకి ఎంపిక చేశారు. వెస్టిండీస్‌తో త్వరలో జరగబోయే టీ20 సిరీస్ నుంచి ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను సెలక్షన్ కమిటీ తప్పించింది. ఆయన స్థానంలో నమన్ ధీర్‌కు భారత టీ20 జట్టులో చోటు కల్పించారు. న్యూజిలాండ్‌తో జరగ బోయే సుదీర్ఘ టెస్టు సిరీస్‌ను దృష్టిలో ఉంచుకుని వాషింగ్టన్ సుందర్‌కు విశ్రాంతి ఇస్తూ ఈ నిర్ణయం తీసుకు న్నారు. అక్టోబరు 11న ప్రారంభం కానున్న రంజీ ట్రోఫీలో పాల్గొని టెస్టు సిరీస్‌కు సుందర్ సన్నాహకం కానున్నట్లు బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.

# ఆసియా క్రీడల్లో భారత్-పాక్ సమరం

## కరచాలనంపై సందిగ్ధత!



న్యూఢిల్లీ: ఆసియా క్రీడల పురుషుల క్రికెట్‌లో స్వర్ణ పతకం కోసం భారత్, పాకిస్తాన్ జట్లు ఫైనల్లో తలపడేందుకు సిద్ధమవుతుండటంతో క్రికెట్ వర్గాల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. పహల్గామ్ ఉగ్ర దాడి ఘటన తర్వాత పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత క్రికెటర్లు ప్రత్యర్థి ఆటగాళ్లకు కరచాలనం (షేక్‌హ్యాండ్) ఇవ్వకపోవడం ఆనవాయితీగా వస్తోంది. ఇటీవల ఆసియా కప్‌తో పాటు ఇతర మల్టీ-నేషన్ టోర్నీల్లోనూ ఇటు పురుషుల, అటు మహిళల జట్లు ఇదే వైఖరిని కొనసాగించాయి. ఈ నేపథ్యంలో ఆసియా గేమ్స్ ఫైనల్లో ఇరు జట్ల ఆటగాళ్లు షేక్‌హ్యాండ్ ఇచ్చుకుంటారా లేదా అనే అంశంపై తీవ్ర చర్చ జరుగుతోంది.

**ఆసియా క్రీడల నిబంధనలు ఏం చెప్తున్నాయి?**

ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా (ఓసీఏ) నిర్వహించే ఆసియా క్రీడల్లో ప్రత్యర్థి ఆటగాళ్లతో తప్పనిసరిగా కరచాలనం చేయాలనే నిబంధన ఏదీ లేదు. అయితే క్రీడా స్ఫూర్తి (స్పోర్ట్స్ మ్యాన్‌షిప్) చాటుకోవడం ఈ క్రీడల్లో కీలకమైనదిగా భావిస్తారు. అంతర్జాతీయంగా చూస్తే.. రష్యా-ఉక్రెయిన్ యుద్ధ నేపథ్యంలో ఉక్రెయిన్ అథ్లెట్లు కూడా రష్యా, బెలారస్ క్రీడాకారులకు షేక్‌హ్యాండ్ ఇవ్వడం లేదని క్రీడా విశ్లేషకులు గుర్తుచేస్తున్నారు.

క్రికెట్‌లో మినహా మిగతా క్రీడలైన టేబుల్ టెన్నిస్, స్క్వాష్‌లలో భారత్ - పాకిస్తాన్ అథ్లెట్లు పరస్పరం గౌరవప్రదంగా కరచాలనం చేసుకుంటుండటం గమనార్హం. ఇక ఆసియా గేమ్స్ ఫైనల్ మ్యాచ్ ముగిసిన తర్వాత విజేతల పోడియంను ఇరు దేశాల ప్లేయర్లు పంచుకోవాల్సి ఉంటుంది. ఇటీవల మహిళా క్రికెట్‌లో స్వర్ణం నెగ్గిన భారత జట్టు, పాకిస్తాన్ టీమ్‌తో కలిసి పోడియం పంచుకున్న సంగతి తెలిసిందే.

ఈ హై-వోల్టేజ్ ఫైనల్ పోరును తిలకించేందుకు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా, ఐసీసీ చైర్మన్ జై షా హాజరుకానున్నట్లు తెలుస్తోంది. భారత్ మునుపటి కరచాలన రహిత వైఖరినే కొనసాగిస్తుందా లేదా ఒలింపిక్ స్ఫూర్తితో వ్యవహరిస్తుందా అనేది వేచి చూడాలి.



### సెయిలింగ్ పురుషుల విభాగంలో భారత్‌కు రజతం

*ఆసియా క్రీడల్లో సెయిలింగ్ పోటీల్లో భారత్ రజత పతకం సాధించింది. పురుషుల విభాగంలో మనూ ఫ్రాన్సిస్, ప్రిన్స్ కురుసింకాల్ సెయిలింగ్‌లో ఖాతా తెరిచి ఇండియాకు రజత పతకం అందించారు. ఈ పోటీలో మను, ప్రిన్స్ జోడి రెండో స్థానంలో నిలవడంతో రజతం వచ్చింది. సెయిలింగ్‌తో పాటు రెస్లింగ్‌లోనూ మనకు పతకం ఖాయమైంది. ఇక సెపక్‌తక్రాలో భారత్ చరిత్ర సృష్టించింది. పురుషుల విభాగంలో క్వాడ్రాంట్ (గ్రూప్-ఎ మ్యాచ్‌లో వియత్నాంను ఓడించి సెమీ ఫైనల్లోకి దూసుకెళ్లింది. దీంతో సెపక్‌తక్రాలో ఏదో ఒక పతకం భారత్‌కు ఖాయమైనట్టైంది. కాగా స్క్వాష్‌లో సెమీఫైనల్లో హాంగ్‌కాంగ్ చేతిలో భారత్ ఓటమి పాలైంది. ఈ ఆటలో మహిళల విభాగంలో 2-1 తేడాతో ఓడిపోవడంతో కాంస్య పతకం దక్కింది. ఆర్చరీలో నిరాశ ఎదురైంది. రెండుసార్లు పసిడి పతక విజేత చికిత తానిపర్తి.. మహిళల వ్యక్తిగత విభాగంలో క్వార్టర్ ఫైనల్లో ఓటమి పాలైంది. పురుషుల వాలీబాల్‌లోనూ క్వార్టర్ ఫైనల్లో భారత జట్టు పాకిస్తాన్ చేతిలో ఓడిపోయింది.*

# సెమీస్‌లో శ్రీలంకపై భారత్ ఘన విజయం

### శనివారం పాకిస్థాన్‌తో గోల్డ్ మెడల్ మ్యాచ్



నగోయా: ఏషియన్ గేమ్స్‌లో బిగ్ క్లాష్ జరగనుంది. టీ20 సమరంలో దాయాదులు పాకిస్థాన్, భారత్ శనివారం తలపడనున్నాయి. రెండో సెమీస్ మ్యాచ్‌లో భారత్ జట్టు 124 రన్స్ తేడాతో శ్రీలంకపై ఘన విజయం సాధించింది. జపాన్‌లోని నిషిన్‌లో జరిగిన మ్యాచ్‌లో భారత్ పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన భారత జట్టు 7 వికెట్ల నష్టానికి 169 రన్స్ చేసింది. అయితే చేజింగ్‌లో శ్రీలంక చతికిలపడింది. కేవలం 9.5 ఓవర్లలో 45 రన్స్‌కే ఆలౌటైంది. భారత బౌలర్లలో బుమ్రా, అక్షర్ పటేల్, అభిషేక్ శర్మ రెండేసి వికెట్లు తీసుకున్నారు. పరుగులు రాబట్టడం కష్టంగా ఉన్న పిచ్‌పై భారత బ్యాటర్లు తొలుత తడబడ్డారు. ఇషాన్ కిషన్ చాకచక్యంగా బ్యాటింగ్ చేశాడు. 46 బంతుల్లో 80 రన్స్ చేసి అతను నాటౌట్‌గా నిలిచాడు. ఇక ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ కూడా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. 21 బంతుల్లో సూర్యవంశీ 38 రన్స్ చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో ఆరు ఫోర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి. 170 టార్గెట్‌తో చేజింగ్‌కు దిగిన శ్రీలంక ఏ దశలోనూ భారత బౌలర్లను ఎదుర్కోలేకపోయింది. అయిదుగురు లంక బ్యాటర్లు డకౌట్ అయ్యారు. ఫెర్నాండో ఒక్కడే రెండంకెల స్కోరు చేశాడు.

చైతన్య రథం
సినిమా
శుక్రవారం 2 అక్టోబరు 2026 X

# 'ఐకాన్జా' ప్రారంభం



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన కెరీర్ లో మరో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. తనకు ఎంతో ఇష్టమైన తాత, ప్రముఖ హాస్య నటుడు 'పద్మశ్రీ' అల్లు రామలింగయ్య జయంతి సందర్భంగా అక్టోబరు 1న తన కొత్త క్రియేటివ్ ఆఫీస్ ను ప్రారంభించారు. ఈ ప్రత్యేకమైన కార్యాలయానికి 'ఐకాన్జా' అని పేరు పెట్టారు. ఈ విషయాన్ని అల్లు అర్జున్ స్వయంగా సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. 'ఐకాన్జా' ను కేవలం కార్యాలయంగా కాకుండా.. భవిష్యత్ సృజనాత్మక ఆలోచనలకు వేదికగా ఉండేలా రూపొందించినట్టు తెలుస్తోంది. సినిమా కథలపై చర్చలు, కొత్త కాన్సెప్ట్ల రూపకల్పన, భవిష్యత్ ప్రాజెక్టులకు సంబంధించిన ప్రణాళికలు వంటి కార్యక్రమాలు ఇక్కడి నుంచే జరుగుతాయని సమాచారం. అల్లు కుటుంబానికి సినిమా రంగంతో ఉన్న అనుబంధం దశాబ్దాలుగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కుటుంబ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడంతో పాటు, తన ఆలోచనలు, కొత్త ప్రయోగాలకు అనుగుణంగా 'ఐకాన్జా'ను తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది.

# ఇళయరాజాకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ



న్యూఢిల్లీ: ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజాకు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. 'మూడు పాని' చిత్రంలోని పాటకు సంబంధించి కాపీరైట్ వివాదంలో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోలేమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ సినిమాలోని 'ఎన్ ఇనియ పొన్ నిలవే' పాట కాపీరైట్ వివాదంపై ఇళయరాజా దాఖలు చేసిన అప్పీల్ను సుప్రీం ధర్మాసనం తోసిపుచ్చింది. సినిమా పాటల్లో ట్యూన్స్పై మాత్రమే ఇళయరాజాకు హక్కు ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సాహిత్యం (సాహిత్య హక్కులు), సౌండ్ రికార్డింగ్ కాపీరైట్ హక్కులు ఆయనకు చెందవని పునరుద్ఘాటించింది. ఈ విషయంలో సదరు నిర్మాతల నుంచి చట్టబద్ధంగా హక్కులు పొందిన 'సరిగమ' మ్యూజిక్ లేబుల్కు అనుకూలంగా ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు సమర్థించింది.

**వివాదం ఏమిటంటే?...**

1980లో విడుదలైన 'మూడు పాని' చిత్రంలోని 'ఎన్ ఇనియ పొన్ నిలవే' పాటను గతేడాది విడుదలైన 'అఘతియా' సినిమాలో రీక్రియేట్ చేశారు. అయితే తన అనుమతి లేకుండా పాటను రీక్రియేట్ చేసి వాణిజ్యపరంగా ఉపయోగిస్తున్నారని ఇళయరాజా కోర్టును ఆశ్రయించారు. మరోవైపు తాము కాపీరైట్ పొందిన సినిమాల పాటలకు కూడా ఇళయరాజా హక్కులు కోరుతున్నారంటూ 'సరిగమ' సంస్థ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, గతంలో విచారణ జరిపిన హైకోర్టు ఇళయరాజా దావాపై స్టే విధించింది. ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ ఇళయరాజా సుప్రీంకోర్టును ఆశ్రయించగా అక్కడ కూడా ఆయనకు నిరాశే ఎదురైంది.

# మళ్లీ థియేటర్లలో 'గీతాంజలి'



భారతీయ సినీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన ప్రేమకథా చిత్రాల్లో 'గీతాంజలి'కి ప్రత్యేకమైన స్థానం ఉంది. ప్రేమ, అనుబంధం, భావోద్వేగాలను ఎంతో సున్నితంగా తెరపై ఆవిష్కరించిన ఈ సినిమా ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేసుకుంది. దర్శకుడు మణిరత్నం తెరకెక్కించిన ఈ చిత్రంలో అక్కినేని నాగార్జున హీరోగా నటించారు. అప్పట్లో ఘన విజయం సాధించిన 'గీతాంజలి'.. కాలం మారినా తన ప్రత్యేకతను మాత్రం కోల్పోలేదు. సినిమా విడుదలై దశాబ్దాలు గడిచిపోయినా.. ఇందులోని ప్రేమకథ, పాత్రలు, సంగీతం, భావోద్వేగ సన్నివేశాలు ఇప్పటికీ ప్రేక్షకులను ఆకట్టుకుంటూనే ఉన్నాయి. అందుకే ఈ సినిమాను అభిమానులు ఇప్పటికీ ఒక కల్ట్ క్లాసిక్గా గుర్తు చేసుకుంటారు. ఇప్పుడు ఈ మధురమైన ప్రేమకావ్యం మరోసారి థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమైంది. 'గీతాంజలి' చిత్రాన్ని నవంబరు 13న థియేటర్లలో రీ-రిలీజ్ చేయనున్నట్లు అన్నపూర్ణ స్టూడియోస్ అధికారికంగా ప్రకటించింది. కల్ట్ క్లాసిక్ అందించిన మ్యాజిక్ను మరోసారి థియేటర్లలో అనుభూతి చెందాలంటూ చిత్ర బృందం సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. ఈ ప్రకటనతో నాగార్జున అభిమానుల్లోనూ, పాత సినిమాలను థియేటర్లలో మళ్లీ చూడాలనుకునే సినీ ప్రియుల్లోనూ ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా 'గీతాంజలి' వంటి ప్రేమకథను పెద్ద తెరపై మరోసారి చూసే అవకాశం రావడంతో అభిమానులు ఈ రీ-రిలీజ్ కోసం ఎదురు చూస్తున్నారు.

# 'కౌన్ బనేగా కరోడ్పతి' షూటింగ్లో బిగ్బీకి గాయం



ముంబై: బాలీవుడ్ అగ్ర కథానాయకుడు అమితాబ్ బచ్చన్ 'కౌన్ బనేగా కరోడ్పతి' షూటింగ్ సమయంలో జారిపడి గాయపడ్డారు. ప్రస్తుతం ఆయన వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ రియాలిటీ షో 18వ సీజన్ చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. షూటింగ్ సమయంలో తాను జారి పడటంతో మోకాలికి గాయమైందని, అందుకే నిలబడటంలో కొంత ఇబ్బందిగా అనిపించి కుర్చీలోనే కూర్చుని షోను ప్రారంభించాల్సి వచ్చిందని బిగ్బీ ప్రేక్షకులకు స్వయంగా వెల్లడించారు. సాధారణంగా కేబీసీ ప్రారంభంలో స్టేజ్ మధ్యలో నిలబడి కంటెస్టెంట్లకు స్వాగతం పలికే అమితాబ్, ఈసారి మాత్రం మోకాలి నొప్పితో కూర్చునే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయితే తన గాయం తీవ్రమైనది కాదని, అభిమానులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. పోటీదారులను ఆహ్వానించేందుకు సీట్ వద్దే నిలబడతానని, కాకపోతే ప్రారంభ ప్రసంగం సమయంలో కంటెస్టెంట్ల వద్దకు వెళ్లడానికి కొంత ఇబ్బందిగా ఉందని తెలిపారు. బిగ్బీ త్వరగా కోలుకోవాలని అభిమానులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. 83 ఏళ్ల వయసులోనూ వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్న అమితాబ్ ఇటీవల 'సెక్షన్ 84' చిత్రంతో ప్రేక్షకులను పలకరించారు. ప్రస్తుతం నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్నభారీ చిత్రం 'కల్కి' సీక్వెల్ షూటింగ్లో పాల్గొంటున్నారు. ఈ సినిమా చిత్రీకరణను వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి చేయనున్నట్లు తెలుస్తోంది.



# హృతిక్ - సబా ఐదేళ్ల బంధం

**హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన మాజీ భార్య సుసాన్ ఖాన్**

బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్, నటి-గాయని సబా ఆజాద్తో తమ రిలేషన్షిప్లో ఐదేళ్లు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా హృతిక్ తన ఇన్స్టాగ్రామ్లో కొన్ని వ్యక్తిగత ఫొటోలను షేర్ చేస్తూ ఒక లవ్లీ పోస్ట్ పెట్టారు. ఈ జంట తమ ప్రయాణంలోని మధురమైన క్షణాలు, నవ్వులు, ట్రావెల్ మెమొరీస్తో కూడిన ఫొటోలను పంచుకున్నారు. అయితే ఈ పోస్ట్కు హృతిక్ మాజీ భార్య సుసాన్ ఖాన్ కూడా స్పందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫొటోల్లో హృతిక్, సబా సరదాగా దిగిన సెల్ఫీలు, సూర్యాస్తమయం సమయంలో సముద్రతీరంలో ఇద్దరూ కలిసి ఉన్న రొమాంటిక్ క్షణాలున్నాయి. రెస్టారెంట్లో చేతులు పట్టుకుని కూర్చున్న ఫొటోలు, విమానంలో ఏవియేషన్ హెడ్ఫోన్స్ ధరించి ప్రయాణిస్తున్న ఫొటోలు అభిమానులను ఆకట్టుకున్నాయి. హృతిక్ పెట్టిన ఈ పోస్ట్ కింద ఆయన మాజీ భార్య సుసాన్ ఖాన్ స్పందిస్తూ, 'చాలా స్వీట్.. హ్యాపీ యానివర్సరీ' అంటూ కామెంట్ చేశారు. హృతిక్, సుసాన్ఖాన్ 2014లో విడాకులు తీసుకున్న సంగతి తెలిసిందే. ఇక 2022లో హృతిక్, సబా తమ రిలేషన్షిప్ను అధికారికంగా ప్రకటించారు.

# హనుమాన్ అంశ్-2 తక్కువ బడ్జెట్లోనే నిర్మిస్తాం: అనుప్రియా నాగర్

హనుమాన్ అంశ్ విజయం తరువాత నిర్మాత అనుప్రియా నాగర్ మీడియాతో ఒక విషయాన్ని వెల్లడించారు. మొదటి సినిమా భారీ వసూళ్లు సాధించినంత మాత్రాన రెండో భాగాన్ని భారీ బడ్జెట్తో రూపొందించాలని అనుకోవడం లేదని అన్నారు. కథ డిమాండ్ను బట్టి భారీ స్థాయి అవసరమైతే తప్ప సీక్వెల్ను కూడా మొదటి సినిమాకు పెట్టిన బడ్జెట్లోనే తీయాలని భావిస్తున్నాను. రూ. 10 కోట్లు లేదా రూ.20 కోట్లు ఖర్చు పెట్టినంత మాత్రాన బాగా వస్తుందని చెప్పలేం. అవసరం లేకపోయినా అనవసరంగా VFX లేదా AIని వినియోగిస్తే సినిమా సహజత్వం దెబ్బతినే అవకాశం ఉంటుందని వెల్లడించారు. బడ్జెట్ పెంచడం కంటే వాస్తవికతను కాపాడుకోవడమే చాలా ముఖ్యమన్నారు. సినిమాకు సంబంధించి పాత్రలే కాదు, కథకు సంబంధించిన కాలం నాటి భౌగోళిక పరిస్థితులు, వాతావరణం (Atmosphere) చూపించడం కూడా ముఖ్యం. అందుకే వాస్తవికతకే ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. తమ సినిమా దర్శకుడు వేరే సినిమా ఒప్పుకోవడంతో హనుమాన్ అంశ్ 2కు సమయం పడుతుందని అనుప్రియా వెల్లడించారు.


